ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

29-6-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 150 పేజీలు: 10+4 వెల: 6.50



జవహర్ రెడ్డి, పూనంకు మళ్లీ పోస్టింగ్‌లు 2లో

'నీట్'పై దద్దరిల్లిన ఉభయసభలు 5లో


# రాష్ట్రానికి జీవనాడి పోలవరం


## ఇంత అసాధారణ ప్రాజెక్టును ధ్వంసం చేసిన జగన్

### గత ప్రభుత్వ నిర్లక్ష్యంవల్లే దెబ్బతిన్న డయాఫ్రంవాల్

### జగన్ ప్రమాణం చేస్తూనే పోలవరం ఆపేశారు..

### గత ఐదేళ్లలో 3.84% పనులే జరిగాయి

### ప్రాజెక్టు శ్వేతపత్రంలో వివరించిన సిఎం చంద్రబాబు



శుక్రవారం పోలవరంపై శ్వేతపత్రం విడుదల సందర్భంగా ప్రాజెక్ట్ గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** నదుల అనుసంధానానికి పోలవరం గుండెవంటిదని సీఎం చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధికి జీవనాడి ఈ బృహత్తర ప్రాజెక్ట్ అన్నారు. బహుశా ఇంత ప్రాజెక్టు ఎక్కడా ఉండదన్నారు. ఇటువంటి పోలవరానికి శాపంగా గత ముఖ్యమంత్రి జగన్ పాల్పడ్డారన్నారు. ఆయన జాతికి తీవ్ర విఘాతం కలిగించారన్నారు. ఒక వ్యక్తి మూర్ఖత్వం వల్ల జాతికి ఎంత నష్టం వాటిల్లుతుందో పోలవరం విషయంలో జగన్ వ్యవహరించిన తీరు స్పష్టం చేస్తుందన్నారు. వ్యవస్థలన్నింటినితో పాటు గత ఐదేళ్లలో ఇరిగేషన్ సిస్టమ్‌ను ఆయన విధ్వంసం చేసారన్నారు. పోలవరం అంశంపై మేధావులు, నిపుణలు, మీడియా, ప్రజాభిప్రాయం తీసుకున్న తరువాతనే ఒక నిర్ణయం తీసుకోగలమన్నారు. ఇప్పుడొక అనిశ్చితి ఉందన్నారు. శుక్రవారం మధ్యాహ్నం చంద్రబాబు పోలవరం ప్రాజెక్ట్‌పై శ్వేతపత్రం విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన గత అయిదేళ్ళలో పోలవరం నిర్మాణంలో చోటు చేసుకున్న అనేకంశాలపై సమగ్రంగా వివరించారు. రాష్ట్రానికి విభజన కంటే జగన్ వలనే ఎక్కువ నష్టం జరిగిందన్నారు. ఎటువంటి అవగాహన లేకుండా ప్రాజెక్ట్ విషయంలో వ్యవహరించాలన్నారు. నిజాలన్ని దాచిపెట్టి ప్రాజెక్ట్ నిర్మాణం ఇప్పుడు పూర్తవుతుంది, అప్పుడు పూర్తవుతుందంటూ అబద్దాలు చెప్పారన్నారు. గతంలో జగన్ శాసనసభలో చేసిన ప్రసంగాలను ఆయన ఈ సందర్భంగా మీడియాకు చూపించారు. గత అయిదేళ్ళలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు సంబంధించిన పురోగతిని రాష్ట్ర ప్రజల ముందుంచాలన్న ఉద్దేశ్యంతో శ్వేత

>>2

## 100 రోజుల్లో 203 అన్న క్యాంటీన్లు

### మంత్రి పి.నారాయణ

**విజయవాడ జూన్ 28 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని 203 అన్న క్యాంటీన్ లను వంద రోజుల్లోగా తిరిగి ప్రారంభించేలా ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించిందన్న పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. పురపాలక పట్టణాభివృద్ధి శాఖలోని పలు విభాగాల శాఖాధిపతులు, సీనియర్ అధికారులతో మంత్రి నారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ సింఘాలతో కలిసి విజయవాడలోని సీఆర్డిఏ ప్రధాన కార్యాలయంలో పలు కీలక అంశాలపై అధికారులకు సూచనలు చేశారు.. సెప్టంబర్ 21వతేదీ నాటికి అన్న క్యాంటీన్లు పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గతంలో

>>2

## జలదిగ్బంధంలో ఢిల్లీ

### దేశీయ విమాన సర్వీసులు రద్దు

టెర్మినల్-1 పైకప్పు కూలడంతో ఆరుగురికి గాయాలు, ఒకరి మృతి

ఢిల్లీ మంత్రుల నివాసాల్లోకి వర్షపునీరు


శుక్రవారం విమానాశ్రయం టెర్మినల్ వన్‌లో కూలిన పైకప్పు పరిశీలిస్తున్న విమానయానశాఖమంత్రి రామ్మోహన్‌నాయుడు

**న్యూఢిల్లీ,జూన్ 28:** దేశరాజధాని ఢిల్లీనగరంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాజధాని నగరానికి నైరుతి తీవ్రత ఎక్కువగా ఉంది. పలుప్రాంతాల్లోకి పెద్ద మొత్తంలో వరదనీరు వచ్చింది. గడచిన 24 గంటల్లో సఫ్దర్‌జంగ్‌లో 228.1 మిల్లీమీటర్ల వాన పడింది. ముందురోజరాత్రి కేవలం మూడు గంటల్లోనే 148.5 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. చాలా కాలనీలో

>>2

## ముగ్గురు ఐపిఎస్ అధికారుల బదలీ

### ఎసిబి డిజిగా అతుల్ సింగ్

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం ముగ్గురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. విశాఖ పట్టణం కమీషనర్ ఆఫ్ పోలీసును అదనపు డీజీపీగా నియమించింది. ఆయన సిఐడి విభాగానికి నిర్వహిస్తారు. ఇప్పటి వరకు ఈ బాధ్యతలను అదనంగా నిర్వహిస్తున్న హరీష్‌కుమార్ గుప్తా రిలీవ్ అవుతారు. విశాఖ పోలీసు కమీషనర్ శంకా బ్రాత బాగ్చీ నియమితులయ్యారు. ఎడీజీపీ ఎపీఎస్పీ బెటాలియన్ ఆతుల్ సింగ్ ఎసీబీ డైరెక్టర్ జనరల్‌గా నియమితులయ్యారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత పలువురు ఐపిఎస్

>>2

## మాజీమంత్రి పెద్దిరెడ్డి వెంకన్న దర్శనాల దందా

### ఆయన సిఫార్సు లేఖపై ఒకేరోజు 58మందికి బ్రేక్ దర్శనాలు

### విజిలెన్స్ దర్యాప్తులో వెలుగులోకి

**తిరుపతి,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** సామాన్యభక్తులకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాలు గగనమైపోయి, క్షణకాల దర్శనం కన్నీరుపెట్టిస్తున్న తరుణంలో ఏకంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తన పాలనలో గత మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సిఫార్సు లేఖపై ఒకేరోజు 58మందికి దర్శనాలు జారీచేయడం సంచలనంగా మారింది. సహజంగానే ఎవరైనా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిల సిఫార్సు లేఖలు తీసుకువస్తే సవాలక్ష ప్రశ్నలు వేసే తిరుమలలోని అదనపు ఇఒ/జెఇఒ కార్యాలయంలోని సూపరింటెండెంట్‌లు ఇన్ని దర్శనాలు ఎలా మంజూరుచేశారనేది ఇప్పుడు టిటిడిని కుదిపేస్తోంది. అంతేగాక సిఫార్సు లేఖపై 6మందికి పరిమితం చేసే జెఇఒ కార్యాలయం సిబ్బంది ఒకేరోజు భారీసంఖ్యలో నాలుగు తోమాల దర్శనాలు, 3 కల్యాణాలు, 54విఐపి బ్రేక్ దర్శనాలు జారీచేయడం వెనుక ఎవరికి ఎంత భాగస్వామ్యం ఉందనేది బయటకు రానుంది. ఈ దర్శనాల దందా వెనుక మాజీ మంత్రి పెద్దిరెడ్డి హస్తం ఉందా? లేక ఆయన అనుచరులు అక్రమాలు పాల్పడ్డారా!? అనేది రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ విభాగం దర్యాప్తులో వెలుగుచూడనున్నాయి. ఆలస్యంగా బయటకు వచ్చిన పెద్దిరెడ్డి దర్శనాల సిఫార్సు లేఖ దందా బాగోతం మాత్రం ఇప్పుడు టిటిడి మాజీ ఇఒ ధర్మారెడ్డి, మాజీమంత్రి పెద్దిరెడ్డి మెడకు చుట్టుకోనుందనేది మాత్రం అధికార కూటమి పార్టీల నేతల్లో వినిపిస్తోంది. సాధారణంగా ఏ మంత్రి, ఎంపి, ఎమ్మెల్యే సిఫార్సు లేఖలు ఇస్తే రద్దీని బట్టి, సాధారణ రోజుల్లో పరిస్థితులు బట్టి 6 మందికి విఐపి బ్రేక్ దర్శనాలు గానీ, 300 రూపాయలు ఎస్ఇడి దర్శనాలు మంజూరు చేస్తుంటారు. అయితే 2024 ఫిబ్రవరి 12వతేదీ అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సిఫార్సు చేసిన లేఖలో 58మంది

>>2




E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9676667885. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9121179380. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455. VISHNU CARS: (TADA) CALL: 9121295081.

*Terms and conditions apply. Offer valid for select models/ variants and in select states only. Accessories and features shown may not be part of standard equipment and may vary from variant to variant. Images used are for illustration purpose only. Appearance of black shade on glass is due to lighting effect. Maruti Suzuki reserves the right to withdraw the offers at any point in time without any advance notice.

# రాష్ట్రానికి జీవనాడి పోలవరం

>> పత్రం విడుదల చేసామన్నారు.తాను అధికారం చేపట్టిన వెంటనే పోలవరం వెళ్లానన్నారు.అక్కడి పరిస్థితులు చూస్తుంటే కళ్లవెంట నీరు వచ్చిందన్నారు.పోలవరంపై తాము మొదటి శ్వేత పత్రాన్ని విడుదల చేస్తున్నామన్నారు.సాగునీటి ప్రాజెక్టులపై రెండో శ్వేత పత్రం ఇస్తామన్నారు.రాష్ట్ర అభివృద్ధికి మనం జీవనాడిగా పోలవరాన్ని భావిస్తున్నామన్నారు.పోలవరం ప్రాజెక్ట్ విషయంలో జగన్ క్షమించరాని నేరం చేసారు. రాష్ట్రానికి అమరావతి,పోలవరం రెండు ప్రధాన ప్రాజెక్టులు,ఈ రెండు రాష్ట్రానికి రెండు కళ్లులాంటివి. ఈ రెండు పూర్తి చేసుకుంటే విభజనలో జరిగిన అన్యాయాన్ని, నష్టాన్ని పూడ్చుకొనే అవకాశం ఉంటుందన్నారు.రాష్ట్రాన్ని నాశనం చేసే హక్కు ఎవ్వరికి లేదన్నారు. పోలవరం ధ్వంసం జాతికి జరిగిన ద్రోహం అన్నారు. రాష్ట్ర అభివృద్ధి జలవిద్యుత్ కీలకం,ఈ ప్రాజెక్ట్ పూర్తి చేస్తే వ్యవసాయరంగానికి ఊతం వస్తుంది.2014-19 మధ్య పోలవరానికి 11,762 కోట్లు ఖర్చు చేసామన్నారు.వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేవలం రూ.4,167 కోట్లు మాత్రమే ఖర్చుచేసింది. జగన్ మూర్ఖత్వం వల్లే డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. జగన్ ప్రమాణం చేస్తూనే పోలవరం పనులు ఆపేసారు. ప్రత్యామ్నాయంగా లేకుండా కాంట్రాక్టర్లను తొలగించారు.సమర్థులైన అధికారులను బదిలీ చేసారు.డయాఫ్రమ్‌వాల్ దెబ్బతిందని హైదరాబాద్ ఐఐటీ బృందం చెప్పింది. ఆ విషయం జగన్‌కు రెండేళ్ల తరువాత తెలిసింది. కాంట్రాక్టర్లను మార్చొద్దని పీపీఏ హెచ్చరించింది. 2009లోను వైఎస్ కాంట్రాక్టర్‌ను మార్చడం వల్ల హెడ్‌వర్క్స్ నిలిచిపోయాయి.ఆయన చేసిన తప్పే జగన్‌కూడా చేసారు. పీపీఏ హెచ్చరికలను జగన్ పెడచెవిన పెట్టారు. 2019 ఆగస్టు 16న సీఎస్‌కు పీపీఏ లేఖ రాసింది. ఏజెన్సీలను మార్చొద్దని స్పష్టంగా చెప్పింది.నీతి ఆయోగ్ బృందం నాటి ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపింది.కాఫర్ డ్యామ్ గ్యాప్‌లు పూర్తి చేసేటప్పుడు ఏజెన్సీని మార్చారు. 2018 డయాఫ్రమ్‌వాల్‌ను రూ.436 కోట్లతో మేం పూర్తి చేస్తే దాని మరమ్మత్తులకే రూ.447 కోట్లు ఖర్చయింది. కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి రూ.990 కోట్లు ఖర్చవుతుంది. దీని నిర్మాణానికి కనీసం రెండు సీజన్లు అవసరం, కాఫర్ డ్యామ్ సీపేజ్ వల్ల ఏ పనులు చేసే పరిస్థితి లేదన్నారు,జగన్ చేసిన విధ్వంసంతో పోలవరం ప్రాజెక్టు భౌగోళిక పరిస్థితులు మారాయన్నారు. గత ప్రభుత్వ అసమర్థతతో గైడ్‌బండ్ కుంగిపోయింది. రూ.80 కోట్లతో నిర్మించిన గైడ్‌బండ్ నిరుపయోగంగా మారింది. తెలుగుదేశం ప్రభుత్వ హయంలో పోలవరం 72శాతం పూర్తయితే, వైకాంగ్రెస్ ప్రభుత్వ హయంలో కేవలం 3.84శాతం పనులే జరిగాయి. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధుల్లో రూ.3,385 కోట్లు మళ్లించారు.తెలుగుదేశం హయంలో పోలవరం పనులకు ప్రశంసలు దక్కాయి.గిన్నిస్ బుక్ రికార్డు పనుల సందర్భంలో లభించింది. వైకాంగ్రెస్ పార్టీ హయంలో పీపీఏ, ఐఐటీ నిపుణుల చీవాట్లు దక్కాయి, పోలవరం మరమ్మత్తుల కోసం అమెరికా, కెనడా నుంచి నిపుణుల్ని రప్పిస్తున్నామన్నారు.వాళ్లు ఇక్కడే ఉండి పర్యవేక్షిస్తారు. విద్యుత్ ప్రాజెక్టుపై 2020 నాటికే ప్రాజెక్ట్ పూర్తయింది. జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యుత్తు ఉత్పత్తి కోల్పోయాం,దీని ద్వారా రూ.3వేల కోట్లు నష్టపోయామన్నారు.పోలవరం ఆలస్యంతో రైతులకు రూ.45వేల కోట్లు నష్టం జరిగిందని వివరించారు.అంతర్జాతీయ ,దేశీయ నిపుణుల సాయంతో సమస్యని అధిగమిస్తామన్నారు.కేంద్ర ప్రభుత్వ తోడ్పాటుతో సవాళ్లు అధిగమిస్తామన్నారు. ప్రాజెక్ట్ కట్టడం కంటే మరమ్మత్తు ఇంకా కష్టమైన పని, పోలవరం కోసం మేం పడిన శ్రమను జగన్ వృథా చేసారు.,అర్హత లేనివారికి అధికారం వస్తే అరాచకాలే జరుగుతాయన్నారు.,కాఫర్ డ్యామ్ ఎక్కడ ఉందో తెలియని వారు మాపై విమర్శలు చేసారు.పోలవరం ఎంత కాలంలో బాగు చేయగలమో నిపుణులే తేల్చాలన్నారు.జగన్ అరాచకంతో నిపుణులు కూడా భయపడే పరిస్థితి వచ్చింది. పోలవరంలో తప్పులు చేసిన అధికారులన్ని మారుస్తున్నామన్నారు. పోలవరంలో ప్రధాని దోపిని జనం ఇంటికి పంపారు.పోలవరం ఎత్తు విషయంలో రాజీ లేదన్నారు,దగ్గరదగ్గరగా 45 .72 అడుగుల వరకు ప్రాజెక్ట్ ఉండాలన్నదే తమ ప్రభుత్వ నిర్ణయమన్నారు.దీని ఎత్తును 41 అడుగులు మేరకు ఉంచాలని జగన్ ప్రభుత్వం ఆలోచించిందన్నారు. పోలవరం ప్రాజెక్టును దారిలో పెట్టడానికి విదేశీ నిపుణులను పెట్టే పరిస్థితి వచ్చిందన్నారు. ఈ నెలాఖరు లేదా వచ్చేనెల మొదటివారంలో పోలవరానికి విదేశీనిపుణులు రానున్నారు. అమెరికా,కెనడా నుంచి వీరు వస్తున్నారు.నెలలో 10 రోజులు ఇక్కడే ఉండి పోలవరం ప్రాజెక్టును విదేశీ నిపుణులు పరిశీలించనున్నారని తెలిపారు.ఎన్నికల్లో ప్రజలు గెలిపారు.వారి సహకారంతో రాష్ట్రాన్ని నిలబెడతామన్నారు. గత ప్రభుత్వం విధానాలపై బడ్జెట్ కంటే ముందే తొలుత ఏడు శ్వేత పత్రాలు విడుదల చేస్తున్నామన్నారు.,1941 నుంచి తెలుగు ప్రజల కలగా పోలవరం ఉంది.90 మీటర్ల డయా ఫ్రమ్ వాల్‌ను అత్యాధునిక సాంకేతికతో పూర్తి చేసామన్నారు.2014లో తెలంగాణాలో ఏడు ముంపు మండలాలు,నేను ప్రమాణ స్వీకారం చేయకముందే ఏపీలో విలీనం జరిగేలా కృషి చేసానన్నారు.31సార్లు క్షేత్ర స్థాయిలో పర్యటనలు,104 సమీక్షలతో పోలవరం ప్రాజెక్టును పరుగులెత్తించి 72శాతం పూర్తి చేసామన్నారు.జగన్ చేసిన పనివలన కొత్త డయాఫ్రమ్ నిర్మాణానికి రూ.990కోట్లుఖర్చవుతుందన్నారు.రివర్స్ చేసిన ఎంత వరకు ఆగుతుందో చెప్పలేమన్నారు.ఇప్పటికే సీపేజ్ ఎంతపోతుందో చెప్పలేక పోతున్నామన్నారు.పోలవరాన్ని జగన్ గోదావరిలో ముంచారన్నారు.జగన్ విద్రోహ చర్యలను మళ్ళీ,మళ్ళీ వివరిస్తానన్నారు.పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంపై అన్ని వైపుల అభిప్రాయాల అనంతరం నిర్మాణంపై స్పష్టత వస్తుందన్నారు. రాజధాని అమరావతి,పోలవరం నిర్మాణాలు కచ్చితంగా అన్ని అడ్డంకులను అధిగమించి నిర్మిస్తామన్నారు.పోలవరం ప్రాజెక్ట్ విషయంలో జరిగిన విద్రోహ చర్యలపై కచ్చితంగా చర్యలుంటాయన్నారు.

రాష్ట్రాన్ని అధోగతి చేయాలనుకున్నవారు,తప్పులు చేసిన వారిని క్షమించమన్నారు.ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి గత అయిదేళ్లలో కీలకంగా వ్యవహారించిన అధికారులను మారుస్తామన్నారు.రివర్ టెండరింగ్ వలన జరిగిన నష్టం కూడా ఈ సందర్భంగా గమనించాలన్నారు.అప్పటి అధికారులు ఇప్పుడు లేరన్నారు.పోలవరంపైనే సహా అన్ని శ్వేత పత్రాలను వెబ్‌సైట్లో ఉంచుతామన్నారు.పోలవరం సముద్రంలో వృధ్ధగా కలిసే 3వేల టీఎంసీల నీటిని ఒడిసిపెట్టి కరువు రహిత రాష్ట్రంగా మార్చే ప్రాజెక్ట్ అన్నారు.డెల్టా స్థిరీకరణతో పాటు ఉత్తరాంధ్ర, రాయలసీమకు మంచినీరు,సాగునీరు అందించే బహుళార్థక జాతీయ ప్రాజెక్టు, వరదల నివారణతో పాటు చౌకగా జలవిద్యుత్తు అందించే ప్రాజెక్ట్ అన్నారు.



శుక్రవారం విజయవాడలో సీఎం చంద్రబాబు నాయుడితో భేటీ అయిన తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్

## చంద్రబాబుతో తెలంగాణ గవర్నర్ భేటీ

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడిని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.తమ నివాసగృహానికి వచ్చిన తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్ ను సీఎం చంద్రబాబు, ఆయన కుమారుడు విద్యా మంత్రి లోకేష్ సాదరంగా ఆహ్వానించి మంగళగిరి చేనేత శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఆయనను సీఎం చంద్రబాబు, లోకేషులు తమ ఇంట్లోకి గౌరవంగా తోడ్కొని వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీవెంకటేశ్వరుని ప్రతిమను జ్ఞాపికను అందించారు. అనంతరం వారిద్దరు భేటీ అయ్యారు.తెలుగు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలు,పెండింగ్ అంశాలపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం.ఈ సమావేశం అనంతరం గవర్నర్ రాధాకృష్ణన్ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ఎంతో రాజకీయ విజ్ఞత,పరిపాలనా దక్షత కలిగిన నేత అన్నారు.ఆయన రాష్ట్రాభివృద్ధికి మంచి కృషి చేస్తున్నారన్నారు.ఆయన నిత్య ప్రజా సంక్షేమ కాముకుడన్నారు.ఆయనను కేవలం మర్యాదపూర్వకంగా కలుసుకుని, ఆయనను తిరిగి ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించినందుకు అభినందనలు తెలిపారు. తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్ ఈ కార్యక్రమం అనంతరం విజయవాడలో శ్రీకనకదుర్గమ్మను దర్శించి పూజలు జరిపారు.

ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకస్వాములు పూర్ణకుంభంతోను, వేదమంత్రోచ్ఛరణలతోను స్వాగతం పలికారు. ఆలయం తరఫున ఆయనకు దేవాదాయశాఖ అధికారులు, వేదపండితులు రాధాకృష్ణన్ సత్కరించి, అమ్మవారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందజేసారు.

## 100 రోజుల్లో 203 అన్న క్యాంటీన్లు

>> నిర్మాణం పూర్తయి చిన్న చిన్న రిపేర్లు ఉన్న 183 క్యాంటీన్ల భవనాల మరమ్మత్తులకు అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నిర్మాణాలు పూర్తి కావలసిన మరొక 20 అన్న క్యాంటీన్ భవనాలకు సంబంధించి అంచనాలు సిద్ధం చేయడంతోపాటు ఆహారం సరఫరా చేసేందుకు అవసరమైన సర్వీస్ ప్రొవైడర్ ను టెండర్ల ద్వారా ఎంపిక చేయాలని ఆదేశించారు. పట్టణాభివృద్ధిశాఖ కమిషనర్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ ఇన్ చీఫ్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో టెండర్ల ప్రక్రియ కోసం కమిటీ నియమించాలని సూచించారు. పట్టణాభివృద్ధి సంస్థల ఆర్థిక పరిస్థితుల గురించి వివరాలు తీసుకున్న మంత్రి నారాయణ..రెవిన్యూ పెంపునకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీస్ పరిధిలో బిల్డర్లు, రియల్ ఎస్టేట్ ఏజన్సీలు, డెవలపర్లు ఖచ్చితంగా నిబంధనలను పాటించేలా చూడాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న నిబంధనలను అధ్యయనం చేయాలని పట్టణ ప్రణాళికా శాఖ డైరెక్టర్‌కు నారాయణ సూచనలు చేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా పట్టణాల్లోని మహిళలకు ఆర్థిక స్వావలంబన తీసుకొచ్చే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని మెప్మా అధికారులకు మంత్రి నారాయణ సూచించారు. పట్టణాల్లో మహిళలను అన్ని రంగాల్లో పైకి తీసుకొచ్చే విధంగా వారి జీవనోపాధికి ఎలాంటి కార్యక్రమాలు రూపొందించవచ్చు అనే దానిపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని మెప్మా డైరెక్టర్‌కు సూచించారు. రోజువారీగా కాలువల డీసిల్టింగ్‌ను పర్యవేక్షించ డానికి కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఉపయోగించాలని మంత్రిసూచించారు. సరైన క్లోరినేషన్ చేసిన తర్వాత తాగునీటి సరఫరా చేయాలని, మంచినీటి సరఫరాలేని ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:28/06/24

DAY - SINGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 327617
2nd Prize Rs.7000/- 46508
3rd Prize Rs.3500/-
07159 11756 25950 31802 37716
72504 76951 93141 95657 99849
4th Prize Rs.200/-
0429 1279 2684 4075 5358 5936 8262
8331 9023 9927
5th Prize Rs.100/-
0247 0405 0917 2728 3718 5152 6375
7811 7827 8711
6th Prize Rs.50/-
0022 0936 2405 4511 5806 7572 8750
0140 0993 2491 4583 6047 7592 8902
0192 1390 2505 4614 6067 7690 9316
0251 1451 2514 4648 6118 7772 9376
0333 1659 2650 4804 6177 7775 9412
0372 1739 2767 4910 6201 7933 9421
0421 1949 2817 4971 6222 7938 9586
0424 2060 3356 4976 6361 8145 9663
0651 2099 3466 5045 6419 8146 9691
0670 2145 3579 5202 6728 8226 9722
0763 2169 3885 5311 6862 8271
0786 2170 3929 5341 6914 8312
0789 2223 3933 5417 6978 8583
0806 2254 4054 5424 7225 8645
0935 2275 4129 5464 7273 8669

DAY - KUIL SERIES Dr No:245
1st Prize Rs.100000/- 224499
2nd Prize Rs.7000/- 27859
3rd Prize Rs.3500/-
02063 14044 19430 37668 50724
65545 75703 85557 85753 95736
4th Prize Rs.200/-
1486 1587 2358 2913 3703 4273 4944
5481 6497 9748
5th Prize Rs.100/-
0140 0400 0426 1208 2258 4881 5617
7142 7716 9733
6th Prize Rs.50/-
0012 1509 3122 4580 6207 7872 9247
0041 1511 3123 4603 6236 7932 9360
0195 1617 3358 4651 6276 8028 9539
0230 1852 3404 4964 6294 8156 9576
0385 1958 3528 5050 6346 8163 9623
0428 2181 3529 5174 6440 8204 9634
0498 2334 3570 5258 6540 8273 9839
0604 2403 3644 5310 6596 8439 9873
0664 2551 3748 5389 7130 8454 9878
0687 2556 3800 5673 7204 8496 9918
0862 2644 3825 5770 7259 8606
0952 2652 3939 5984 7407 8680
1138 2655 4296 6005 7456 8803
1192 2700 4308 6139 7704 8929
1197 3008 4419 6151 7810 9044

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:28/06/24

DAY - ROSA SERIES Dr No:245
1st Prize Rs.100000/- 485778
2nd Prize Rs.7000/- 84460
3rd Prize Rs.3500/-
09375 09771 11308 19957 27327
51703 57130 58777 80298 83463
4th Prize Rs.200/-
0272 0375 0679 2099 2372 4924 5159
6155 7361 8370
5th Prize Rs.100/-
0215 0963 3430 4414 6035 6224 7091
7768 8753 9134
6th Prize Rs.50/-
0274 2208 2988 4933 6111 7919 9022
0449 2338 3209 4938 6236 7958 9054
0462 2379 3368 4953 6246 8024 9174
0481 2450 3373 5036 6447 8096 9329
0673 2457 3375 5048 6514 8190 9380
0853 2575 3413 5144 6579 8221 9561
0968 2653 3527 5211 6638 8240 9564
1209 2659 3556 5321 6738 8447 9712
1229 2667 3644 5536 7060 8555 9734
1436 2713 3811 5708 7262 8698 9856
1502 2763 3818 5802 7313 8706
1560 2788 3919 5847 7513 8843
1815 2895 4109 5891 7682 8867
1828 2899 4119 6043 7765 8904
2010 2921 4623 6083 7821 8914

DAY - DEAR SERIES Dr No:245
1st Prize Rs.100000/- 547537
2nd Prize Rs.7000/- 19792
3rd Prize Rs.3500/-
22641 26257 28213 33159 36409
43740 52072 69192 81644 99916
4th Prize Rs.200/-
0974 1900 2293 2337 3458 3903 4147
5028 5781 7213
5th Prize Rs.100/-
0318 0834 1043 2833 5727 6324 6725
9711 9806 9942
6th Prize Rs.50/-
0062 1492 2676 4187 5761 7434 8315
0128 1500 2707 4236 5844 7463 8332
0148 1573 2907 4314 5904 7614 8693
0156 1602 2925 4339 5952 7703 8977
0226 1611 3026 4565 5982 7767 9241
0756 1878 3032 4638 6263 7817 9269
0787 1933 3108 4680 6352 7956 9330
0880 1944 3124 5020 6394 7985 9460
1082 1963 3139 5035 6738 8014 9695
1221 1968 3371 5040 6752 8031 9703
1223 2157 3859 5336 7110 8065
1244 2189 3929 5362 7120 8101
1437 2334 4074 5468 7135 8136
1471 2435 4160 5485 7168 8250
1487 2616 4181 5718 7173 8279

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:28/06/24

DAY - THANGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 862273
2nd Prize Rs.7000/- 50615
3rd Prize Rs.3500/-
02419 06013 17210 27352 30624
36156 36916 61389 65033 65928
4th Prize Rs.200/-
0332 2638 3808 3941 4124 6471 6664
7839 8117 8863
5th Prize Rs.100/-
0077 0937 1945 2893 4386 5857 6662
7711 8331 8890
6th Prize Rs.50/-
0206 1993 3124 4614 5485 6538 8458
0355 2040 3174 4723 5691 6692 8610
0516 2115 3218 4783 5793 6974 8723
0554 2118 3586 4883 5814 7162 8756
0597 2155 3814 4993 5932 7163 8875
0925 2246 3899 5011 5947 7402 9213
0931 2298 3958 5085 5995 7427 9825
1020 2501 3991 5111 6077 7652 9866
1388 2652 4011 5137 6224 7832 9967
1402 2678 4077 5235 6237 8100 9976
1428 2757 4118 5263 6309 8115
1502 2921 4351 5397 6370 8230
1527 2923 4390 5412 6387 8377
1540 2945 4554 5419 6480 8385
1644 3123 4599 5442 6510 8420

DAY - VAIRAM SERIES Dr No:104
1st Prize Rs.50000/- 598654
2nd Prize Rs.7000/- 82664
3rd Prize Rs.3500/-
01592 03445 17277 25611 35174
40934 52237 55381 62679 74839
4th Prize Rs.200/-
2501 2853 3393 3402 5497 5608 5817
8184 8281 8729
5th Prize Rs.100/-
2995 3858 4423 5037 5918 6369 6386
7350 8070 9989
6th Prize Rs.50/-
0125 1882 3258 4335 5675 7041 8713
0169 1972 3406 4533 5753 7091 8888
0182 2025 3424 4609 5767 7384 8899
0235 2228 3457 4639 5883 7411 9054
0377 2377 3515 4693 5938 7584 9259
0511 2445 3612 4946 6009 7662 9280
0567 2461 3666 5031 6088 7771 9289
0731 2566 3667 5052 6338 8016 9372
0904 2607 3780 5064 6352 8022 9738
1007 2796 3870 5209 6544 8124 9929
1249 2863 3876 5423 6636 8127
1264 2865 3951 5532 6661 8227
1341 3016 3954 5610 6723 8249
1415 3058 4166 5636 6907 8476
1495 3132 4275 5655 7016 8593

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:28/06/24

DAY - NALLANERAM SERIES Dr No:245
1st Prize Rs.50000/- 117866
2nd Prize Rs.7000/- 77286
3rd Prize Rs.3500/-
08641 18308 26324 36596 65357
68648 72881 76964 97319 97582
4th Prize Rs.200/-
1098 1835 3070 4531 4713 5202 6617
7839 8896 9362
5th Prize Rs.100/-
1919 2350 2739 3515 3573 3708 4380
4510 6572 7817
6th Prize Rs.50/-
0269 2399 3725 5046 6204 7646 8978
0348 2438 3769 5068 6271 7664 9137
0581 2456 3791 5136 6329 7710 9155
1018 2506 3935 5329 6660 7950 9258
1063 2516 4157 5433 6668 8006 9323
1100 2702 4323 5444 6719 8045 9439
1181 2711 4369 5535 6729 8079 9497
1462 2943 4376 5553 6844 8153 9524
1494 2968 4383 5633 6988 8387 9760
1504 3063 4528 5840 7023 8431 9985
2049 3087 4613 5884 7177 8714
2109 3335 4728 5886 7246 8781
2204 3391 4884 5903 7287 8908
2278 3495 4947 6029 7383 8932
2318 3539 4998 6113 7640 8934

DAY - MANI SERIES Dr No:104
1st Prize Rs.50000/- 657651
2nd Prize Rs.7000/- 30006
3rd Prize Rs.3500/-
09395 35979 45470 47441 49934
51425 65129 66727 71422 72331
4th Prize Rs.200/-
3177 3512 4032 4610 6518 7460 8208
8536 9298 9669
5th Prize Rs.100/-
0472 0523 0678 1237 2449 3598 5091
6340 6791 7630
6th Prize Rs.50/-
0111 1486 2623 4168 5693 7302 8625
0151 1724 2713 4220 5717 7327 8758
0345 1750 2975 4262 5954 7448 8775
0349 1762 2995 4300 6115 7528 8895
0483 1834 3119 4378 6120 7620 9313
0747 1914 3335 4519 6239 7776 9479
0823 1918 3351 4818 6446 7783 9545
0840 2022 3495 4910 6558 7957 9671
0878 2074 3533 4965 6660 8011 9681
1041 2167 3730 4966 6730 8020 9993
1116 2177 3876 5258 6908 8131
1176 2262 3879 5465 6931 8223
1242 2352 3905 5520 6975 8254
1351 2361 4018 5530 7157 8256
1384 2480 4049 5653 7223 8441

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:28/06/24

DAY - KUMARAN SERIES Dr No:245
1st Prize Rs.50000/- 329842
2nd Prize Rs.7000/- 45958
3rd Prize Rs.3500/-
06063 07812 14573 19255 49276
59849 74481 79354 86138 99735
4th Prize Rs.200/-
1343 1438 3324 4184 5258 5465 7456
8411 9340 9418
5th Prize Rs.100/-
0303 1621 2840 4648 5169 5791 6251
6805 7281 7662
6th Prize Rs.50/-
0213 1663 3418 4834 6563 7989 9074
0252 1685 3437 5147 6592 8012 9079
0335 1781 3470 5185 6719 8102 9120
0404 1800 3499 5201 6758 8290 9228
0442 1999 3650 5260 6942 8291 9278
0508 2191 3757 5274 7046 8362 9313
0664 2289 3902 5275 7130 8363 9318
0728 2456 3908 5414 7260 8409 9763
0817 2556 3944 5426 7431 8475 9884
0917 2557 3950 5764 7588 8543 9966
0987 2649 4174 5886 7682 8593
1079 2683 4442 6050 7730 8646
1185 2703 4469 6170 7787 8796
1463 3015 4545 6206 7815 8842
1596 3220 4779 6378 7913 9071

DAY - VISHNU SERIES Dr No:245
1st Prize Rs.50000/- 835922
2nd Prize Rs.7000/- 62211
3rd Prize Rs.3500/-
00470 03754 06660 19405 39024
45858 65868 73248 82922 86439
4th Prize Rs.200/-
1532 1757 1847 4423 5012 6235 8034
8298 9414 9542
5th Prize Rs.100/-
2873 3790 4159 4592 4718 5653 5947
8105 8899 9403
6th Prize Rs.50/-
0172 1621 2972 4927 5812 7832 9258
0184 1667 2974 4942 5888 7880 9426
0212 1854 3024 4960 6046 8119 9460
0214 1876 3108 4989 6132 8215 9548
0218 1893 3263 5006 6371 8247 9584
0275 1932 3599 5087 6603 8345 9607
0380 2002 3637 5118 6983 8382 9636
0831 2019 3826 5127 7402 8490 9762
1107 2075 3970 5205 7455 8748 9841
1124 2349 4154 5471 7488 8754 9904
1190 2475 4374 5500 7528 8965
1342 2509 4467 5502 7531 8993
1393 2538 4503 5601 7549 9053
1400 2546 4676 5625 7709 9085
1598 2790 4693 5810 7781 9128

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:28/06/24

SWARNALAXMI SERIES Dr No:245
1st Prize Rs.50000/- 192695
2nd Prize Rs.7000/- 81316
3rd Prize Rs.3500/-
13340 13655 24912 35593 46227
46970 57556 57965 68599 79193
4th Prize Rs.200/-
0751 3272 4132 4166 4206 5084 5594
6776 7243 9933
5th Prize Rs.100/-
0172 0711 1166 3157 3244 5360 7612
8223 8729 9313
6th Prize Rs.50/-
0055 1271 3420 5253 6938 7967 9136
0119 1689 3427 5520 6944 8012 9151
0124 1717 3645 5592 7139 8018 9277
0198 1746 3701 5620 7186 8319 9309
0295 1826 3744 5665 7199 8328 9351
0329 2033 3755 5705 7381 8398 9502
0471 2106 3976 5851 7394 8405 9615
0641 2168 4022 6007 7471 8462 9618
0694 2455 4064 6075 7483 8587 9735
0710 2628 4165 6126 7557 8615 9849
0778 2703 4529 6318 7597 8851
0904 2953 4665 6324 7622 8936
0954 3038 4936 6376 7736 8997
0973 3118 5040 6661 7770 9056
1021 3265 5048 6890 7905 9100

DAY - LION SERIES Dr No:104
1st Prize Rs.50000/- 256220
2nd Prize Rs.7000/- 34423
3rd Prize Rs.3500/-
12679 23177 23464 34773 45175
56828 67878 78998 89332 91598
4th Prize Rs.200/-
1978 2567 3731 4976 5000 5241 5833
6678 7457 9837
5th Prize Rs.100/-
0486 0811 1032 1914 3091 3227 6523
6661 6739 7288
6th Prize Rs.50/-
0134 2011 3608 5097 6037 7225 9130
0137 2098 3629 5106 6072 7500 9311
0148 2101 3746 5126 6179 7792 9334
0219 2168 3780 5196 6211 7802 9467
0237 2463 4005 5270 6265 7899 9537
0345 2492 4052 5285 6311 8082 9562
0604 2493 4103 5292 6551 8122 9568
0680 2572 4132 5301 6554 8134 9669
0767 2573 4307 5386 6699 8200 9688
0874 2610 4309 5406 6709 8270 9964
1064 2806 4446 5433 6723 8323
1109 3135 4643 5659 6998 8515
1347 3267 4731 5733 7001 8548
1381 3335 4791 5867 7121 8958
1494 3607 4994 5949 7184 9116

## మాజీమంత్రి పెద్దిరెడ్డి వెంకన్న దర్శనాల దందా

>> భక్తులు ఉండటం విశేషం. వీరికి 13-02-2024న విఐపి బ్రేక్‌దర్శనాలతో బాటు తోమాలసేవ, కల్యాణోత్సవంసేవ టిక్కెట్లు కూడా జారీఅయ్యాయి. ఇంత భారీగా దర్శనాల టిక్కెట్లు జెఇఒ కార్యాలయం ఎలా జారీచేసింది, ఎందుకు మంజూరుచేయాల్సి వచ్చిందనే కోణంలో విజిలెన్స్ అధికారులు దర్యాప్తుమొదలు పెట్టారు. పైగా ఎవరైనా మంత్రి హోదాలో స్వయంగా వస్తే వారితోబాటు వారి కుటుంబం సభ్యులు, బంధువులు, ఇలా 10మందినుండి 15మంది వరకు పరిమితం. సిఫార్సు లేఖ పంపితే 6మందికి మాత్రమే పరిమితం చేసే తిరుమలలోని జెఇఒ కార్యాలయం సూపరింటెండెంట్‌లు ఇంతలా దిగజారిపోవడం వెనుక ఆంతర్యమేమిటనేది జవాబులేని ప్రశ్న. గత వైసిపి ప్రభుత్వంలో ఐదేళ్ళు తిరుమలలో దర్శనాల దందా జరిగిందని, విఐపి బ్రేక్‌లు అమ్ముకున్నారని, ఈ బ్రేక్ దర్శనాల స్కామ్‌లో మాజీ ఇఒ ధర్మారెడ్డి హస్తం ఉందనేది అధికార పార్టీ ఆరోపణలు. వైసిపి నేతలు, మంత్రులు తిరుమల శ్రీవారి దర్శనాలను అమ్ముకున్నారనేది తెలుగుదేశం, జనసేన ,బిజెపి నేతల ఆరోపణలు.మరీ ఈ వ్యవహారం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అధికారుల దర్యాప్తులో ఎక్కడకు దారితీస్తుందో చూడాల్సిందే.

## ఎన్నికల విధుల్లోని సిబ్బంది, అధికారులకు ఒకనెల గౌరవ వేతనం చెల్లింపు

### ఎన్నికల సంఘం మార్గదర్శకాలు జారీ

**న్యూఢిల్లీ,జూన్ 28:** ఎన్నికల్లో విధులునిర్వర్తించిన సిబ్బంది అధికారులకు ఒకనెల బేసిక్ గౌరవ వేతనంగా అందచేయాలని కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రాలకు సర్క్యులర్ జారీచేసింది. లోక్‌సభ, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలంటూ జరిగితే 50శాతం చొప్పున రాష్ట్రం, కేంద్రాలు భరించాలని సూచించింది. అసెంబ్లీ, శాసనమండలి ఎన్నికలకు మాత్రం రాష్ట్రాలే ఈమొత్తం భరిస్తాయని కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. లోక్‌సభ ఎన్నికలు జరిగితే మొత్తం కేంద్ర ప్రభుత్వం ఈ గౌరవవేతనాల మొత్తం భరిస్తుందని ఎన్నికల సంఘం తన సర్క్యులర్‌లో పొందుపరిచింది. తాజాగా విడుదలచేసిన మార్గదర్శకాలనుచూస్తే జిల్లా ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎన్నికల విధుల్లోని రాష్ట్రప్రభుత్వ సిబ్బందికి ఒకనెల మూల వేతనం చెల్లించాలని సూచించింది. అలాగే సిఎపిఎఫ్ పరిధిలోని కమాండెంట్, ఆడ్‌హాక్ కమాండెంట్,డిప్యూటి కమాండెంట్, అసిస్టెంట్ కమాండెంట్, వైద్య అధికారి ఇతరసమాన ర్యాంకుల్లోని వారికి 15రోజులు బేసిక్ వేతనం లేదా రూ.2500 చొప్పున చెల్లించాలి. 15 రోజులకు మించి ఉన్నట్లయితే వారానికి 1250 రూపాయలు చొప్పున చెల్లించాలి. ఇక సబార్డినేట్ అధికారులు సిఎపిఎఫ్‌లోని ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఇతర సమాన ర్యాంకుల్లోని అధికారులకు 15రోజులు బేసిక్ లేదా రెండువేల రూపాయలు ఇవ్వాలి. 15రోజులకు మించి డ్యూటీ నిర్వహిస్తే వారానికి వెయ్యిరూపాయలు చెల్లించాలి. ఇక సిఎపిఎఫ్ ఇతర ర్యాంకులు అంటే హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుల్ ఇతర సమాన ర్యాంకుల వారికి 15రోజులకు లేదా అంతకు తక్కువ పనిచేసినా 1500 చెల్లిస్తారు.



మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సిఫారుసు చేసిన లేఖ

## ముగ్గురు ఐపిఎస్ అధికారుల బదలీ

>> అధికారులను బదిలీ చేస్తుంది.ఆ క్రమంలోనే తాజా ముగ్గురు ఐపిఎస్ అధికారుల బదిలీ జరిగాయంటున్నారు.ఎసీబీ డీజీగా ఆతుల్‌సింగ్ సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాలను అనుసరించి డీజీపీ నియమించినట్లు సమాచారం.

## ముఖ్యమంత్రి పిఎస్‌గా పీయూష్‌కుమార్

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ముఖ్య కార్యదర్శిగా పీయూష్‌కుమార్‌ను నియమించారు.ఆర్థిక శాఖ( పీఎఫ్ఎస్) ముఖ్య కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలును ఆయనకు అప్పగించారు.అక్కడ పనిచేస్తున్న ఎస్ఎస్ రావత్ సెలవులో ఉన్నారు. ఆయన్ను రిలీవ్ చేయాలని ఆదేశించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానం మేరకు ఏపీ కేంద్ర సర్వీసు నుంచి ఏపీ కేడర్‌కు ఇటీవల రాష్ట్రానికి పంపించారు.ఆయనను రాష్ట్ర ముఖ్యకార్యదర్శిగా పియూష్ నియమితులయ్యారు. రాష్ట్రంలో వివిధ శాఖల ఐఎఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేస్తోంది.గత ప్రభుత్వంలో వీరు అధికార పరిధిని మించి వ్యవహరించారనే అభియోగాలను ఇప్పటి ప్రభుత్వం అభిప్రాయపడింది.కొందరు అధికారులను సాధారణ పరిపాలనా విభాగంకు పంపించారు.ఇక సీఎం ముఖ్యకార్యదర్శిగా నియమితులైన పీయూష్‌కుమార్ ఏపీ సర్వీసు కేడర్ అధికారిగా పలు కీలక బాధ్యతలను నిర్వహించారు.

### విధి నిర్వహణలో అలసత్వం వహించిన సిఐ, ఎస్ఐపై సస్పెన్షన్ వేటు

**గుంటూరు, జూన్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** విధుల నిర్వహణలో అలసత్వం వహించినందుకు గానూ సిఐ, ఎస్ఐపై సస్పెన్షన్ వేటు పడింది. వివరాలిలా ఉన్నాయి. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు పోలీసుస్టేషన్ పరిధిలోని గొట్టిపాడు గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న ఘర్షణలపై ఉన్నతాధికారులకు తెలియజేయకపోవటంతో సిఐ నిస్సార్ బాషా, ఎస్ఐ సోమేశ్వరరావును సస్పెండ్ చేసినట్టు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

## జవహర్‌రెడ్డి, పూనంకు మళ్లీ పోస్టింగ్‌లు

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పలు కీలక హోదాల్లో పనిచేసిన, ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డికి,సీఎంవోలో ఉన్నతాధికారిణి పూనం మాలకొండయ్యలకు తిరిగి పోస్టింగ్‌కు లభించింది.ఈ నెలాఖరులో ఈ ఇద్దరు అధికారులు పదవి విరమణ చేయనున్నారు.నూతనంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడింది.అప్పటికి ప్రధాన కార్యదర్శిగా ఉన్న జవహర్‌రెడ్డి అనారోగ్య కారణాలతో శెలవుపై వెళ్ళారు.అదే సందర్భంలో పూనం మాలకొండయ్యకుడా శెలవు పెట్టారు.వారి శెలవు నిన్నటితో పూర్తయింది.ఈ క్రమంలో నూతన ప్రభుత్వం ఎటువంటి అభ్యంతరం లేకుండా వారిని విధుల్లోకి తీసుకుంది.ఈ నెలాఖరు వీరు పదవి విరమణ చేయనున్నారు.

## జలదిగ్బంధంలో ఢిల్లీ

>> విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. ఇందిరాగాంధీ విమానాశ్రయంలో రాకపోకలు నిలిచాయి. విమానసర్వీసుల్లో కొన్ని జాప్యం జరిగితే దేశీయ సర్వీసులు నిలిచిపోయాయి. స్పైస్‌జెట్; ఇండిగో సర్వీసులను రద్దుచేసింది. దక్షిణ ఢిల్లీలో గోవిందపురం ప్రాంతంలో వరదనీరు భారీ స్థాయిలోచేరింది. మింటో రోడ్డులో ఒక ట్రక్కు పూర్తిగా నీటమునిగిపోయింది. మరోవారంరోజులపాటు ఇక్కడ వాతావరణం మేఘావృతంగానే ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరించింది. 30వ తేదీ భారీ వర్షం కురిసే అవకాశం ఉందన్నారు.విమానాశ్రయంలోటెర్మినల్ వన్ పైకప్పు కొంతభాగం కూలిపోయింది. ఒకరు మృతిచెంది, ఆరుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఫైర్‌సిబ్బంది సకాలంలో అక్కడకు చేరుకుని శిథిలాల కింద ఉన్న వ్యక్తిని రక్షించారు. కాగా ఢిల్లీకి నీటి ఎద్దడి పరిష్కరించాలంటూ ఇటీవల నిరాహార దీక్షచేసిన ఆప్‌నేత ఢిల్లీ జలమంత్రి అతిశీ ఇల్లుకూడా వర్షపు నీటమునిగింది. సమాజ్‌వాదిఎంపి రామ్‌గోపాల్ యాదవ్‌ను ఆయన సిబ్బంది ఎత్తుకునికారులో కూర్చోబెట్టారు. ఢిల్లీకౌన్సిలర్ రవీందర్‌సింగ్‌నేగి మాట్లాడుతూ అన్ని కాలువలు పొంగి పొర్లుతున్నాయని, వర్షాకాలానికిముందు వాటిలోపేరుకుపోయిన చెత్తను తీయకపోవడమే ఈపరిస్థితికి కారణమన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 29-06-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
అష్టమి మ.2.20
ఉత్తరాభాద్ర ఉ.8.48,
వర్జ్యం రా.9.11-9.42,
దు.ఉ.5.44-7.25
రాహుకాలం : ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** మిత్రులతో ఏర్పడిన కలహాలు తీరి ప్రశాంతత పొందుతారు. శ్రమమీది ఫలితం వేరొకరిది.

**వృషభం:** దూరప్రయాణాలు లాభిస్తాయి. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి. ఆర్థిక ప్రగతి సాధిస్తారు.

**మిథునం:** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కర్కాటకం :** ప్రయాణాలు లాభిస్తాయి. నూతన వ్యాపారాలు చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తారు.

**సింహం:** ఎంత శ్రమించినా ఫలితం ఉండదు. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**కన్య :** నూతన పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**తుల :** జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి సన్మానయోగాలు. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** భాగస్వామ్య వ్యాపారాలు లభిస్తాయి. వివాహ, ఉద్యోగ యత్నాలు కలిసి వస్తాయి.

**మకరం:** ముఖ్యమైన పనులలోజాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**మీనం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్లు సెప్టెంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, జూన్ 28 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు దక్షిణ మధ్య రైల్వే నడుపుతున్న పలు రైలు సర్వీసులను, ప్రయాణికుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని సెప్టెంబర్ వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి సో మవారం పూర్ణా నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07609 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను జులై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు పొడిగించారు. అలాగే ప్రతి మంగళవారం తిరుపతి నుంచి పూర్ణాకు బయల్దేరే నెంబర్ 07610 ఎక్స్‌ప్రెస్‌ను జులై 02 నుంచి అక్టోబర్ 01 వరకు, ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో కాకినాడ టౌన్ నుంచి లింగంపల్లికు బయల్దేరే నెంబర్ 07445 ఎక్స్‌ప్రెస్‌ను జులై 01 నుంచి సెప్టెంబర్ 30 వరకు, ప్రతి మంగళ, గురు, శనివారాల్లో లింగంపల్లి నుంచి కాకినాడ టౌన్‌కు బయల్దేరే నెంబర్ 07446 ఎక్స్‌ప్రెస్‌ను జులై 02 నుంచి అక్టోబర్ 01 వరకు పొడిగించారు. ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి అకోలకు బయల్దేరే నెంబర్ 07605 ఎక్స్‌ప్రెస్‌ను జులై 05 నుంచి సెప్టెంబర్ 27 వరకు, ప్రతి ఆదివారాల్లో అకోల నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07606 ఎక్స్‌ప్రెఉస్‌ను జులై 07 నుంచి సెప్టెంబర్ 29 వరకు పొడిగించారు. ప్రతి శనివారం హైదరాబాద్ నుంచి నర్సాపూర్‌కు బయల్దేరే నెంబర్ 07631 ఎక్స్‌ప్రెస్‌ను జులై 06 నుంచి సెప్టెంబర్ 28 వరకు, ప్రతి ఆదివారం నర్సాపూర్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07632 ఎక్స్‌ప్రెస్‌ను జులై 07 నుంచి సెప్టెంబర్ 29 వరకు పొడిగించారు. ప్రతి ఆదివారం తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07481 ఎక్స్‌ప్రెస్‌ను జులై 07 నుంచి సెప్టెంబర్ 29 వరకు, ప్రతి సోమవారం సికింద్రాబాద్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07482 ఎక్స్‌ప్రెస్‌ను జులై 08 నుంచి సెప్టెంబర్ 30 వరకు పొడిగించామన్నారు.




## పౌర సరఫరాల వ్యవస్థపై మంత్రి నాదెండ్ల సమీక్ష

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కౌలు రైతులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని ఆదుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. కాకినాడ పర్యటనలో భాగంగా పోర్టు ఏరియాలో పలు గోడౌన్‌లను ఆకస్మిక తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు వ్యవస్థపై రైతుల్లోనూ, పౌర సరఫరాల వ్యవస్థపై పేదల్లోనూ మరల భరోసా, నమ్మకాలను నింపేందుకు సమన్వయం, అంకిత భావంతో పనిచేయాలని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను కోరారు. శుక్రవారం కాకినాడ జిల్లాలో జరిపిన తమ పర్యటనలో భాగంగా రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఉదయం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో పౌర సరఫరాలు, అనుబంధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆయా శాఖల ద్వారా అమలౌతున్న కార్యక్రమాలను సమీక్షించారు. రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ వైస్ చైర్మన్ జి. వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలిలను ప్రత్యేక చర్యలు చేపట్టాలని మంత్రి నాదెండ్ల ఆదేశించారు. గత ఖరీఫ్ సీజన్‌లో నిర్వహించిన ధాన్యం సేకరణ, రబీలో సేకరణ ప్రగతిని జాయింట్ కలెక్టర్ ఎస్. రామ సుందర్‌రెడ్డి మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలో గత సీజనులో నమోదైన ఈ క్రాప్ బుకింగ్ శాతం, ధాన్యం సేకరణలో ఆర్బికేల వద్ద, మిల్లుల వద్ద రైతులు

**కౌలు రైతుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**కాకినాడ పోర్టులో పలు గోడౌన్‌లు ఆకస్మిక తనిఖీ**

ఎదుర్కొన్న సమస్యల వివరాలను మంత్రి అధికారులను అడిగారు. ఆర్బికేల వద్ద గుర్తించిన తేమ శాతం కంటే మిల్లర్ల వద్ద తేమ శాతం ఎక్కువ రీడింగ్ రావడం వల్ల అదనంగా ధాన్యం ఇవ్వవలిసి వచ్చి నష్టపోయామని, నాణ్యత లేని, కన్నాలు పడిన గోనె సంచెలు సరఫరా చేశారని పలు చోట్ల రైతులు తెలిపినట్లు అధికారులు ఆయనకు తెలిపారు. తేమ నిర్ధారణలో మోసపోయిన రైతుల నుండి ఫిర్యాదులు సేకరించాలని మంత్రి అధికారులను ఆదేశించి, రైతులను మోసగించిన మిల్లర్లపై చర్య గొంటామని తెలియజేశారు. రైతులకు నాణ్యమైన గోనె సంచులతో పాటు ధాన్యాన్ని తడవకుండా కాపాడుకునేందుకు టార్పాలిన్‌లు సరఫరా చేస్తామని, రైతుల అవసరాలపై నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఉపయోగించుకునేందుకు ధాన్యం కళ్లాలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని మెట్ట ప్రాంత రైతులు వరికి బదులు లాభదాయకమైన వాణిజ్య పంటలు చేపట్టేలా ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. అలాగే పౌర సరఫరార వ్యవస్థ ద్వారా ఆరోగ్యదాయకమైన మిల్లెట్ ధాన్యాలను పంపిణీ చేసేందుకు యోచిస్తున్నామని, ఈ అవసరాల కనుగుణంగా రైతులలో అధిక ఆదాయాన్నిచ్చే చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలని కోరారు. సిసిఆర్సి కార్డుల జారీ అంశంపై సమీక్షిస్తూ 2019 నాటికి జిల్లాలో కౌలు రైతుల శాతం 79 శాతంగా ఉండగా, ప్రస్తుతం ఇది గణనీయంగా తగ్గిపోవడం పడిపోవడం పట్ల మంత్రి విస్మయాన్ని, అనుమానాలనూ వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో ప్రధాన పాత్ర వహిస్తున్నది కౌలు రైతులేనని, వారి సంక్షేమం కోసం చట్టాల్లో అవసరమైన మార్పులను ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు. సమీక్షలో ప్రజా పంపిణీ, మద్యాహ్న భోజన పథకం అమలు అంశాల్లో వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయ లోపం పట్ల

## తిరుమల సమాచారం

### భక్తులకు నాణ్యత, సరసమైనధరలకు ఆహారపదార్థాలు విక్రయించాలి :టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న భక్తులకు ఇక్కడి హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల వ్యాపారులు నాణ్యమైన, సరసమైనధరలకు ఆహార పదార్థాలు అందించేలా చూడాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. భక్తులకు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. తిరుమలలో హోటళ్ళు, పాస్ట్‌ఫుడ్ సెంటర్‌లు, జనతా క్యాంటీన్‌ల నిర్వాహకులు సరసమైన ధరలకు ఆహార పదార్థాలు అందించాలన్నారు. హోటళ్ళ యాజమాన్యం, రెవెన్యూ, విజిలెన్స్ విభాగాలతో శుక్రవారం సాయంత్రం తిరుమలలో ఇఒ శ్యామలరావు సమీక్షించారు. జెఇఒ వీరబ్రహ్మం, ఎస్‌విసిఎఒ బాలాజీ, ఎస్టేట్ అధికారి మల్లికార్జున, అన్నదానం డిప్యూటీ ఇఒ రాజేంద్ర, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీనగర్ వాసులకోసం అటవీప్రాంతంలో ఇనుపకంచె

### - తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుమల,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం ప్రతిరోజూ వస్తున్న లక్షలాదిమంది భక్తులకు, యాత్రికులకు అవసరమైన సేవలందిస్తూ, తిరుమలలో నివాసముంటున్న బాలాజీ నగర్‌వాసుల సంక్షేమానికి ప్రాధాన్యత ఉంటుందని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేస్తానని, రెండవదిగా బాలాజీనగర్ అటవీ ప్రాంతంలో ఉండటంతో చుట్టూ ఇనుపకంచె ఏర్పాటుచేసేలా అధికారులు ప్రతిపాదనలు సిద్ధంచేయాలని ఆయన ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో చర్చించి తిరుమల వాసులకు అన్ని మంచి జరిగేలా చూస్తానని అన్నారు. ఎన్నికల సమయంలో తనను ఆదరించి గెలిపించిన మీ సమస్యలు పరిష్కరించేందుకు ముందుంటా నన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత తొలిసారిగా శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు బాలాజీనగర్ వాసులతో సమావేశమయ్యారు. చదువుకున్న యువతకు స్థానికంగానే ఉపాధి కల్పించేందుకు టిటిడి అధికారులతో చర్చించి తనవంతు కృషి చేస్తానన్నారు. తిరుమలలో స్థానికులకోసం ఫుడ్‌కోర్టు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం బాలాజీనగర్‌లో ఏర్పాటుచేయి స్తానన్నారు. టిటిడి రెవెన్యూ, ఇంజనీరింగ్, విజిలెన్స్ శాఖల అధికారులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఊపిరి ఆగితే అందం మాయం: శరీరం మట్టి పరం

### పరనింద వ్యభిచారంతో సమానం :హాఫీజే ఖుర్ ఆన్



**శ్రీకాళహస్తి,జూన్ 28 ప్రభాతవార్త** మనిషి జీవితం అశాశ్వతమని ఊపిరి ఆగితే అందం,అందలం అన్ని మాయమౌతాయని,శరీరం మట్టిపరమౌ తుందని, పరనింద వ్యభిచారంతో సమానమని హాఫీజే ఖుర్ అన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియా మస్‌జిద్‌లో ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా దివ్యఖుర్ ఆన్‌లోని పలు అంశాలను ఇస్లాం మతం వ్యాప్తి కోసం అల్లాహ్ కరుణ గురించి ఆయన వివరించారు.మనిషి జీవితం ఆశాశ్వతమని, శరీరం ఊపిరి ఉన్నంత వరకే అని వివరించారు.నాడు మహమ్మద్ ప్రవక్త తమ సహాచరులకు పలు సూచనలు చేసారన్నారు.అశాశ్వతమైన శరీరంపై మోహం పెంచుకొని కష్టాలు,కన్నీళ్లు ఎదుర్కొంటున్నామన్నారు. ముఖ్యంగా అల్లాహ్ సృష్టిని సృష్టించి సకల సదుపాయాలు అందించారన్నారు. ఈ ప్రపంచంలో మనిషి జీవితం తాత్కాలిక మజిలి అన్నారు.ఇక్కడి సుఖాల కోసం మనిషి తాపత్రయపడుతూ శాశ్వతమైన జీవిత రహస్యాన్ని విస్మరిస్తున్నారన్నారు. ఏదో ఒక రోజు ఈసృష్టి నాశనమౌతుందని,అంతం అవుతుందని నాడు అల్లాహ్ ఆత్మలను మెల్కొపుతారన్నారు.నాడు గుడ్డివారుగా, చెవిటి వారుగా ,మూగ వారుగా లేపుతారని ఇదేమి అని ప్రశ్నిస్తే ప్రపంచంలో తనను విస్మరించి వ్యవహారించారని అందుకేఈ లోకంలో అల్లాహ్ నామస్మరణలో గడపాలన్నారు. అల్లాహ్ సూచించిన మేరకు పరనింద కూడదన్నారు. ఇది వ్యభిచారంతో సమానమన్నారు. అల్లాహ్‌కు భయపడుతూ పరులు, ఇరుగుపొరుగు పట్ల సానూకూల ధోరణితో వ్యవహారించాలని సూచించారు.నేడు నిత్యం పరనిందతోనే జీవితాలు గడుస్తున్నాయని వివరించారు.దాంతో మనం పాపం మూడ గట్టుకుంటున్నామన్నారు. మనిషిని అల్లాహ్ ఎందుకు సృష్టించాడు జీవిత రహస్యాన్ని తెలుసుకోవాలన్నారు. కోట్ల దైవ దూతల కన్నా మనిషికి ఎన్నో ప్రత్యేకతలతో ముఖ్యంగా యోచించే శక్తిని ప్రసాదించారన్నారు. మనం నిత్యం పరనింద(గీబత్)యే ప్రధానాంశంగా జీవితాన్ని గడుపుతున్నా మన్నారు. ఈ విధానం మారాలన్నారు. ఏదో ఒక రోజు ఈ సృష్టి అంతరించటం తథ్యమన్నారు. మన ప్రవక్తల జీవితాలను ఆదర్శంగా తీసుకొని జీవితం గడపాలన్నారు. వారు ఆచరించిన విధానాలను మనం అలవాటు చేసుకోవాలని రేహాన్ సూచించారు.దివ్యఖుర్‌ఆన్ సందేశాలను తెలుసుకోవాలంటే మనకు విజ్ఞానం ఎంతో అవసరమన్నారు.ఇందుకు అరబ్బీ విద్య ఎంతో అవసరమన్నారు.అందుకు మసీదుల్లో గురు బోధనలను వినాలని, విన్నది ఆచరించాలని సూచించారు. మనిషి ఊపిరి ఉన్నంత వరకే బంధాలు,బాంధవ్యాలు, అందం,చందం అని వివరించారు. ఊపిరి పోతే గంటల్లో అందం మటుమాయమౌతుందన్నారు.మన సంపదాలు తోడు రావనే నగ్నసత్యాన్ని తెలుసు కోవాలన్నారు. ఆశాశ్వతమైన శరీరాలను మట్టికి అప్పగించక తప్పదన్నారు. మన బట్టల మీద మట్టి పడితే విదిలించుకునే మనం ఏదో ఒక రోజు ఆ మట్టిలో పడుకోక తప్పదన్నారు. పూడ్చిపెట్టిన రెండుమూడు రోజుల్లో మన శరీరం అదృశ్యమౌతుందన్నారు. మన ప్రవక్తలు ఆచరించిన విదానాలను ఆచరిస్తూ సఫలీకృతులు కావాలని సూచించారు.

## విజయవాడలో దారుణం

### మందలించాడనే కోపంతో ప్రియురాలి తండ్రిని చంపేశాడు

**విజయవాడ.జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరంలో ఓ దారుణం చోటు చేసుకుంది. తన కుమార్తెతో ప్రేమ వ్యవహారం వద్దని మందలించిన ఆమె తండ్రిపై కక్ష పెంచుకున్నాడాడు ఓ ఉన్మాద ప్రేమికుడు.ఓ పథకం ప్రకారం తన ప్రియురాలి తండ్రిని కడతేర్చాడు. ఈ ఘటన విజయవాడలోని కృష్ణలంక పరిధిలో గురువారం రాత్రి పొద్దుపోయిన తరువాత చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బృందావన్ కాలనీలోని సింధుభవన్ వీధిలో కంకిపాటి శ్రీరామ్‌ప్రసాద్(56) వంశీ జనరల్ స్టోర్ నిర్వహిస్తున్నాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు. వీరు విధ్యాధరపురం చెరువు సెంటర్‌లో నివాసముంటున్నారు. పెద్దకుమార్తె దర్శిని (22) విజయవాడలోని శ్రీపొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాలలో ఆఖరి సంవత్సరం చదువుతోంది. తన స్నేహితురాలు హరిత ద్వారా ఆమెకు గద్దం శివమణికంఠతో నాలుగేళ్ల క్రితం పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మరింది. వివాహం చేసుకుందామని ఇద్దరూ నిర్ణయానికి వచ్చారు. ఇదే విషయాన్ని కుటుంబసభ్యులకు తెలిపారు. వేర్వేరు కులాలు కావడంతో వారు అంగీకరించలేదు. ఈ ఏడాది ఫిబ్రవరిలో శ్రీరామ్‌ప్రసాద్ కొందరు వ్యక్తులతో కలిసి శివమణికంఠను మందలించాడు. ప్రేమ వ్యవహారానికి దూరంగా ఉండాలని యువకుడి తల్లి కూడా అతడిని వారించింది. దీంతో కోపోద్రిక్తుడైన శివమణికంఠ గురువారం రాత్రి 10 గంటల సమయంలో దుకాణం మూసివేసి ఇంటికి వెళ్తున్న శ్రీరామ్ ప్రసాద్‌పై కత్తితో దాడికి పాల్పడ్డాడు. కిందపడిన ఆయనపై పలుమార్లు కత్తితో పొడిచాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు.

## విజయవాడ అజిత్‌నగర్‌లో ఫుడ్ పాయిజన్‌తో బాలిక మృతి

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ అజిత్ సింగ్ నగర్‌లోని మధరసాలో అభ్యసిస్తున్న బాలిక శుక్రవారం మృతి చెందింది. ఫుడ్ పాయిజన్ జరగడం వలన ఆమె మృతి చెందిందని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. నిన్న రాత్రి ట్రస్టులో భోజనం చేసిన పిల్లల్లో 8 మందికి వాంతులయ్యి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆ చిన్నారులలో గుడివాడ అంగలూరు ప్రాంతానికి చెందిన కరిష్మా (17)అనే బాలిక పరిస్థితి విషమించడంతో వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో మృతి చెందింది. మిగిలిన విద్యార్థులంతా సురక్షితంగా ఉన్నారని డాక్టర్లు తెలిపారు. ఆహారం కలుషితమే ఇందుకు కారణమని విద్యార్థులు చెప్పారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు. బెజవాడ మదరసా ట్రస్ట్ వ్యవహారానికి సంబంధించి అధికారుల తెలిపిన వివరాలను అనుసరించి గమనిస్తే ఫుడ్ పాయిజన్ కారణంగా కరిష్మా అనే బాలిక మృతి చెందడంతో పాటు మరో ఏడుగురు చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు:. ట్రస్ట్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు, డీఎంహెచ్ ఓ ఆకస్మిక తనిఖీలు చేశారు. కుళ్లిన 100 కిలోల బీఫ్, మటన్ మాంసం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. డీప్ ఫ్రిజ్‌లో గడ్డ కట్టిన మాంసం నిల్వలను ఇనుప గునపంతో పొడిచి శాంపిల్స్‌ను అధికారులు సేకరించారు. కుళ్లిన మాంసం 15 రోజుల నుంచి ఫ్రిజ్‌లో ఉంచుతున్నట్టు తెలిపారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రానికి మంచిరోజులు

### - టిడిపి ఎమ్మెల్యే కళావెంకట్రావు




**తిరుమల,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రం మరింత అభివృద్ధిదిశగా అడుగులు వేయనుందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయని ఎమ్మెల్యే కళా వెంకట్రావు అన్నారు. రాష్ట్రంలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుందన్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకున్న ఆయన ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజలందరికీ మంచి జరగాలి :సినీనటి హేమ



**తిరుమల,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు సినీనటి హేమ తెలిపారు. శుక్రవారం ఉదయం శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



రాష్ట్ర టిడిపి అధ్యక్షునిగా బాధ్యతలుచేపట్టిన పల్లా శ్రీనివాసరావును అభినందిస్తున్న మంత్రి నారా లోకేష్

## బిసిలకు టిడిపి పెద్దపీట

### - పార్టీకోసం పనిచేసిన కార్యకర్తలకు ప్రాధాన్యం
### - సమస్యల పరిష్కరానికి కృషి చేస్తా
### - రాష్ట్ర టిడిపి అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావు

**అమరావతి, జూన్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అంటే బిసిలు అని, బిసిలు అంటే టిడిపి అని మరోసారి సిఎం చంద్రబాబునాయుడు రుజువుచేశారని రాష్ట్ర టిడిపి నూతన అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావు అన్నారు. టిడిపికి వెన్నెముకగా ఉండే బిసిలకు పార్టీ పెద్దపీట వేస్తూ, టిడిపి అధ్యక్ష పదవికి తనను ఎంపిక చేశారని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గురువారం సాయంత్రం టిడిపి జాతీయ కార్యాలయంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షునిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. పలువురు పార్టీ నేతలు, అభినాయకులు, కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు ఈసందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడారు, టిడిపి రాష్ట్ర అధ్యక్షునిగా తనను నియమించినందుకు పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు ధన్యవాదాలు అని తెలిపారు. తనపై నమ్మకంతోఎంతో గురుతర బాధ్యతను అప్పగించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పదవీ బాధ్యతలను నిర్వహిస్తానని తెలిపారు. పవిత్రమైన సంకల్పంతో నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీకి తనను రాష్ట్ర అధ్యక్షునిగా నియమించడం పూర్వ జన్మసుకృతంగా భావిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం అధినేత తనకు దిశానిర్దేశం చేసిన విషయాలను తూచ తప్పకుండా , కార్యకర్తలకు సముచితస్థానం కల్పించేలా, నామినేటెడ్ పదవులతో ప్రభుత్వంలో భాగస్వామ్యం చేసి ముందుకు తీసుకెళ్లటమే తన ప్రధానమైన బాధ్యతగా తెలిపారు. పార్టీని అధికారంలోకి తీసుకురావటానికి ఎటువంటి ఫలితాన్ని ఆశించకుండా, వైకాపా ఎన్నిక ఇబ్బందులు పెట్టినా వాటిని ఓర్చుకుంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ, పార్టీ సిద్ధాంతాలకు కటుట్టబడి అధినాయకుడి ఆదేశాలను ముందుకు తీసుకెళ్తూ కృషి చేసిన కార్యకర్తలను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనావ్యవస్థలో నిమగ్నమై నాయకులు, కార్యకర్తలును పట్టించుకోవటం లేదన్న ఆలోచన వారిలో ఉందని, అలాంటి విమర్శకు తావులేకుండా పార్టీని నాయకులను ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ, 2029కి రాష్ట్రంలో ఉన్న ప్రతి టిడిపి కార్యకర్తకు తెలియజేసేది ఒక్కటే అని.. మేం అనుక్షణం మీతోనే ఉంటామని, మీ బాధ్యత మాది అని పల్లా అన్నారు. నేడు ఎంతో మంది కార్యకర్తలు ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఏమీ ఆశించకుండా పార్టీ కోసం వారి సమయాన్ని చంద్రబాబు సిద్ధాంతాలను ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళడానికి కృషిచేశారన్నారు.



## నేడు కొండగట్టు అంజన్న దర్శనానికి పవన్‌కల్యాణ్

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ ఈ నెల 29వ తేదీన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్తారు. ఆయన శనివారం స్వామివారిని దర్శించుకొని పూజాదికాలు నిర్వహిస్తారు.వారాహిమాత దీక్షలో ఉన్న పవన్ కల్యాణ్ ఈ రాత్రికి ఆయన హైదారాబాద్‌లోని మాదాపుర్‌లోని తన నివాస గృహానికి చేరుకుంటారు.అక్కడ నుంచి శనివారం ఉదయం కొండగట్టు కు చేర ుకుంటారు. గతంలో ప్రజారాజ్యం పార్టీ ప్రచారం సమయంలో ఆయన విద్యుద్ఘాతానికి గురైన పరిస్దితులను నుంచి అంజన్న రక్షించారని పవన్‌కు నమ్మకం, ఆంజనేయ స్వా మి(అంజన్న)పై పవన్ కల్యాణ్ పూర్తి విశ్వాసంతో ఉంటారు.ప్రతి కార్యక్రమాన్ని ఆయన ఇక్కడ నుంచే ప్రారంభించేందుకు ప్రారంభిస్తారు. ఆయన ఏపీ రాజకీయాలో వేగం పెంచిన తరువాత కొండగట్టు నుంచి తన వారాహి యాత్రను ప్రారంభించారు. ఎన్నికల సందర్భంలోనే ఆయన కొండగట్టు స్వామికి మొక్కు ఉన్నారు. వారాహి దీక్షలోనే ఆయన స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించు కుంటారు కొండగట్టులో ఆయన పూజలు చేసిన తరువాత శనివారం మధ్యాహ్నం అక్కడి జనసేన శ్రేణులతో కీలకంగా సమావేశం అవుతారు.తిరిగి ఆయన ఆదివారానికి విజయవాడ చేరుకునే అవకాశం ఉంది.

## విశాఖ శారదాపీఠం మఠంలో అక్రమాలు

### - తిరుమలలో అనధికారిక అంతస్తులు తొలగించాలి
### - రాష్ట్ర సాధుపరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి

**తిరుమల,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** మఠాల పేరుతో తిరుమలలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని, అధికార వైసిపితో అంటకాగా నిబంధనలకు విరుద్ధంగా పర్యావరణం దెబ్బ తినేలా శారదాపీఠం నిర్మించిన ఆరు అంతస్థులను తొలగించాలని పలువురు స్వామీ జీలు డిమాండ్ చేశారు. తిరుమల గోగర్భమ్‌డ్యామ్ సమీపంలో విశాఖశారదా పీఠంకు చెందిన మఠం నిర్మాణంలో 4అంతస్థులకు అనుమతి నిస్తే ఆరు అంతస్థులు నిర్మించారని ఏపి సాధుపరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతితెలిపారు. 5 చదరపు గజాలకు అనుమతినిస్తే 10వేల గజాల్లో అక్రమ కట్టడాలను నిర్మించారని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డిని అడ్డుగా పెట్టుకుని శారదాపీఠం పీఠాధిపతి ఈ అక్రమ అంతస్థులు నిర్మించాడని ఆరోపించారు. సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలలో అక్రమాలకు పాల్పడితే స్వామి చూస్తూ ఊరుకోలేదని విశ్వాసం వ్యక్తం చేశారు. విశాఖశారదాపీఠం స్వామి వైసిపి స్వామిగా అవతారం ఎత్తి తనపనులు చక్కబెట్టుకున్నాడని, అక్రమ అంస్థులు నిర్మించినా టిటిడి చూస్తూ ఊరుకోవడం వెనుక అప్పటి ఇఒ ధర్మారెడ్డి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తిరుమల పవిత్రతను కాపాడేందుకు ఎంతటి త్యాగానికైనా సిద్ధమని ఏపిసాధుపరిషత్ స్వామీజీలు వెల్లడించారు. శుక్రవారం ఉదయం తిరుమలలోని విశాఖ శారదపీఠం అక్రమ అంతస్థుల నిర్మాణాలపై జనసేన నేతలు తిరుపతికి చెందిన జనసేన ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్, హరిప్రసాద్, లోకేశ్, జీవన్, సుమన్‌బాబు,కిషోర్,మంజుతో కలసి ఏపిసాధుపరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి ఇతర స్వామీజీలు శారదామఠం అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. వీటిని తొలగించాలని డిమాండ్ చేశారు. మఠం వద్ద ఉద్రిక్తత పరిస్థితులునెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే తిరుమల పోలీసులు, టిటిడి విజిలెన్స్ అక్కడకు చేరుకుని స్వామీ జీలను నచ్చచెప్పి పంపారు. తిరుమలలో విశాఖ శారదాపీఠాన్ని వ్యాపార పీఠంగా మార్చేశారని, ఇక్కడ ఒక్కరికీ కూడా భోజనం పెట్టడం లేదని, పూజలు చేయడం లేదని ఆరోపించారు. గదులను భక్తులకు అధిక ధరలకు విక్రయించి దోపిడీకి పాల్పడుతున్నారని తెలిపారు.

## ఎన్నికలలో పనిచేసిన సిబ్బందికి నెల జీతం బోనస్

**విజయవాడ.జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించిన అన్ని స్థాయి సిబ్బందికి నెల జీతాన్ని బోనస్‌గా ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ ఆదేశాలను అనుసరించి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.వారికి తక్షణం బోనస్ వేతనాన్ని చెల్లించే దిశలో సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.ఇప్పటికే సీఈవో ఉత్తర్వులను ఉటంకిస్తూ జిల్లా కలెక్టర్లుకు ఆదేశాలు అందినట్లు సమాచారం. ఎన్నికల విధుల్లో భాగస్వామ్యం అయిన అన్ని స్థాయిల సిబ్బంది,అధికారులకు ప్రభుత్వం ఒక నెల జీతాన్ని వేతనంగా పెంచి ఇస్తోంది.

వార్త

సమర్థులైనవారే ఎప్పుడూ నాయకత్వం వహిస్తారు. అందరికీ మార్గదర్శకులు అవుతారు. తక్కిన వారు వారినే అనుసరిస్తూ ఉంటారు.

-రాధాకృష్ణన్

# అప్రమత్తతే అసలైన ఔషధం!


'అప్పిచ్చువాడు, వైద్యుడు ఎప్పుడు ఎడతెగక పారు యేరు...' లాంటి ఊరునే నివాసానికి ఎంపిక చేసుకోవాలని ఏనాడో సుమతీశతకకారుడు చెప్పాడు. వైద్యానికి ఎంత ప్రాముఖ్యత ఉందో ఇంతకుమించిన ఉదాహరణ అక్కర్లేదు. జనారోగ్యమే జాతి మహాభాగ్యమని దేశప్రజలందరిని పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూనే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ రూపకర్తలు కూడా ప్రజారోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. అయినా ఆ కోణంలో ఆశించిన మేరకు అడుగులు పడడం లేదేమోననిపిస్తున్నది. దేశంలో ఇప్పటికీ ప్రజలందరికి సంపూర్ణ ఆరోగ్యం సంగతి దేవుడెరుగు. కనీస ఆరోగ్య వసతులు కల్పించడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నారు. మొన్నటి కరోనా రక్కసి చేసిన బీభత్సంతో మన వైద్యఆరోగ్యరంగం డొల్లతనం బయటపడింది. ప్రాణవాయువు (ఆక్సిజన్) లేక వేలాది మంది మరణించారంటే ఏమనుకోవాలి. కనీస వసతులు, వనరులు లేక వేలసంఖ్యలోనే మరణాలు సంభవించాయి. ఊహించని విధంగా ఈ రక్కసి విరుచుకుపడడంతో ఈపరిస్థితి దాపురించిందని పాలక పెద్దలు మొదటిసారి కరోనా విజృంభణ ప్రారంభంలో సెలవిచ్చారు. కానీ రెండోసారి కూడా విజృంభించి బీభత్సమే సృష్టించింది. ఆనాడు కరోనా సోకి ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రికి వెళ్లినా వైద్యం అందించలేని స్థితిలో డాక్టర్లు ఉన్నారు. బెడ్లు లేవు. అవసరం మేరకు వెంటిలేటర్లు లేవు. మందులు లేవు. ఒక్కమాటలో చెప్పాలంటే కొవిడ్‌పై యుద్ధానికి అవసరమైన సాధన సంపత్తిని సమకూర్చడంలో యేడాది తర్వాత కూడా పాలక వర్గాలు విఫలమయ్యాయనే చెప్పొచ్చు. దేశ ఆరోగ్యవ్యవస్థలు ఎంతటి బలహీనంగా ఉన్నాయో ఆనాడు అందరికి బహిర్గతమైంది. ఈ కరోనా పోరులో సాక్ష్యాత్తు వేలాది మంది వైద్యసిబ్బందే బలైపోయారు. ఇంతటి భారీ ప్రాణ, ఆస్తి నష్టాలు చోటుచేసుకున్న తర్వాత కూడా గుణపాఠం నేర్చుకోకపోవడం దురదృష్టకరం. పాలకులకు ఎన్నో ప్రాధాన్యతలు ఉండొచ్చు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలు సంక్షేమ పథకాలకు వెచ్చిస్తున్నారు. దారిద్య్రరేఖకు దిగువనున్నవారికి చేయూతనిచ్చి వారిని ఆ కూపం నుంచి బయటపడేసేందుకు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. కానీ అదే సమయంలో ప్రజారోగ్యం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలు, తదితర అంశాల్లో అంతగా ప్రాధాన్యత ఇవ్వకపోవడం దురదృష్టకరం. కేంద్ర, రాష్ట్రాలు వైద్యరంగానికి కేటాయిస్తున్న బడ్జెట్‌ను చూస్తే ఈ విషయం చెప్పకనే చెబుతుంది. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవద్దని చెప్పడం లేదు. కానీ అదే సమయంలో వైద్యరంగాన్ని విస్మరించడం ఎంతటి ప్రమాదానికి దారితీస్తుందో కరోనా కాలంలో బయటపడింది. కళ్లముందు ప్రాణాలు పోతున్నా కనీసం ప్రయత్నం కూడా చేయలేని నిస్సహాయకస్థితిలో ఉన్నారంటే ఏమనుకోవాలి. ఎన్నో విదేశాలతో పోల్చినా భారత్‌లో వైద్యరంగానికి కేటాయిస్తున్న నిధులు అంతంత మాత్రమనే చెప్పొచ్చు. ప్రైవేట్ వైద్యం అందుబాటులో ఉండడంతో కొంతవరకైనా ఖరీదైన వైద్యం లభిస్తున్నది. గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. మౌలిక వసతులు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రామీణ ప్రజల ఆరోగ్యం, అవసరాల కోసం పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రామాణికాలకు ఏమాత్రం పోల్చడానికి వీలులేకుండా ఉన్నాయని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. 2019 లెక్కల ప్రకారం ఒక్క భారత్‌లో దాదాపు ఏడు లక్షలకుపైగా గ్రామాల్లో తొంభై కోట్ల మందికిపైగా ప్రజలు నివసిస్తుంటే ముప్పైవేల ప్రాథమిక కేంద్రాలు సేవలు అందిస్తున్నాయి. అందులో అధిక శాతం ఆరోగ్య కేంద్రాలు ఒకే వైద్యుడికే పరిమితంచేశారు. ఐదు శాతం అసలు వైద్యుడు లేకుండా నడుస్తున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఇక దేశప్రజలు చేస్తున్న ఆరోగ్య వ్యయంతో రోగనిరోధక శక్తి కోసం 9.6శాతం వెచ్చిస్తుండగా, మూడులక్షల అరవైవేల కోట్ల రూపాయలు రోగ చికిత్స కోసం ఖర్చు చేస్తున్నారు. ప్రైవేట్ వైద్యం బీదా బిక్కిలకే కాదు సామాన్యుడికి కూడా అందుబాటులో లేకుండాపోయింది. ఫైవ్‌స్టార్ ఆస్పత్రుల కల్చర్‌లోకి అడుగుపెట్టే పరిస్థితిలో మామూలు ప్రజలు లేరు. ఒకవేళ తప్పని పరిస్థితుల్లో వెళ్లవలసి వస్తే ఆరోగ్యం మెరుగుపడినా ఆర్థికంగా మాత్రం కోలుకోలేకపోతున్నారు. మామూలు జ్వరం వచ్చినా, యూరిన్, బ్లడ్ వంటి చేయగలిగిన పరీక్షలన్నీ రోగి ఆర్థిక పరిస్థితిని బట్టిచేయిస్తున్నారు. అవసరమోలేదో రోగులకు తెలియదు కనుక ప్రశ్నించే అవకాశం లేదు. ఇలా అందరూ చేస్తున్నారని చెప్పలేకపోయినా అధికశాతం ప్రైవేట్ ఆస్పత్రులు ఇదే రకమైన వ్యాపార మార్గంలో పయనిస్తున్నారు. కొన్ని ఆస్పత్రులకు రోగుల అమాయకత్వం కల్పతరువుగా మారుతున్నది. ఇప్పటికైనా వైద్యరంగంపై పాలకులు ప్రత్యేక దృష్టిపెట్టాలి. డాక్టర్లను, సిబ్బందిని అవసరం మేరకు నియమించడమే కాదువారిని అక్కడికి పంపి ప్రజలకు అందు బాటులో ఉంచి సేవలు అందించినప్పుడే ప్రయోజనం ఉంటుంది. ఆరోగ్యం విషయంలో బాధ్యతంతా ప్రభుత్వాలపైనే వేయకుండా ప్రజలు కూడా స్వీయనియంత్రణ పాటించాలి. అన్నింటి కంటే మించినది అప్రమత్తతే అసలైన ఔషధం.

ఏ పని అయినా తరచు చేస్తుంటేనే ఒక అలవాటుగా మారుతుంది. ఆ అలవాటును కొనసాగిస్తే మనసులో పాతుకుపోతుంది.



ఎడ్వర్డ్స్

మీరు సాహసంతో పనిని చేపట్టలేకపోతే, మీరు ఓటమికి గురికానేకారు. కాని మీరు జీవితంలో ఏదీ సాధించలేకపోతారు.



వినోబా భావే

## ప్రజావాక్కు



### సంప్రదాయాలకు పట్టం కట్టాలి

ప్రజాతీర్పు స్ఫూర్తిని పార్లమెంట్ ప్రతిబింబించాలి. కాపురం చేసేకళ కాళ్ల కడుక్కున్నప్పుడే తెలుస్తుందంటారు. 18వ లోక్‌సభ కొలువుతీరిన వెంటనేఅధికార, ప్రతిపక్షాలు తమతమ రంగులు బయట పెట్టాయి. మాటలు పార్లమెంటు గోడలుదాటినా పనులుపాతవే అని నిరూపించాయి. ప్రోటెంస్పీకరు ఎంపికమొదలుకొని తమమధ్య ముందు ముందు విభేదాలు తప్ప ఏకాభిప్రాయం ఉండబోదని తెలియచెప్పాయి. సభలో అత్యంత సీనియర్‌ని ప్రోటెంస్పీకరుగా ఎంచుకొనిగౌరవిస్తారు. అలాఅయితే విపక్షానికి చెందిన సురేష్‌ని నియమించాలి. కానీ అధికార పక్షం తమ పార్టీకి చెందిన సభ్యుణ్ని నియమించింది. అలా పరిమిత అధికారం, రెండు,మూడు రోజులతాత్కాలిక పదవీ కాలం ఉన్న గౌరవ స్థానం విషయంలోనే అధికార పక్షం సంకుచితంగా ఆలోచించింది.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### పరీక్షాపే చర్చకాదు ముఖ్యం

విశ్వవిద్యాలయాలను సందర్శించడం అక్కడ ప్రారంభోత్సవాలను చేయడం విద్యా విషయాల గురించి నాలుగు మాటలు మాట్లాడటంలోనే అంతా అయిపోలేదు. విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించే పరీక్షలను సక్రమంగా నిర్వహించగలిగాలి. పరీక్షలు వివాదాస్పదం కాకుండా చూడాలి. ఇందులో ఏ చిన్న తప్పు జరిగినా విద్యారంగం నిర్వీర్యమవుతుంది. విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారు. చదువు పట్ల వారికి శ్రద్ధ తగ్గిపోతుంది. ఇలాంటివి జరగకుండా ఉండాలంటే విద్యాధికారులు, పాలకులు అప్రమత్తంగా ఉండాలి. పరీక్షాపే చర్చ కార్యక్రమంనిర్వహిస్తున్నవారు ఆపరీక్షలు సక్రమంగా ఎలాంటి అక్రమాలకు, అవకతవకలకు ఆస్కారం లేకుండా జరిగేలా చూడడం చాలా ముఖ్యం.

-మిథునం, హైదరాబాద్

### షార్ట్‌కట్ రూట్లపై దృష్టి సారించాలి

దేశంలో చాలా వరకూ విమానాలు సుదీర్ఘ ప్రయాణాలు చేసి గమ్యస్థానం చేరుతుండడం లైట్‌పెట్రోల్, సమయం వృథా అవుతుంది. భారతావనిలో రోజుకు కొన్ని వందల కొద్ది ఏరోప్లేన్‌లురాకపోకలు సాగిస్తుంటాయి. విదేశీ ప్రయాణాలతోపాటు భారతదేశ ఆకాశమార్గంలో,కొత్త రూట్లతో రద్దీనిఅదుపుచేస్తూ, షాట్‌కట్‌పై దృష్టిపెట్టేదిశగా, సంబంధితనిపుణులతో సమావేశమై అడుగుముందుకు వేయాలి.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

### గుంతలు లేని రహదారులు

రాష్ట్రంలో వర్షాకాలంలో దెబ్బతిన్న రోడ్లకు చేసే మరమ్మతులు గత యేడాది నుంచి నిలిచిపోయాయి. ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే రోడ్లవిస్తరణ,అవసరమైన ప్రాంతాల్లో ఆర్‌వోబీలు, వంతెనల నిర్మాణాల పనులు మంజూరు చేసి వర్షాలు తగ్గుముఖం పట్టగానే అన్నిరోడ్లకు ప్యాచ్ వర్కులు, బాగా దెబ్బతిన్న రోడ్లకు అయితే బిటిలేయర్‌తో పునర్మించేవి. అయితే గతరెండేళ్ల నుంచి నామమాత్రంగా తప్పితే ఎక్కడా చెప్పుకోదగిన మరమ్మతులు చేయలేదని గతప్రభుత్వం సంక్షేమపథకాలకు మినహా అభివృద్ధి పనులకు బడ్జెట్‌ని విడుదల చేయకపోవడంతో కొత్తరోడ్ల నిర్మాణం మాట అటుంచి ఉన్న రోడ్ల మరమ్మతులకు కూడా నోచుకోవడం లేదని వార్తలు వస్తున్నాయి. అధ్వానపు రోడ్ల కారణంగా నిత్యంవందల సంఖ్యలో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈరోడ్లదెబ్బకు లక్షలు ఖరీదుచేసే వాహనాలతోపాటు అమూల్యమైన ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### శిక్షణ ఇవ్వాలి

మన రాష్ట్రంలో చాలాకాలం నుండి ఆశావాలంటీర్లు ఆరోగ్యశాఖలో పనిచేస్తూ గర్భిణీ స్త్రీలకు ఇవ్వాల్సిన మందులు ఇతర అన్ని కార్యక్రమాలకు సమాచారం, అవసరమైన పనిచేస్తూ ఉపయోగకరంగాఉన్నారు. వీరిసేవలను గ్రామస్తులు వినియోగించుకోవాలి. ఎన్నికల సమయంలో వీరికి ఇవ్వాల్సిన భృతి అందలేదని బాధపడుతున్నారు. నెల వేతనం కూడా కొంత తక్కువ ఇస్తున్నట్లు నిరసన తెలిపారు. జిల్లా అధికారుల సమన్వయంతో చర్చించి వీరికి తగిన న్యాయం చేస్తే ఆరోగ్య సేవలు మరింత వృద్ధి చెందుతాయి. పిహెచ్‌సి స్థాయిలో శిక్షణ కూడా ఇవ్వొచ్చు.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

### ప్రాణాలు కాపాడుకోవాలి

ఎన్నికల్లో పాము కాటుకు గురైతే మొదటి మూడు గంటల్లోనే బాధితులకు సరైన మందువేస్తే ప్రాణాపాయం తప్పుతుంది. మెదడులో రక్తం గడ్డకట్టడం, పక్షవాతం,కంటిచూపు, నాడీ వ్యవస్థ దెబ్బతినడం తదితరాల్ని నివారించగల వీలుంటుంది. కాబట్టి మూఢనమ్మకాలైన నాటు మందుల్ని పాము మంత్రాల్ని నమ్ముకొని ప్రాణాలు పోగొట్టుకోకుండా వెంటనే ఆస్పత్రుల్ని ఆశ్రయించి ప్రాణాలు కాపాడుకోవాలి. నాటు మందులు, గృహ వైద్యం పై నమ్మకం పెట్టుకోకుండా డాక్టర్లను సంప్రదించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# చాపకింద నీరులా 'కిడ్నీ' వ్యాపారం!

**ముఖ్యంగా కిడ్నీ బాధితులు నరకయాతను అనుభవిస్తూ యమలోకానికి పయనం కడుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయక స్థితిలో ఉన్న కుటుంబ సభ్యులు పడుతున్న వేదన అంతాఇంతా కాదు. తెలంగాణలో గత ప్రభుత్వం ఈ డయాలసిస్ సెంటర్లు పెంచి పేదలకు ఉచితంగా చికిత్స అందించే ఏర్పాటు చేసింది. అది అవసరం మేరకు కిడ్నీ బాధితులందరికీ సరిపడే స్థాయిలో, అందుబాటులో లేవనే చెప్పచ్చు. పాలకులు ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని అటు కిడ్నీల వ్యాపారానికి ఫుల్‌స్టాప్ పెట్టించడమే కాక ఇటు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకొని మార్పిడి చికిత్స సామాన్యులకు అందుబాటులోకి వచ్చేలా చేయాల్సిన అవసరం ఉంది.**

దామెర్ల సాయిబాబ

ఆశయం జీవితానికి విలువ నేర్పుతుంది. ఆశ ఆటపట్టిస్తుంది.అదే ఆశ మరో అడుగు ముందుకు వేసి అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుంది. కష్టపడకుండా తెల్లవారేసరికి లక్ష్మీపుత్రులు కావాలనే దురాశతోకొందరు చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు. ఈ డబ్బు సంపాదనలో మంచి, చెడు ఆలోచించడం లేదు. ఏమి చేసి అయినా డబ్బు సంపాదించాలనే ఆరాటం పెరిగిపోతున్నది. ఇది అది అని కాదు ఎక్కడబడితే అక్కడ డబ్బుసంపాదనే ధ్యేయంగా కొందరు చేయరాని, చేయకూడని పనులు చేయడానికి వెనుకాడడంలేదు. మానవ అవయవాలు, జీవితాలతో వ్యాపారం చేసే దుస్సంప్రదాయానికి తెగపడుతున్నారు. ఈ డబ్బు సంపాదన ఆరాటంలో రకరకాల మార్గాలను అనుసరిస్తున్నారు. ఏకంగా ఇన్సూరెన్స్ చేయించి ఆ తర్వాత సదరు వ్యక్తిని హతమార్చి డబ్బు కాజేసే కార్యక్రమం గూర్చి వింటుంటుంటే ఆవేదన కలుగుతుంది. అప్పుడప్పుడు పోలీసులకు పట్టుబడుతున్నారు. కేసులు నమోదవుతున్నా ఇవేమీ వాటిని ఆపలేకపోతున్నాయి. మనుషుల ప్రాణాలు అత్యంత పాశవికంగా హత్యచేసి దాన్ని డబ్బుగా మార్చుకోవడంకంటే మరొక కిరాతకం ఉండదేమో. ఇక మానవ అవయవాల వ్యాపారం కూడా తెలంగాణలో అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ చాపకింద నీరులా విస్తరిస్తున్నది. అప్పుడప్పుడు ఈ వ్యవహారం పోలీసుల దృష్టికి వచ్చినా నిర్దిష్టమైన చర్యలు తీసుకొని చరమగీతం పాడలేకపోతున్నారు. గుర్తుతెలియని మృతదేహాల నుండి అవయవాలను సేకరించి అమ్ముకునే ముఠా సంగతి గతంలో పోలీసుల దృష్టికివచ్చింది. కొందరు మెడికల్ కాలేజీల్లో విద్యార్థుల ప్రాక్టికల్స్ కోసం సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ సంగతి అలా ఉంచితే నిరుపేద యువకులను, డబ్బును ఎరగాచూపి మాయమాటలతో నమ్మించి విదేశాలకు తీసుకువెళ్లి కిడ్నీలు అమ్మిస్తున్న ముఠాలు ఇటీవల దేశంలో చాపకిందనీరులా విస్తరిస్తున్నాయి. ఎందరో అమాయకులు ముఖ్యంగా యువకులు బలైపోతున్నారు. తాజాగా వెలుగుచూసిన అంతర్జాతీయ కిడ్నీ రాకెట్ సూత్రధారి హైదరాబాద్‌కు చెందిన ఒక వైద్యుడుగా కేరళ పోలీసులు అనుమానిస్తున్నారు. కొచ్చి విమానాశ్రయంలో ఇటీవల పట్టుబడిన సబిత్ నాసిర్ ఇచ్చిన వాంగ్మూలం మేరకు ఎర్నాకుళం రూరల్ ఎస్‌పి వైభవ్ సక్సేనా ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం ఇటీవల హైదరాబాద్‌కు వచ్చి దర్యాప్తు చేశారు. ఈ కిడ్నీ వ్యాపారంలో ముగ్గురు పాలు పంచుకోగా అందులో హైదరాబాద్‌కు చెందిన ఒక వైద్యుడు ఉన్నట్లు దర్యాప్తులో వెలుగుచూసిందని చెప్తున్నారు. మొత్తం ఈ ముఠా ముప్పై,నలభై మంది యువకులను ఇరాన్ తరలించి కిడ్నీ మార్పిడి చేసినట్లు సమాచారం. అటు కర్ణాటక ఇటు తెలంగాణా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పేద యువకులను ఇరాన్‌కు తీసుకువెళ్లి అక్కడ వారి కిడ్నీలను అమ్ముతున్నారు. ముఖ్యంగా డబ్బు అవసరం ఉన్న పేద యువకులను గుర్తించి వారికి డబ్బు ఆశచూపి, వారికి కావాల్సిన పాస్‌పోర్టు, వీసాలు దళారులే సమకూర్చి ఇరాన్‌కు తరలిస్తున్నారు. ఎవరి కిడ్నీ ఏగ్రహీతకు సరిపోతుందో మెడికల్‌గా నిర్ధారించుకొన్న తరువాత ఈమార్పిడి కార్యక్రమం చేయిస్తున్నారు. ఆ తరువాత దాతను ఒక ప్రైవేట్ అపార్ట్‌మెంట్లో మూడువారాలు పైగా ఉంచి పూర్తిగా కోలుకొన్న తరువాత స్వస్థలాలకు పంపిస్తున్నారు. ఈ వ్యాపారంలో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయి. ఇప్పుడే కాదు గతంలో కూడా ఇలాంటి సంఘటనలు బయటపడ్డాయి. హైదరాబాద్‌కు చెందిన ఒక యువకుడు కొలంబోలో మృతిచెందడంతో ఈవ్యాపారం గూర్చి ఒక్కసారిగా అప్పట్లో గుప్పుమన్నది. పట్టభద్రుడైన ఆ యువకుడు ఉద్యోగ అన్వేషణలో విశాఖపట్నం వెళ్లుతున్నట్లు కుటుంబసభ్యులతో చెప్పి బయలుదేరి వెళ్లాడు. ఆ మరుసటి రోజే తాను కొలంబోలో ఉన్నట్లు తనతోపాటు మరికొందరు వ్యక్తులు కూడా ఉన్నట్లు సమాచారం అందించాడు. ఉద్యోగం కోసం కొలంబోకు వచ్చినట్లు మరో రెండుమూడు వారాల్లో హైదరాబాద్‌కు వస్తున్నట్లు సమాచారం ఇచ్చాడు. కానీ మరో రెండురోజుల తర్వాత కొలంబోలోని ఒక ఆస్పత్రి నుంచి ఆ యువకుడు మరణించినట్లు ఫోన్ రావడంతో కుటుంబమంతా దిగ్భ్రాంతికిగురైంది. ఏమీ చేయాలో పాలుపోని కుటుంబ సభ్యులు భారత హై కమిషన్‌ను ఆశ్రయించడంతో వారు సానుకూలంగా స్పందించి మృతదేహాన్ని తెప్పించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. అప్పటికే ఆ యువకుడు మరణించి రెండువారాలకు పైగా కావడంతో శవం వచ్చిన రోజే హడావుడిగా అంత్యక్రియలు పూర్తిచేశారు. అంత్యక్రియలు పూర్తయిన తర్వాత కుటుంబ సభ్యులకు అనుమానాలు వచ్చాయి. వైజాగ్ వెళ్లుతున్నట్లు చెప్పికొలంబోకు ఎందుకు వెళ్లినట్లు? ఎలా వెళ్లాడు? ఎవరు తీసుకువెళ్లారు? డబ్బు ఎక్కడిది? తదితర ప్రశ్నలు తలెత్తడంతో ఆ యువకుడికి సంబంధించిన ఈ మెయిల్స్ చెక్ చేయడంతో కిడ్నీలు కొనుగోలు చేసే ఏజెంట్లతో సంప్రదింపులు జరిపినట్లు వారి దృష్టికి వచ్చింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మొత్తం వ్యవహారం బయటకు వచ్చింది. విజయవాడ ప్రాంతంలో కూడా మరొక ముఠాను పోలీసులు పట్టుకున్నారు. రోగికి అవసరమైన కిడ్నీ ఇచ్చే దాతలను రోగికి దగ్గర బంధువులు అంటూ నకిలీ పత్రాలు సృష్టించి సంబంధిత అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి కిడ్నీలు అమ్మే ఇద్దరు వ్యక్తులను గతంలో పోలీసులు పట్టుకున్నారు. ఎందరో యువకులు దళారుల మాయలోపడి డబ్బుల ఆశలో ఈ వలలో చిక్కుకొంటున్నారు. మరోకపక్క కిడ్నీవ్యాధులు ప్రబలిపోతున్నాయి. మారిన ఆహార అలవాట్లతో కిడ్నీ వ్యాధులు తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా బాగా పెరిగిపోయాయి. కొన్ని సందర్భాల్లో కిడ్నీ మార్పిడికి ప్యాకేజీ కింద ముప్పైనుంచి నలభై లక్షలవరకు చెల్లించాల్సి వస్తున్నది. వ్యవసాయరంగంలో పెరుగుతున్న క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువులతోపాటు కల్తీకూడా ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్నది. దీనికితోడు వాతావరణ కాలుష్యం, జీవన విధానంలో మార్పులు కారణంగా మూత్రపిండాలు, కాలేయ వ్యాధులు విస్తరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా కోటి మందికిపైగా మూత్రపిండాలకు సంబంధించిన దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో కొట్టుమిట్లాడుతున్నట్లు వైద్యవర్గాల అంచనా. దాదాపు పదిలక్షల వరకు మూత్రపిండాలు మార్పిడి చికిత్స చేయాల్సిన అవసరం ఉందంటున్నారు. అవసరం మేరకు మూత్రపిండాలు ఇచ్చేదాతలు ముందుకు రావడం లేదు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే దాదాపు లక్షన్నర మందికిపైగా మూత్రపిండాలు పనిచేయక డయాల్సిస్‌తో జీవనం సాగిస్తున్నారు. వీరికి మార్పిడి చికిత్స ఒక్కటే పరిష్కారం. నిరుపేదలు అంతటి ఖర్చును పెట్టుకునే పరిస్థితుల్లో లేరు. మరోకపక్క ప్రభుత్వం నుండి ఈ విషయంలో పెద్దగా శ్రద్ధ కన్పించడం లేదు. ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ అయి కోమాలో ఉన్న వ్యక్తుల నుంచి అవయ వాలు సేకరించి 'జీవన్ ధార్' పథకం కింద ముందుగా నమోదు చేయించుకున్న వారికి సీనియార్టీ బట్టి మార్పిడి చికిత్స చేస్తున్నారు. అయితే దాత నుండి అవయవాలు వేరు చేసిన తర్వాత వీలైనంత త్వరగా రోగికి అమర్చాల్సి ఉంటుంది. హైదరాబాద్ వంటి నగరాల్లో తప్ప మిగిలిన ప్రాంతాల్లో ఈ మార్పిడి చికిత్స సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన డాక్టర్లు కానీ, పరికరాలు, మౌలికవసతులు లేవు. తెలంగాణలో, అటు ఆంధ్రప్రదేశ్‌లో డయాలసిస్ చేయించుకునే ఆర్థిక స్తోమత లేక మంచానికే పరిమితమై రోజురోజుకూ కృంగికృశించి అసువులు బాస్తున్న వేలాది కుటుంబాల వేదన వర్ణనాతీతంగా ఉంది. ముఖ్యంగా కిడ్నీ బాధితులు నరకయాతను అనుభవిస్తూ యమలోకానికి పయనం కడుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయక స్థితిలో ఉన్న కుటుంబ సభ్యులు పడుతున్న వేదన అంతాఇంతా కాదు. తెలంగాణలో గత ప్రభుత్వం ఈ డయాలసిస్ సెంటర్లు పెంచి పేదలకు ఉచితంగా చికిత్స అందించే ఏర్పాటు చేసింది. అది అవసరం మేరకు కిడ్నీ బాధితులందరికీ సరిపడే స్థాయిలో ,అందుబాటులో లేవనే చెప్పచ్చు. పాలకులు ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని అటు కిడ్నీల వ్యాపారానికి ఫుల్‌స్టాప్ పెట్టించడమే కాక ఇటు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకొని మార్పిడి చికిత్స సామాన్యులకు అందుబాటులోకి వచ్చేలా చేయాల్సిన అవసరం ఉంది. •

## ఒక్క మాట

# లౌకికవాద పార్టీలు లౌక్యం ప్రదర్శించాలి

తిరుమలశెట్టి సాంబశివరావు

తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో అధికార పక్షమైన బిజెపి మెజార్టీ తగ్గిపోవడానికి కారణం కేంద్ర ప్రభుత్వ విధానాలపై సామాన్య ప్రజానీకంలో పెరిగిపోతున్న అసంతృప్తి, తొలగిపోతున్న భ్రమలు. ఆర్థిక సంస్కరణల పిమ్మట పారిశ్రామిక, ఐటి, ఆటో,రియల్ ఎస్టేట్ వంటి రంగాల అనూహ్య వృద్ధితో దేశం అభివృద్ధి చెందినా, ఆ ఫలాలు సమాజం మొత్తానికి లభించకపోగా కార్పొరేట్ సంస్థలకే మేలు చేస్తుంది. సంస్కరణల మొదట దశలో నష్టమొస్తున్న ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తున్నామని చెప్పినప్రభుత్వాలు,నేడు లాభాలు వస్తున్న సంస్థలను, పరిశ్రమలను, ఉపాధి పేరుతో ప్రకృతి, ప్రజాసంపదలను చౌకగా తమకి నచ్చిన కార్పొరేట్ పెద్దలకు కట్టబెడుతూ ఉన్నాయి. మరోవైపు ద్రవ్యోల్బణం, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుంది. అయినా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ఇండియా కూటమి ఆశించిన స్థాయిలో సీట్లు రాకపోవడానికి కారణం కొంత లౌక్యం లోపించడం. కొన్ని చోట్ల ఆ పార్టీల్లో ఐక్యత లేకపోవడం కూడా. మరోవైపు బిజెపి దేశభక్తి నినాదంతో ఒకే దేశం, ఒకే ప్రజ అంటూఉమ్మడి పౌర చట్టం, త్రిపుల్ తలాక్, విద్యాలయాల్లో ఒకే యూనిఫాం వంటి విషయాల్లో అందరు సమానమే అని లౌక్యంగా ముందుకుపోతుంది. తాజాగా పౌరసత్వ సవరణ చట్టం విషయంలో కూడా పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి పొరుగుదేశాల్లో మత వివక్షతకు,దాడులకు గురి అవుతున్న హిందువుల రక్షణకు చట్టంతెచ్చామని ప్రభుత్వం చెబుతుంటే మతాలకతీతంగా పౌరసత్వం ఇవ్వాలనికాంగ్రెస్, వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అందరికీ పౌరసత్వం ఇస్తే అక్రమ వలసలు పెరుగుతాయని ప్రభుత్వం వాదిస్తుంది. ఈ క్రమంలో బిజెపి హిందువుల అనుకూలపార్టీగా, ఆ పార్టీలేమో హిందువుల వ్యతిరేక పార్టీలుగా కనిపిస్తూ వెనుకబడిపోతున్నాయి. ప్రజలు మాత్రం ఈ సమస్యలను తమకు సంబంధం లేనివిగా భావిస్తున్నారు. విద్యాపరంగా, ఆర్థికపరంగా అభివృద్ధి చెందే కొద్దీ మూఢనమ్మకాలు, ఛాందస భావాలు కూడా తగ్గిపోతున్నాయి. ఇప్పుడు కొన్ని గల్ఫ్‌దేశాల్లో ఇతర మతస్తులు ప్రార్థనాలయాలు నిర్మించుకునే మతసహనం కూడా వచ్చింది. అయితే నేటి కార్పొరేట్ అనుకూల విధానాలతో అక్రమ కుబేరులు, కుచేలుర సంఖ్య కూడా బాగానే పెరిగిపోతుంది. కనుక ఇప్పుడైనా ఆ పార్టీలు సామాన్య ప్రజలపై పడిన పన్నుల భారం తగ్గించి సామాజిక న్యాయం జరగాలని కోరుకుంటే కొందరు రాజకీయ నాయకులు సూచించినట్లు కొన్ని దేశాల్లో వలె మనదేశంలో కూడా కుబేరులపై వారసత్వ పన్ను,సంపద పన్నుల విధింపు కోసం డిమాండ్‌చేయాలి. పెరుగుతున్న ధరలు, అసంఘటిత రంగంలో ఉన్న నిరుద్యోగులు, రైతులు, గ్రామీణ ఉపాధి పథకాల కూలీల వంటి పేదల సమస్యలపైనా గట్టిగా గళమెత్తాలి. చివరిగా ఓటర్లు రాజకీయ పార్టీల మేనిఫెస్టోలు, వాటిలోని పథకాల వివరాలు చదివి ఓట్లు వేయరని నాయకులు గ్రహించాలి. ఎన్నికల సమయాన అధికారంలో ఉన్న ప్రభుత్వ పని తీరుతెన్నులు చూసి ఓట్లువేస్తారు. ఉదాహరణకు తాజాగా మన పొరుగున ఉన్న కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి జనాకర్షక పథకాలను ప్రవేశపెట్టినా, గత శాసనసభల ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతం కూడా రాకపోగా అధికార పార్టీ బలంతగ్గింది. అంటే అధికశాతం ఓటర్లు ఆ పథకాలను పట్టించుకోలేదు. కనుక రాష్ట్రంలో కూడా అధికార తెలుగుదేశం ప్రభుత్వం ఇప్పుడే అన్ని అంశాలపై హడావుడి నిర్ణయాలు తీసుకో కుండా పరిపాలన గాడిలో పెట్టే ప్రాధాన్యత గల అంశాలపై తక్షణ చర్యలు చేపట్టాలి. •

# కలుషితమవుతున్న మంచి నీటి వనరులు

మేకిరి దామోదర్

మొన్నటివరకు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి చేసి ఉడికించిన వేసవి కాలాన్ని తరిమేస్తూ చల్లటి చిరుజల్లులతో పలకరించే వానాకాలం ఉరుములు, మెరుపులతో వస్తుంటే ఎవరికి మాత్రం ఆనందంగా ఉండదు. అయితే మనకే కాదు. ఇది జబ్బులకూ ఆహ్లాదకరమైన కాలమే. కానీ ఈకాలంలో డెంగ్యూ, న్యుమోనియా, మలేరియా, వాంతులు, విరోచనాలు, కామెర్లు వంటి ఎన్నో జబ్బులు విజృంభిస్తుంటాయి. చాలా వరకు ఇవి మామూలుగా తగ్గిపోయే సీజనల్ వ్యాధులే. అయినా కొందరికి ప్రమాదకరంగానూ మారొచ్చు. మధుమేహం, అధిక రక్తపోటు వంటి జబ్బులతో బాధపడేవారికి, వృద్ధులకు, పిల్లలకు, గర్భిణులకు కొన్నిసార్లు ప్రాణాంతకంగా పరిణమించవచ్చు. కాబట్టి వానాకాలంలో దోమల విజృంభణ, బెడద నుంచి బయటపడటానికి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత చాలా అవసరం. కనీస జాగ్రత్తలు తప్పనిసరి అవసరం. వ్యాధుల బారిన పడుతుంటారు జనం. వయసుతో నిమిత్తం లేకుండా పిల్లల దగ్గర నుంచి వృద్ధుల వరకు ఎంతో మంది ఆస్పత్రుల్లో చేరటం చూస్తుంటాం. ఈ కాలంలో వాతావరణం మారటమే కాదు కలుషితమయ్యే నీరు, ముసురుకొచ్చే దోమల దండుతో వచ్చే జబ్బులు చాలాఎక్కువ. అంతేనా అప్పటికే ఉన్నకొన్ని జబ్బులు తీవ్రం కావచ్చు. ఎందుకంటే వర్షాకాలంలో వాతావరణం మారటం శ్వాసకోశ వ్యవస్థ మీద తీవ్ర ప్రభావం చూపుతుంది. శ్వాసమార్గాలు సంకోచించడం వల్ల అలర్జీలు, ఆస్తమా, సైనసైటిస్, సిఓపీడీ వంటి సమస్యలు ఉధృతం అవుతాయి. అలాంటి సమస్యలతో బాధపడేవారు ముందే డాక్టర్‌ను సంప్రదించి మందులు మోతాదులను సరిచేసుకోవాలి. ఈ ఇన్ఫెక్షన్లను నిర్లక్ష్యం చేస్తే సరైన చికిత్స తీసుకోకపోతే తీవ్రమయ్యే ప్రమాదం ఉందని గమనించాలి. కాబట్టి ఈ వానాకాలంలో అకాల వర్షాలతో బయటికి వెళ్లి తడిసి రావడం మూలంగా రోజుల తరబడి విరామం లేకుండా వర్షాలు కురుస్తుండడంతో వరద నీటి ద్వారా నీటి వనరులు కలుషితమవుతాయి. డ్రైనేజీ వ్యవస్థ స్తంభించడంతో మురుగు నీటిలో దోమలు పెరుగుతాయి. తాగునీరు కలుషితమవుతుంది. వర్షాకాలం ప్రవేశిస్తున్న తరుణంలో ఇలాంటి పరిణామాలు పరిపాటే. అయినా ప్రభుత్వాలు, స్థానిక, పురపాలక, నగర, నగరపాలక సంస్థలు డ్రైనేజీ వ్యవస్థల్లో పూడికతీతలు లేకుండా చేస్తూ, వర్షపు నీటి వరద సాఫీగా వెళ్లేలా చూడవలసిన అవసరం ఉంది. తాగునీరు కలుషితం కాకుండా చూడవలసిన బాధ్యత ఆయా సంస్థలపై ఉంది. ముఖ్యంగా ప్రభుత్వాలు, వైద్య ఆరోగ్య, పారిశుధ్య శాఖలు దోమల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాల్సి ఉంది. అలాగే మరోవైపు ఏజెన్సీప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖలను అప్రమత్తపర్చాల్సి ఉంది. ఎందుకంటే ఆ కలుషితమైన నీరు తాగడం, దోమల విజృంభించిన వాతావరణ పరిస్థితుల మూలంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఒక్కోసారి గూడాలకు గూడా




లే డెంగ్యూ ఫీవర్, గ్రామాలకు గ్రామాలే వ్యాధులతో మంచం పట్టిన రోజులు చాలాఉన్నాయి. ఇవి జిల్లా కేంద్రాలకు దూరంగా ఉండటంతో నాణ్యమైన వైద్యసేవలు సత్వరమే అందించడం కష్టం. ముందస్తు జాగ్రత్త చర్యలే తక్షణ రక్షణ. గత అనుభవాల దృష్ట్యా చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేదని గమనించండి. ప్రపంచవ్యాప్తంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు 85 దేశాలను పీడిస్తూ ఉన్నాయి. యేటా 70కోట్ల మంది వీటి బారినపడుతున్నారు. అందులో 7.25లక్షల మంది చనిపోతున్నారు. భారత దేశంలో దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, జికా వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. మనదేశంలో యేటా నాలుగు కోట్ల మంది దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల బారినపడుతున్నారు. రూ. 4లక్షల మంది ప్రాణాలు కోల్పోతూ ఉన్నారని అంచనా. ఇది వానాకాలం కావడంతో వర్షాలు మొదలు కాగానే దోమల తాకిడి పెరుగుతుంది. వీటి బెడదను వదిలించేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తుంటాయి. ఈ క్రమంలో భారత్‌కు చెందిన ఒక అంకుర సంస్థ వినూత్న ఆలోచనలతో ముందుకు వచ్చింది. నీటిలో దాగున్న దోమల లార్వాలను పసిగట్టేందుకు అధునాతన గూఢచర్య, నిఘా ఉపగ్రహ పరిజ్ఞానాన్ని ఉపయోగించింది. ఈ జీవులకు చౌకలో సమర్థంగా చెక్కుపెట్టడానికి ఇది ఉపయోగపడుతుందని, నిఘా ఉపగ్రహ పరిజ్ఞానంతో దోమలను లార్వా దశలోనే గుర్తించి మట్టుపెట్టడానికి ఇది ఉపయోగపడుతుందని చెపుతున్నారు. ఎక్కడెక్కడ నిలిచి ఉంటే నీటిలో దోమలు గుడ్లు పెట్టి వాటి సంతతని పెంచి మానవుల్లోకి అనేక వ్యాధులను వ్యాప్తిచేస్తాయో, ఆప్రదేశాలను, కాలువలు, చెరువులు,ట్యాంక్‌లు, మురుగునీటి ప్రాంతాలను గుర్తించి కీటక నాశనాలను ప్రయోగిస్తే లార్వా దశలోనే దోమల వ్యాప్తి అరికట్టవచ్చు అంటున్నారు. తద్వారా మలేరియా, డెంగ్యూ మరణాలను తగ్గించుకోవచ్చు. దీనివల్ల బోలెడు ప్రయోజనాలు ఉన్నాయి. మరోవైపు ప్రస్తుతం దోమల నివారణకు మందులను విచక్షణారహితంగా ఎక్కడపడితే అక్కడ పిచికారి చేస్తున్నారు. ఫలితంగా సంబంధిత నీటి వనరులు విషతుల్యమవుతున్నాయి. అందులోని జలచరాలు, పర్యావరణ వ్యవస్థలకు ఈ విధానం హానికరంగా మారింది. ఈ పోకడలకు చెక్ పెట్టడానికి తాజా పరిశోధన తోడ్పడుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ప్రభుత్వాలు ఇలా అధునాతనంగా కనిపెట్టిన అంకుర సంస్థల పరిశోధనా విధానాలను సద్వినియోగపరచుకొని నిఘా ఉపగ్రహ పరిజ్ఞానంతో దోమలను వేటాడుతూ లార్వా దశలోనే మట్టుపెట్టగలిగితే మనం అనేక జబ్బులకు కారణమైన దోమలను నిర్మూలించుకొని సీజనల్ జబ్బులు, తీవ్రమైన జబ్బులకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోగలం. ఇది ఈ రాత్రికి రాత్రే జరిగే పనికాకపోయినప్పటికీ వర్షాకాలం ముంచుకొస్తున్నవేళ తగు జాగ్రత్తలతో అటు వైద్య ఆరోగ్య, పారిశుధ్య శాఖలను ఇటు ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, పట్టణ, నగర మహానగర, పంచాయతీలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి మురుగు నీరు నిల్వలేని, దోమల జాడే లేని సమాజాన్ని ఏర్పరచుటకు చిత్తశుద్ధితో వ్యక్తి కుటుంబం, సమాజం చైతన్యవంతులైన అవగాహనతో వ్యవహరిస్తేనే సీజనల్ వ్యాధులకు దూరం ఉండే అవకాశం మెండుగా ఉంది. ఆ వైపుగా సమాజం, పాలకులు ఉమ్మడిగా ప్రయత్నించాల్సి ఉంది. •

# ట్రంప్ దూకుడు.. బైడెన్ తడబాటు..



ఆసక్తికరంగా అధ్యక్ష అభ్యర్థుల చర్చ



**వాషింగ్టన్, జూన్ 28:** అధ్యక్షుడు జో బైడెన్, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌లు ప్రత్యక్ష చర్చ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. 2020 అధ్యక్ష ఎన్నికల గందరగోళం తర్వాత వీరిద్దరూ తొలిసారి ముఖాముఖి తలపడ్డారు. అట్లాంటాలోని సిఎన్ఎన్ ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. చర్చలో బైడెన్, ట్రంప్ ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించుకున్నారు. ఒకానొక దశలో సంయమనం కోల్పోయిన నేతలు వ్యక్తిగత విమర్శలకు దిగారు. మాజీ అధ్యక్షుడు దూకుడు ప్రదర్శించగా బైడెన్ కొన్ని చోట్ల తడబడినట్లు కనిపించారు. బైడెన్‌ను ట్రంప్ ఫెయిల్యూర్‌గా అభివర్ణించారు. ఇందుకు ప్రతిగా ట్రంప్‌ను బైడెన్ దోషి అంటూ ఆరోపణలు గుప్పించారు. చర్చలో నిర్వాహకులు తప్ప మరెవరూ లేకపోవడం గమనార్హం. పైగా ఈసారి ఒకరు మాట్లాడుతుండగా మరొకరి మైక్‌లను కట్ చేశారు. చర్చలో ట్రంప్ పైచేయి సాధించినట్లు సిఎన్ఎన్ పోల్‌లో మెజారిటీ వీక్షకులు అభిప్రాయపడ్డారు. ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ సైతం బైడెన్ చర్చను నెమ్మదిగా ప్రారంభించినట్లు తెలిపారు. కానీ చివరకు హుందాగా, దీటుగా ముగించారని పేర్కొన్నారు. మొత్తం చర్చలో ట్రంప్ 23 నిమిషాల ఆరు సెకన్లు మాట్లాడగా బైడెన్ 18 నిమిషాల 26 సెకన్లు తీసుకున్నారు. ట్రంప్ హయాంలో అనుసరించిన ఆర్థిక విధానాలపై బైడెన్ విమర్శలు గుప్పించారు. సంపన్నులకు అనుకూలంగా ఉన్నారన్నారు. ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. ఉద్యోగ కల్పన పూర్తిగా క్షీణించిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టాల్సిన బాధ్యతను ప్రజలు తనపై ఉంచారన్నారు. అందుకు బదులిస్తూ బైడెన్ హయాంలో అక్రమల వలసదారులకు మాత్రమే ఉద్యోగాలు లభించాయని, ద్రవ్యోల్బణం చుక్కలు చూపిస్తోందన్నారు. అఫ్ఘానిస్తాన్ నుంచి అమెరికా బలగాల ఉపసంహరణ ఘోరంగా సాగినట్లు ట్రంప్ విమర్శించారు. తన హయాంలో చాలా గౌరవప్రదంగా సైనికులు బయటకు వచ్చేలా ఏర్పాట్లు చేశామన్నారు. దీనిపై బైడెన్ స్పందిస్తూ ట్రంప్ హయాంలో తాలిబన్లు అఫ్ఘాన్ సామాన్య పౌరులను చంపుతూనే ఉన్నారన్నారు. దీనిపై అమెరికా అధ్యక్షుడు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు ఈ సందర్భంగా ఇరాక్‌లో పనిచేసి మరణించిన తన కుమారుడు బ్యూబైడెన్‌ను గుర్తుచేసుకున్నారు. ఇరువురు నేతల మధ్య సాగిన ముఖాముఖి చర్చలో వలస విధానం మరో కీలక అంశంగా మారింది. అమెరికా విధానాలపై ట్రంప్ కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని బైడెన్ తెలిపారు. ట్రంప్ మాట్లాడుతూ దేశ దక్షిణ సరిహద్దులను భద్రంగా ఉంచడంలో బైడెన్ విఫలమయ్యారన్నారు. ఈసారి ఎన్నికల్లో గర్భవిచ్చిత్తి అంశం కీలకంగా మారింది. తాజా డిబెట్‌లోనూ ఈ విషయం ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. గర్భవిచ్ఛిత్తి అనేది మహిళ, వైద్యులు తేల్చాల్సిన అంశమని రాజకీయ నాయకులు కాదని బైడెన్ వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్‌కు తమ మద్దతు కొనసాగుతుందని బైడెన్ పునరుద్ఘాటించారు. ఇజ్రాయెల్‌తో సత్సంబంధాలు కొనసాగిస్తూనే దీనికి ఒక ముగింపు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ట్రంప్ సైతం ఈ విషయంలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలిచారు. అయితే బైడెన్ వైఖరిలో మార్పు వచ్చిందని, ఓ పాలస్తీనా వాసిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వీటితో పాటు కొవిడ్ 19, సామాజిక భద్రత, మెడికేర్, పన్నులు, ట్రంప్‌పై కేసులు, 2020 క్యాపిటల్ దాడులు, మాజీ సైనికుల భద్రత, నాటో వంటి అంశాలు సైతం చర్చకు వచ్చాయి.



వర్షం కుండపోత కారణంగా శుక్రవారం రాజధాని ఢిల్లీలో భారీగా ట్రాఫిక్ జామ్ దృశ్యం

# 'నీట్'పై దద్దరిల్లిన ఉభయసభలు

### రాజ్యసభ వెల్‌లోకి దూసుకు వెళ్లిన విపక్షనేత ఖర్గే

### ఆయన వెంట నడిచిన విపక్ష సభ్యులు

### పార్లమెంటరీ సంప్రదాయం కాదన్న జగదీప్ ధన్‌ఖడ్





**న్యూఢిల్లీ,జూన్ 28:** నీటిపేపర్ లీకేజిపై రాజ్యసభలో ప్రభుత్వానికి విపక్షానికి మధ్య మాటల యుద్ధమే జరిగింది. రాజ్యసభలో విపక్షనేత మల్లిఖార్జున్‌ఖర్గే సభలో వెల్‌లోనికి దూసుకువెళ్లి మరీ విమర్శలుచేసారు. నీట్‌లీకేజిపై వెంటనే చర్చ జరగాలని విపక్షం పట్టుబట్టడంతో అటు ఛైర్మన్‌జగ్‌దీప్ ధంకర్; ఇటు ఖర్గేమధ్య మాటల యుద్ధమే జరిగింది. రాజ్యసభలో గతంలో ఏ ప్రతిపక్ష నాయకుడు చేయనివిధంగా ఖర్గేచేసారని ధంకడ్ విమర్శిస్తే పదినిమిషాలపాటు పదేపదే కోరినా ఛైర్మన్ పట్టించుకోపోవడంతోనే తాను అలాచేయాల్సి వచ్చిందని, పైగా ప్రతిపక్షాలపై సభా ఛైర్మన్ సవతిప్రేమ చూపిస్తున్నారని అన్నారు. పార్లమెంటు చరిత్రనే మార్చివేస్తున్నారని ఆరోపించారు. నీటి యుజి లీకులవల్ల 24 లక్షలమంది విద్యార్థులపై ప్రభావంచూపించిందని చెపుతూ ఖర్గేవెల్‌లోకి దూసుకుపోయారు. ఆయనవెంటే ఇతర విపక్ష నాయకులు కూడా వెళ్లినిరసన తెలిపారు. ఛైర్మన్‌స్థానంలో ఉన్న ఉపరాష్ట్రపతి ధన్‌కడ్ స్పందిస్తూ పార్లమెంటరీ సాంప్రదాయాలు రోజురోజుకూ క్షీణిస్తున్నాయని, ప్రతిపక్ష నేత వెల్లోకి దూసుకువస్తారని, డిప్యూటీ నాయకుడు కూడా రాజ్యసభ వెల్‌లోకి అకారణంగా దూసుకువస్తారని ధన్‌కడ్ హిందీలో ఎద్దేవా చేస్తూ వ్యాఖ్యలు చేసారు. తదనంతరం రాజ్యసభను రెండు గంటలవరకూ వాయిదావేసారు. ఈ పరిస్థితికి ఛైర్మన్ మాత్రమే బాధ్యులని తనను అవమానించడమే పనిగా పెట్టుకున్నారని ఖర్గే పార్లమెంటు బయట విమర్శించారు. తాను పూర్తిగా పార్లమెంటరీ నిబంధనలు పాటించానని, పది నిమిషాలపాటు తన చేయిని పైకిలేపి మాట్లాడేందుకు అనుమతించాలని కోరినట్లు చెప్పారు. అయితే ఛైర్మన్ కనీసం తనవైపు కూడా చూడలేదని, అందువల్లనే ఆయన చూసేటట్లు తాను వెల్‌లోకి దూసుకువెళ్లానన్నారు. తనవైపు కనీసం చూడకుండా అవమానించడంవల్లనే తాను నిరసనతెలుపుతూ వెల్‌లోకి వెళ్లాల్సి వచ్చిందని ఖర్గే చెప్పారు. అయినా ఛైర్మన్ ప్రతిపక్షం అంటేనే సవతిప్రేమ కనబరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేసారు. సీనియర్ నాయకుడు జైరామ్‌రమేష్ కూడా సోషల్‌మీడియాలో ధన్‌కడ్‌పైవిమర్శలు సంధించారు. మొట్టమొదటిసారి ఒక రాజ్యసభ విపక్షనేత వెల్‌లోకి వెళ్లాల్సి వచ్చిందని అన్నారు. రాజ్యసభతోపాటు లోక్‌సభలోను నీట్ లీకేజిలపై సభ్యులు నిరసనలు ప్రకటించారు. సభ మొత్తం విపక్షాల నినాదాలతో దద్దరిల్లింది. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ కూడా ప్రభుత్వం నీట్‌పై చర్చించేందుకు పరారవుతోందని, దేశంలో నీట్ ఉపద్రవంపై తక్షణమే చర్చించాల్సి ఉంటే ప్రభుత్వం పరారవుతోందన్నారు. నీట్‌ప్రవేశం కోసం విద్యార్థులు లక్షలకొద్దీ వెచ్చించి చదివారని లీకేజితో వారి భవిష్యత్తుమొత్తం నాశనం అయిందని మండిపడ్డారు. ముందురోజు విపక్ష సమావేశంలో కూడా చర్చించామని, ఒకరోజు మొత్తం నీట్‌పై చర్చించాలని డిమాండ్ చేసేందుకు నిర్ణయించామన్నారు. శాంతియుతంగా చర్చలు జరిపేందుకు విపక్షం సిద్ధమేనని, అయితే అందుకు ప్రభుత్వం కలిసి రావడంలేదన్నారు. పార్లమెంటులో మాట్లాడేందుకు ప్రయత్నిస్తే తనను అనుమతించలేదని రాహుల్ అన్నారు. రెండుకోట్లమంది విద్యార్థులు ఈపరీక్షవల్ల నిరాశకు గురయ్యారన్నారు. ఏడు సంవత్సరాల్లో 70సార్లు పేపర్ లీకేజి సంఘటనలున్నాయని ఇందులో భారీ ఎత్తున అవినీతి దాగుందని రాహుల్ ఆగ్రహం వ్యక్తంచేసారు. విద్యార్థులు ఈ సమస్యపై సత్వర పరిష్కారం కోరుతున్నారని అందువల్లనే చర్చకు పట్టుబడుతున్నట్లు రాహుల్ అన్నారు. నీట్‌పై చర్చ జరగడం ప్రధానికి సుతరాము ఇష్టంలేది విపక్షానికి ప్రభుత్వంతో యుద్ధంచేయాలన్నది కోరిక కాదని, తమ అభిప్రాయాలను సభముందుంచుతుందని అన్నారు. విద్యామంత్రిధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ ప్రభుత్వం చర్చకు సిద్ధమేనని అది ఇప్పటికే స్పష్టంచేసామన్నారు. ఎవ్వరిప్రమేయం ఉందని తేలినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రపతి తన ప్రసంగంలో కూడా స్పష్టంగా చెప్పారని, ఈ అంశంపై కఠిన చర్యలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇక ఇందులో సందిగ్ధం ఎక్కడ ఉందని సిబిఐ ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించి అరెస్టులు చేస్తోందని, ఎవ్వరినీ ఉపేక్షించబోమని మంత్రి బదులిచ్చారు.



## భారత్ విదేశాంగ కార్యదర్శిగా విక్రమ్ మిస్రీ

## 15న బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, జూన్28:** ప్రస్తుతం భారత జాతీయ డిప్యూటీ భద్రతా సలహాదారుగా ఉన్న విక్రమ్ మిస్రిని భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం భారత విదేశాంగ కార్యదర్శిగా పనిచేస్తున్న వినయ్ క్వాట్రా పదవీ కాలం 2024 ఏప్రిల్ 30తో ముగిసింది. ఆయన పదవీ కాలాన్ని ఏప్రిల్ 30 నుంచి జులై 14వరకు పొడిగిస్తూ కేంద్రం2024 మార్చి 12 ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు ఆయన జులై 14 వరకు విదేశాంగ కార్యదర్శిగా కొనసాగనున్నారు. ఆ తర్వాత జులై 15న మిస్రీ ఆయన నుంచి బాధ్యతలు తీసుకోనున్నారు.

## పరీక్షల విధానంలో సంస్కరణలు.. సలహాల కోసం వెబ్‌సైట్ ప్రారంభం!

**న్యూఢిల్లీ, జూన్ 28:** నీట్ యూజీ, యూజీసీ నెట్ పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీకేజీలపై దేశవ్యాప్తంగా తీవ్ర సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయికమిటీ కమిటీ కసరత్తు ప్రారంభించింది. ఇందుకోసం విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి సలహాలను కోరింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "ఇన్నోవేట్‌ఇండియా డాట్ మైజీ వోవి డాట్ ఇన్/ఎగ్జామినేషన్ రిఫామ్స్‌ఎన్టీయే" వెబ్‌సైట్ ద్వారా తమ అభిప్రాయాలు,సూచనలు తెలియజేయవచ్చని తెలిపింది. 7జులై 2024 వరకు ఇది అందుబాటులో ఉంటుందని కేంద్రప్రభుత్వం ప్రకటించింది. పరీక్షల నిర్వహణలో సంస్కరణకోసం జూన్ 22న కేంద్ర ప్రభుత్వం ఓ ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుచేసింది. దీనికి ఇస్రోమాజీ చీఫ్ కె.రాధాకృష్ణన్ నేతృత్వం వహిస్తుండగా ఢిల్లీ ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ డా.రణ్‌దీప్ గులేరియా, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.జె.రావు, ఐఐటీ మద్రాస్ కె. రామమూర్తి, కర్మయోగి భారత్ సహ వ్యవస్థాపకుడు పంకజ్ బన్సాల్, ఐఐటీ ఢిల్లీ డీన్ ప్రొఫెసర్ ఆదిత్య మిత్తల్, కేంద్ర విద్యాశాఖ జాయింట్ సెక్రటరీ గోవింద్ జైస్వాల్ సభ్యులుగా ఉన్నారు.



## దక్షిణ కొరియా నుంచి దిగుమతి..ఉత్తర కొరియాకు బహుమతి!



**న్యూఢిల్లీ, జూన్ 28:** ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉత్తర కొరియా అధినేత కిమ్‌జోంగ్ ఉన్ చిరునవ్వులు చిందిస్తూ ఒకే కారులో హుషారుగా షికారు చేసిన సంగతి తెలిసిందే. ఆ కారును కిమ్‌కు పుతిన్ గిఫ్ట్‌గా ఇచ్చిన విషయం తెలిసిందే. దానిపేరు ఆరుస్ లిమోసిన్. పుతిన్ కాన్వాయ్‌లో అది కీలకం. దీనిలో ఉపయోగించే విడిభాగాల కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి, దక్షిణ కొరియా నుంచి దిగుమతి చేసుకోవడం గమనార్హం. కస్టమ్ రికార్డులను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా ఓ కథనాన్ని వెల్లడించింది. ఆరుస్ కార్లు, మోటార్ సైకిళ్ల విడిభాగాల కోసం 2018 నుంచి 2023 మధ్య రష్యా 34 మిలియన్ డాలర్లను వెచ్చించింది. కారు బాడీ పార్ట్స్, సెన్సార్లు, కంట్రోలర్లు, స్విచ్‌లు, వెల్డింగ్ పరికరాలతో సహా ఇతర భాగాలను దక్షిణ కొరియా నుంచి దిగుమతి చేసుకున్నందుకు 15.5 మిలియన్ డాలర్లను కేటాయించింది. మిగిలిన వాటిని చైనా, భారత్, తుర్కియే, ఇటలీ, ఐరోపా యూనియన్ నుంచి తెప్పించుకుంది. ఉక్రెయిన్‌పై రష్యా పూర్తిస్థాయి సైనిక చర్య చేపట్టిన తర్వాత కూడా ఈ దిగుమతులు కొనసాగాయి. అయితే కిమ్‌కు బహుమతిగా ఇచ్చిన కారులో ఏ విడిభాగాలను వాడారో స్పష్టత లేదు. ఈ ఆరుస్ కార్లు రష్యా ప్రభుత్వ ఆధ్వర్యంలోని పరిశోధక సంస్థ ఎన్ఎఎమ్ఐ, కార్ల తయారీ సంస్థ సోలర్స్ భాగస్వామ్యంలో తయారవుతున్నాయి. ఆరుస్ కారు రెట్రోస్టైల్‌లో తయారుచేసిన సోవియట్ కాలం నాటి జిల్ లిమోసిన్. మరోవైపు కిమ్‌కు కార్లపై విపరీతమైన వ్యామోహం ఉన్న విషయం తెలిసిందే. ఆయనకు పుతిన్ రెండు ఆరుస్ లియోసిన్‌కార్లను బహూకరించిన సంగతి తెలసిందే. ఒకటి రష్యాలో కిమ్ పర్యటించిన సమయంలో ఇవ్వగా, తాజాగా పుతిన్ ఉత్తర కొరియాలో పర్యటించిన సమయంలో మరొకటి గిఫ్ట్‌గా ఇచ్చారు. ఇదిలా ఉంటే ఉభయ కొరియా దేశాల మధ్య నిత్యం పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేంత ఉద్రిక్తతలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా కథనం ఆసక్తిగా మారింది.

## పనితీరు లేకుంటే ఇంటికే... కేంద్ర డిఒపిటి మంత్రిత్వశాఖ సర్క్యులర్లు



**న్యూఢిల్లీ, జూన్ 28:** మంత్రిత్వశాఖల్లో సిబ్బంది, అధికారుల పనితీరును తరచూ సమీక్ష చేసుకోవాలని, పనితీరు సక్రమంగా లేని ఉద్యోగులు అధికారులను సర్వీసునుంచి ముందుగానే రిటైర్‌మెంట్ ఇచ్చేయడం శ్రేయస్కరమనికేంద్ర వ్యక్తిత్వశిక్షణాశాఖ అన్ని శాఖలకు సర్క్యులర్లు జారీచేసింది. డిఒపిటి జారీచేసిన సర్క్యులర్‌లో అనిన ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, స్వయంప్రతిపత్తిఉన్న సంస్థలు, చట్టబద్ధమైన ప్రభుత్వపరమైన సంస్థలు అన్నింటిలోనూ పాలనాపరంగా క్రమశిక్షణ మెరుగుపడాలని సూచించింది. అంతేకాకుండా క్రమానుగతంగా ఉద్యోగులు పనితీరును సమీక్షించాలని కోరారు. అలాగే వారి పనితీరుపై ప్రగతినివేదికలు కూడా అందచేయాలని కోరారు. వారిని సర్వీసుల్లో కొనసాగించాలా లేక సర్వీసునుంచి ముందస్తుగానే రిటైర్‌మెంట్ తీసుకోవాలని కోరాలా అన్నది నిర్ణయించాలని, ప్రజాప్రయోజనాల పరంగానే ఈ చర్యలు తీసుకోవడం తప్పనిసరి అని గమనించాలని డిఒపిటి కోరింది. ఇందుకు సంబంధించి పాలనాపరమైన మంత్రిత్వశాఖలు, విభాగాలు మార్గదర్శకాలను కట్టుబడి పనిచేయాలని ఇందుకు సంబంధించి సమీక్షల అనంతరం డిఒపిటికి ఒక నివేదిక అందచేయాలని కోరారు. కొన్ని మంత్రిత్వశాఖలు, విభాగాలుప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలను పట్టించుకోవడంలేదని, దీనివల్ల వారి పనితీరును అంచనావేసేందుకు కొంత సమస్యలు ఎదురవుతున్నట్లు డిఒపిటి చెప్పింది. ప్రాథమిక నిబంధనలు ఎఫ్ఆర్-56(కె)(ఊ) నిబంధన 48కేంద్ర పౌరసేవలు లేదా సిసిఎస్ పింఛన్ నిబంధనలు ప్రస్తుతం సవరించిన 42 సిసిఎస్ పింఛన్ నిబంధనలు 2021 ప్రకారం వీరి విధినిర్వహణను సమీక్షించాల్సి ఉంటుందన్నారు. వీటి ఆధారంగానే ఒక ఉద్యోగి పనివిధానానిన సమీక్షించి కొనసాగించడమా లేక రిటైర్‌మెంట్‌కు సిఫారసుచేయడమా అన్నది నిర్ధారణ చేయాల్సి ఉంటుందని డిఒపిటి వివరించింది. ఇందుకు సంబంధించి అన్ని మంత్రిత్వశాఖలు, విభాగాలు కూడా తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రాథమిక నిబంధనలు, పింఛన్‌న ఇబంధన లప్రకారమే వారి పనితీరును అంచనావేసి నివేదికలివ్వాలని వాటిని రివ్యూకమిటీ సమీక్షించి తగిన చర్యలు సిఫారసుచేస్తుందని డిఒపిటి ఈనెల 27వ తేదీ అన్ని శాఖలకు సర్క్యులర్లు పంపించింది. డిఒపిటి ఉత్తర్వుల్లో నిర్దేశించిన కాలమానం కూడా విధిగా పాటించాలని ప్రభుత్వ ఉద్యోగులు పనితీరు పరిశీలించేందుకు డిఒపిటి గడువును కూడా పరిగణనలోనికి తీసుకోవాలని సూచించింది. సిసిఎస్ నిబంధనలు కేవలం పాలనా యంత్రాంగాన్ని మరింత కట్టుదిట్టం చేయడానికేనని, బాధ్యతాయుతమైని సమర్థవంతమైన పాలనా యంత్రాంగాన్ని అన్నిస్థాయిల్లో ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమని సామర్థ్యం, పొదుపు పనుల్లో వేగవతం, ప్రభుత్వ ఫైళ్లను సత్వరమే డిస్పోజ్‌చేయడంవంటివికీలకంగా భావిస్తామని డిఒపిటి స్పష్టంచేసింది.

## మాల్దీవులు అధ్యక్షుడిపై చేతబడి!

**మాలె; జూన్ 28:** మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుపై చేతబడి (బ్లాక్ మ్యాజిక్) చేశారన్న ఆరోపణలతో ఇద్దరు మంత్రులను పోలీసులు అరెస్టు చేసినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. పర్యావరణ శాఖలో సహాయమంత్రిగా విధులు నిర్వహిస్తున్న షమ్నాజ్ సలీం, ఈమె మాజీ భర్త అయిన అధ్యక్షుడి కార్యాలయం మంత్రి ఆదం రమీజ్‌లతో పాటు మరో ఇద్దరిని ఈ ఆరోపణ కింద అరెస్టు చేసినట్లుగా పోలీసులు వెల్లడించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. అయితే, పోలీసులు ఈ అరెస్టులపై బహిరంగంగా పెదవి విప్పడం లేదు. 'షమ్నాజ్ పాటు ఇద్దరిని అరెస్టు చేయగా, ఈ ముగ్గురికీ ఏడు రోజుల కస్టడీ రిమాండ్ విధించారు. పర్యావరణ శాఖ మంత్రి పదవి నుంచి తొలగించారు. అలాగే రమీజ్‌ను మంత్రి పదవి నుంచి తప్పించారు' అని ఓ న్యూస్ పోర్టల్ వివరించింది. గతంలో ముయిజ్జు మాలె సిటీ మేయర్‌గా విధులు నిర్వహించినపుడు సైతం షమ్నాజ్, రమీజ్ కౌన్సిలర్లుగా ఆయనతో కలిసి పని చేశారు. తాజా పరిణామాలపై మాల్దీవులు ప్రభుత్వం కానీ అధ్యక్షుడి కార్యాలయం కానీ అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు.



## డిఆర్‌డిఒ మరో ఘనత.. అభ్యాస్ ట్రయల్స్ విజయవంతం



**న్యూఢిల్లీ, జూన్ 28:** డిఫెన్స్ రీసెర్స్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ మెరుగైన బూస్టర్ కాన్ఫిగరేషన్‌తో హై-స్పీడ్స్ ఎక్స్‌పెండబుల్ ఏరియల్ టార్గెట్ (హెచ్ఇఎటి) 'అభ్యాస్' డెవలంమెంటల్ ట్రయల్స్‌ను శుక్రవారం విజయ వంతంగా పూర్తి చేసింది. ఒడిశా రాష్ట్రం చాందీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటీఆర్)లో ఈ ట్రయల్స్ జరిగాయి. తాజా ట్రయల్స్‌తో అభ్యాస్ మొత్తంగా 10 డెవలప్ మెంటల్ ట్రయల్స్‌ను విజయవంతంగా నిర్వ హించినట్టయింది. పరీక్షల్లో, ఈ విమానం సర్వైలైన్స్ టెలిమెట్రీ, రాడార్, ఎలక్ట్రో-ఆప్టికల్ ట్రాకింగ్ సిస్టమ్‌తో సహా వివిధ ట్రాకింగ్ సెన్సార్లను పరిశీలించారు. ఇది అందుబాటులోకి వస్తే భారత సాయుధ దళాల అవసరాలను తీరుస్తుంది.

**అభ్యాస్ ప్రత్యేకతలు..** ఎయిర్ వెహికల్‌ను ట్విన్ అండర్-స్లంగ్ బూస్టర్‌ల నుంచి ప్రారంభించారు. వాటి బూస్టర్‌లు సబ్‌సోనిక్ వేగంతో ప్రయాణించడంలో సహాయపడ్డాయి. ఈ ప్రక్రియ సెకనుకు 180 మీటర్ల వేగంతో జరుగుతుంది. అంటే ఒక సెకనులో అంత దూరాన్ని కవర్ చేస్తుందన్నమాట. దీన్ని ల్యాప్‌టాప్‌తో నియంత్రిస్తారు. ఇది గరిష్ఠంగా 5 కిలోమీటర్ల ఎత్తు వరకు ఎగరగలదు. కాబట్టి క్షిపణులను పరీక్షించవచ్చు. ఇది యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ వార్‌ఫేర్ ప్రాక్టీస్, సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణులు, జామర్ ప్లాట్‌ఫారమ్, డికాయ్, పోస్ట్ లాంచ్ రికవరీ మోడ్ వంటి మిషన్‌లలో ఉపయోగపడుతుంది. అభ్యాస్‌ను బెంగళూరుకు చెందిన ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్ మెంట్, ప్రొడక్షన్ ఏజెన్సీలు, హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, లార్సెన్ అండ్ టర్బోసంస్థలు అభివృద్ధి చేశాయి. ఎగురుతున్న సమయంలో డేటాను కూడా రికార్డ్ చేసే ఫీచర్ అందులో ఉంది. బూస్టర్‌ను అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లాబొరేటరీ, నావిగేషన్ సిస్టమ్‌ను రీసెర్చ్ సెంటర్ ఇమారత్ రూపొందించారు. గుర్తింపు పొందిన ఏజెన్సీలతో, అభ్యాస్ ఉత్పత్తికి సిద్ధంగా ఉంది. 'అభ్యాస్' ట్రయల్స్ విజయ వంతం కావడంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్.. డిఆర్‌డిఒ, సాయుధ దళాలను అభినందించారు.

## 'నీట్'పై లోక్‌సభలో గందరగోళం.. తమిళనాడు కీలక తీర్మానం



**చెన్నై, జూన్ 28:** దేశవ్యాప్తంగా వైద్య సీట్ల భర్తీ కోసం నిర్వహించే నీట్‌యుజీ 2024 పరీక్ష నిర్వహణపై దేశవ్యాప్తంగా గందరగోళం నెలకొంది. పరీక్షకు ముందే పేపర్ లీకేజీ జరిగినట్లు ఆరోపణలున్న నేపథ్యంలో ఈ అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి. ఈ తరుణంలో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నీట్ పరీక్షను రద్దు చేయాలని ఆ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానించింది. వైద్య సీట్లను భర్తీ చేసుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించాలని, మునుపటిలా 12వ తరగతి మార్కుల ఆధారంగా సీట్లు కేటాయింపులు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ముఖ్య మంత్రి ఎంకె స్టాలిన్ సభలో తీర్మానాన్ని ప్రవే శపెట్టగా అధికారపక్షంతో పాటు విపక్ష నేతలు కూడా ఆమోదం తెలిపారు. ఇదే అంశంపై డిఎంకె ఎంపి కనిమొళి మాట్లాడారు. నీట్‌పరీక్ష నుంచి తమిళనాడుకు మినహాయింపు ఇవ్వాలని పునరుద్ఘాటించారు. నీట్ పరీక్ష వద్దని తమిళ నాడు పదే పదే చెబుతోందని గుర్తు చేసిన ఆమె నీట్ నిర్వహణ డొల్ల అని ఇప్పుడు రుజువైం దన్నారు. ఈ పరీక్ష వల్ల విద్యార్థులు ఎంతో కోల్పోతున్నారన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో మే 5న నీట్‌యుజిసి 2024 పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా 4,579 కేంద్రాల్లో దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. అయితే 67 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం అనుమానాలకు దారితీ సింది. ఓ వైపు దీనిపై సిబిఐ దర్యాప్తు జరుగు తుండగా నీట్‌పిజి 2024 పరీక్షను ఎన్‌టిఎ వాయిదా వేసింది.



## 72 గంటల్లో 70 అడుగుల బెయిలీబ్రిడ్జి నిర్మాణం

## ఆర్మీ త్రిశక్తికాప్స్ ఇంజినీర్ల అద్భుతం

## ఉత్తర సిక్కింలో ట్రాఫిక్ పునరుద్ధరించేందుకు సైనిక సాయం

**గ్యాంగ్‌టక్,జూన్ 28:** సరిహద్దు రోడ్ల నిర్మాణ సంస్థ స్థానిక యంత్రాంగం ఉత్తర సిక్కింలో 70 అడుగుల బెయిలీబ్రిడ్జిని కేవలం 72 గంటల్లో నిర్మించి రోడ్డు కనెక్టివిటీని ఏర్పాటుచేసారు. ఉత్తర సిక్కింలోని డిక్చు సక్లాంగ్ రోడ్డుఇటీవలి భారీ వర్షాలకు విపరీతంగా దెబ్బతిన్నది. రాకపోకలు స్తంభించిపోయాయి. ఇటీవలి భారీ వర్షాలు వరదలకు రాష్ట్రనంలోని అనేకప్రాంతాల్లో కూడా ఇలాగే నష్టం జరిగింది. దీనిపై స్పందించినత్రిశక్తి కార్ప్స్ ఆర్మీ ఇంజనీర్లు ఈనెల 23వ తేదీ నిర్మాణ పనులుప్రారంభించారు. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్‌తోపాటు స్థానిక యంత్రాంగం కూడా ఈ నిర్మాణంలో భాగస్వాములు కావడంతోయుద్ధపాత్రిపదికన బెయిలీబ్రిడ్జిని నిర్మించి రాకపోకలు పునరుద్ధరించాయి. డిక్చుసక్లాంగ్ రోడ్డులోని డెట్‌ఖోలా వద్దఈ నిర్మాణంచేసారు. డిక్చునుంచి సకలాంగ్ మీదుగా ఛుంగ్‌తాంగ్‌వరకూ వెళ్లేందుకు ఈబ్రిడ్జి ఇపుడు ఉపయోగంలోకి వచ్చింది. తీస్తానది సమీపంలోని మంగాన్‌వద్ద 12 మంది యాత్రీకులు ఈనెల 16వ తేదీ చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. ఇలాంటిపరిస్థితుల్లోనే ఇలాంటి వంతెనలు ఉపయోకరంగా మారతాయని ఆర్మీ పిఆర్ఒ వెల్లడించారు. ఈ వంతెన ద్వారా తక్షణ వైద్య సాయం కూడా అందుతుందని, మంగాన్ జిల్లాలో మరిన్ని సేవలు మెరుగవుతాయని డిఫెన్స్ పిఆర్ఒ వెల్లడించారు. సిక్కిం అటవీ, పర్యావరణశాఖల మంత్రి పింట్సో నాంగ్యాల్ లేప్చా ఈనెల 27వ తేదీ వంతెన ప్రాంతాన్ని పరిశీలించి భారత సైన్యం కృషిని ప్రశంసించారు. కుంభవృష్టిగా కురుస్తున్న సిక్కింలో వర్షాలకు అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. డిక్చు, సంక్లాంగ్, తూంగ్, మంగన్ సంక్లాంగ్, సింగ్‌థమ్, రాంగ్రాంగ్, తూంగ్‌ప్రాంతాల్లో రోడ్లపైకి కొండచరియలు విరిగిపడ్డాయి. మరికొన్ని చోట్ల రోడ్లపైనే గుంతలుపడి ట్రాఫిక్ నిలిచిపోయింది. త్రిశక్తికాప్స్ 150 అడుగల వంతెనను అంతకుముందు 23వ తేదీ నిర్మించింది. ఉత్తర సిక్కింలోని గ్రామాలను కలిపేవిధంగా ఈ వంతెన నిర్మించింది.

ఇపుడు తాజాగా 72 మీటర్లవంతెనను రికార్డుకాలంలో నిర్మించింది.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# ఆకస్మిక తనిఖీలు చేస్తా... వైద్య సేవల్లో లోపాలుంటే చర్యలు

## వార్డుల వారీగా కలెక్టర్ పరిశీలన – కలెక్టర్ కె. వెట్రిసెల్వి





ప్రభాతవార్త.. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా : జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆకస్మిక తనిఖీ చేసి, పలు వైద్య విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని మౌలిక సదుపాయాలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఓ.పి కౌంట్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అత్యవసర చికిత్స విధానాన్ని, డాక్టర్లు ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ల సంఖ్యను, వివిధ రోగాలకు సంబంధించిన వైద్య విభాగాలను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు సంబంధించిన వార్డును, ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు. అత్యవసర మెడికల్ వార్డులో ఉన్న డాక్టర్లు, వైద్య పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితిలో గల గర్భిణీ స్త్రీ చికిత్స వార్డును కలెక్టర్ పరిశీలించి వారికి అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులకు అందజేస్తున్న మందులపై ఆరాతీశారు. ఆక్సిజన్ ప్లాంట్ ను దాని పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్యులు విధులకు హాజరయ్యే సమయాన్ని తెలిపే డిస్ప్లే బోర్డును, ఐసియు విభాగాన్నపరిశీలించారు. ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే డెలివరీ కేసులను ఆరా తీశారు. చంటి పిల్లల విభాగాన్ని,విధుల నిర్వహించే డాక్టర్ గురించి అడిగి తెలుసుకున్నారు. కంటి పరీక్షలు విభాగాన్ని ఆమె పరిశీలించి రోజువారీ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని, తాను తరచూ ప్రభుత్వ ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేస్తానని, వైద్య సేవల్లో లోపాలు కనిపించినా, రోగులు ఫిర్యాదులు చేసినా సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. అంతకుముందు ఆరోగ్యమిత్ర, ఆరోగ్యశ్రీ కి కేంద్రానికి వెళ్లి రోగుల నమోదు, అందించిన సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మెడికల్ కాలేజికి సంబంధించిన వివరాలను, మెడికల్ విద్యార్థుల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఆకస్మిక తనిఖీలో డిసిహెచ్ఎస్ పాల్ సతీష్, ఆసుపత్రి వివిధ విభాగాల వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ భాద్యతలు చేపట్టిన కలెక్టర్ నాగరాణి



భీమవరం జూన్ 28 ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ గా సి.నాగరాణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మధ్యాహ్నం 1.30 గంటలకు కలెక్టరేటుకు చేరుకున్న ఆమెకు జిల్లా జాయింటు కలెక్టరు సి.వి. ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్లోనికి ప్రవేశించి, బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నాగరాణి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని, అన్ని రంగాల్లో అభివృద్ధి పథాన నడిపిస్తానని తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా కార్యక్రమాలను ముందుకు తీసుకువెళతామని అన్నారు. గతంలో తాను వివిధ హెూదాల్లో పని చేసానని, అన్ని శాఖలుపై అవగాహన ఉందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా అభివృద్ధికి అధికారులందరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టరు సి.నాగరాణి కోరారు. బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కు జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవెన్యూ అధికారి జి ఉదయభాస్కర రావు, కలెక్టరేటు పరిపాలన అధికారి పి.పాపారావు, భీమవరం, నరసాపురం ఆర్డీవోలు కె.శ్రీనివాసులు రాజు, యం.అచ్యుత అంబరీష్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సెక్షన్స్ సూపరింటెండెంట్స్, మీడియా ప్రతినిధులు, ఉద్యోగులు పుష్పగుచ్ఛాలను అందజేసి పెద్ద ఎత్తున జిల్లా కలెక్టరుకు అభినందనలు తెలిపారు.

## కౌలు రైతు కుటుంబానికి న్యాయం చేయండి



పెనుమంట్ర, జూన్–28, ప్రభాతవార్త: విద్యుత్ శాఖ వైఫల్యం వలన విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన కౌలు రైతు తానేటి గంగయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఎం పార్టీ వడలి శాఖ డిమాండ్ చేసింది. గురువారం సాయంత్రం పొలం వెళ్ళిన కౌలు రైతు దారికి అడ్డంగా తెగిపడిన విద్యుత్ వైరును పట్టుకోవడంతో విద్యుత్ షాక్ కు గురై మరణించాడని పార్టీ వడలి గ్రామ శాఖ కార్యదర్శి వేడంగి సర్వేశ్వరరావు తెలిపారు. ఉపయోగంలో లేని విద్యుత్ వైర్లు తొలగించకుండా వదలి వేసిన విద్యుత్ వైర్లు పై కరెంటు ప్రవహిస్తున్న వైరు పడటంతో రైతు తానేటి గంగయ్య చనిపోయాడని అన్నారు. ప్రభుత్వం కౌలు రైతు కుటుంబానికి రూ.15.00 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం నాయకులు తొంటా సత్యనారాయణ, రుద్ర రామాంజనేయులు, ఆవుల శ్రీనివాసరావు, కోమటి సత్యనారాయణలు డిమాండ్ చేశారు.

# ఎవరైనా సరే...

- అవినీతిపరులను వదిలేది లేదు.
- ఒళ్ళు దగ్గర పెట్టుకొని పనిచేయాలి.
- గతం ఖర్చులపై త్వరలో రివ్యూ.
- కౌన్సిల్‌లో నాయకర్ హెచ్చరిక.







**ప్రభాతవార్త : నరసాపురం.:** నరసాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఆద్యంతం ఆవేశ పూరితంగా సాగింది. తొలిసారి ఎమ్మెల్యే అయిన తరువాత బొమ్మిడి నాయకర్ సమావేశానికి విచ్చేసారు. ఆయనకు తొలుత వైస్ ఛైర్మన్ కుర్చీ వేసినా జనసేన సభ్యుల వైపు వున్న కుర్చీలో కుర్చున్నారు ఆయనతో పాటు జనసేన కార్యకర్తలు వీర మహిళలు కూడా కౌన్సిల్ హాల్‌కు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఛైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకట రమణ అధ్యక్షత వహించారు పలుమార్లు ఆమె పోడియం ముందు ఖాళీ చేయాలని కౌన్సిల్‌లో ఇతరులు మాట్లాడేందుకు అవకాశం వుండదని పదే పదే హెచ్చరించారు. కౌన్సిల్‌లో సభ్యులు పలు అంశాలపై తొలుత మాట్లాడారు పారిశుద్యం సమస్యలపై ఏకరువు పెట్టారు అనంతరం ఎమ్మెల్యేను మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు స్వాగతించి సత్కరించారు సిబ్బంది కూడా ఆయనను సత్కరించి శాలువతో అభినందించారు. నాయకర్ మాట్లాడుతూ ఇంతకాలం జరిగింది వేరని అన్నీ విషయాలు తనకు తెలుసునని ఎవరిపట్ల పక్షపాతం చూపించవద్దని సూచించారు. 31 వార్డుల్లో అందరికి అన్నీ సేవలు అందేలా చూడాలన్నారు. ఎక్కడ అవినీతికి తావు లేకుండా పనిచేయాలని ఎవరు అవినీతికి పాల్పడిన వారు ఎంతటి వారైన వదిలేది లేదన్నారు. మా తప్పిదాలను కూడా మీరు ప్రశ్నించవచ్చున్నారు. నియోజకవర్గాన్ని సమీష్టిగా అభివృద్ధి చేసుకోవాలని గతంలో జరిగిన పలు ఖర్చులపై , పనులపై రివ్యూ చేయడం జరుగుతుందన్నారు. కమీషనర్‌ను ప్రతి అంశంపైన తనకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు అధికార దాహంతో గత ప్రభుత్వం చేసిన పనులకు ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఇక ముందు అలా జరగటానికి వీలులేదన్నారు. మున్సిపాలిటీలో ఎవరైనా సరే ఒళ్ళు దగ్గరపెట్టుకుని పనిచేసుకోవాలని హెచ్చరించారు. తొలుత ఆయన కమీషనర్ ఛాంబర్‌లో కొద్దిసేపు మాట్లాడారు ఎమ్మెల్యేగా నాయకర్ మొదటిసారి వస్తుంటే కనీసం మున్సిపల్ కార్యాలయం వద్ద స్వాగత ప్లెక్సీ కూడా పెట్టలేదని జనసేన కౌన్సిలర్‌లు , అభిమానులు ధ్వజమెత్తారు ఇదేనా ప్రోటోకాల్ పాటించే పద్దతని నిలదీసారు. కమీషనర్ తాను కోర్టు పనిపై వెళ్ళానని అందువల్ల తప్పిదం జరిగిందన్నారు. కౌన్సలర్ వన్నెంరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పారిశుధ్యంపై ధ్వజమెత్తారు. 130 సిబ్బంది ఉండి కూడా చెత్త తొలగించకపోవడం దారుణ మాన్నారు దీనిపై ఆయన శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను తీవ్రస్థాయిలో నిలదీశారు. 19వ వార్డు డ్రెయిన్ ఆక్రమించి 70 గజాల స్తలములో 3 అంతస్తుల భవనం నిర్మించిటానికి పర్మిషన్ ఎలా ఇచ్చారని కేసరి గంగరాజు కౌన్సిల్‌లో ధ్వజమెత్తారు నేను కూడా మున్సిపల్ స్తలములో కట్టేసుకోనా అని ప్రశ్నించారు. వైస్ ఛైర్మన్ కొత్తపల్లి నానీ మాట్లాడుతూ మార్కెట్ తీసిన బురద సిల్ట్‌ను ఒక షాపులో వేయడం ఎంత అమానుషం అని అడిగారు దీనిపై ఆయన విజువల్స్ చూపించారు. కమీషనర్ మాట్లాడుతూ తప్పు జరిగిందని బాద్యులపై చర్య తీసుకుంటామన్నారు. మార్కెట్లో పన్నుల వసూలపై అవగాహన కల్పించాలని కొన్ని చోట్ల ధరల పట్టిక పెట్టాలని నానీ కోరారు. పారిశుద్య పన్నుల విషయంలో తగిన విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అజెండాలోని 1వ అంశం కన్జర్వేన్సీ ఆర్టికల్స్ విషయంలో బిల్లు ఆమోదించడంలో చర్చ జరిగింది ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేశారని ఇలా జరిగితే ఎవరు కాంట్రాక్టర్లు ముందుకురారని కమీషనర్ అన్నారు మున్సిపాలిటీని దోచేసుకుంటారా అదంతా గదుల్లో కూర్చుని వ్రాసుకున్న లెక్కలని వన్నెంరెడ్డి శ్రీనివాస్ ఆరోపించారు దీనిపై గంగరాజు వైకేఎస్ అడ్డు చెప్పారు ఆమోదిస్తే అంశాన్ని ఆమోదించాలి తప్ప పదే పదే వాయిదాలు వేయటం సరికాదన్నారు తొలుత మున్సిపల్ ఛైర్మన్ శ్రీ వెంకట రమణ మాట్లాడుతూ పట్టణంలో మంచినీటి పైప్‌లైన్ పనులు అండర్ గ్రౌండ్ డ్రెయినేజి పనులపై ఎమ్మెల్యేకు వివరించారు. కోటిపల్లి సురేష్ జనసేన కౌన్సిలర్లు , వైసిపి కౌన్సిలర్లు పలు అంశాలపై మాట్లాడారు.

# షార్ట్ సర్క్యూట్ తో కారులో మంటలు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : స్థానిక యూనియన్ బ్యాంక్ ఎటిఎం ఎదురుగా మారుతి 800 కార్లు ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. చిన్న వెంకన్న ఆలయ దర్శనానికి విచ్చేసిన భీమవరం వాస్తవ్యులు శివారపు చల్లారావు కుటుంబ సభ్యులు స్వామివారి దర్శనం అనంతరం స్థానిక హెూటల్లో టిఫిన్ నిమిత్తం కారును పార్క్ చేశారు.ఒక్కసారిగా కారు నుండి మంటలు చెలరేగాయి. స్థానికులు వెంటనే స్పందించి మంటలను అదుపు చేశారు.ఆ సమయంలో కారులో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

# సాయిబాబా ఆలయంలో ప్రారంభమైన సాయి నామ సప్తాహాలు



ఆగిరిపల్లి జూన్ 28ప్రభాతవార్త: ఆగిరిపల్లి సింగన్నగూడెం బస్ స్టాప్ వద్దగల శ్రీ సర్వకార్య సిద్ధి షిరిడి సాయిబాబా వారి ఆలయ 17వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం సాయి నమ నామ సప్తాహ కార్యక్రమములు ప్రారంభమైనాయి. ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి అనే సర్వనామ సంకీర్తన 5వ తేదీ వరకు నిర్వహించబడుతుందని కార్య సిద్ధి షిరిడి సాయిబాబా చారిటబుల్ ట్రస్ట్ వారు తెలిపారు. ఐదో తేదీన వార్షికోత్సవ సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడనని తెలిపారు. ఈ కార్యక్రమము, భాగవతుల శర్మ గారి బృందం వారిచే ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన సేవకులు దేవులపల్లి నరసింహమూర్తి,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# కొత్త క్రిమినల్ చట్టాలను నిలుపుదల చేయండి.





అత్తిలి – జూన్ 28 ( ప్రభాత వార్త ):పౌర హక్కుల కు భంగం కలిగించే కొత్త క్రిమినల్ చట్టాలు అమలును నిలుపుదల చేయాలని న్యాయవాదులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . తణుకు బార్ అసోసియేషన్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్, ఆల్ ఇండియా లాయర్స్ ఆధ్వర్యంలో జూలై 1 నుంచి అమలు జరిగే కొత్త క్రిమినల్ చట్టాలు అమలు చేయుట ను నిలుపుదల చేయాలని కోరుతూ నిరసన తెలియజేశారు .ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ బ్రిటిష్ నాటి చట్టాలను మార్పు చేసి భారత దేశానకి అనుగుణమైన చట్టాలను చేసినట్లుగా బిజెపి ప్రభుత్వము ప్రకటించిందని అన్నారు .గత చట్టంలోని ఎక్కువ మార్పులు పౌర హక్కులకు, స్వేచ్ఛకు న్యాయవ్యవస్థ స్వతంత్రతను, తగ్గించే విధంగా చట్టాలను మార్పు చేశారని అన్నారు. ఉన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏ వ్యక్తికి సంకెళ్లు వేయరాదని అతని స్వేచ్ఛకు భంగం కలిగించరాదని తీర్పులు చెప్పగా నేడు కొత్త చట్ట ప్రకారము చేతులకు బేడీలు వెయ్యవచ్చునని తెలుపుతున్నది న్యాయస్థకు ఉన్న అధికారాలను తగ్గించి,పోలీసు అధికారులకు, ఎగ్జిక్యూటివ్ అధికారులకు జ్యుడీషియల్ అధికారాలను కొత్త చట్ట లుకల్పించిందని అన్నారు. దీనివలనప్రజల జీవన విధానాలకు నష్టం జరిగే విధంగా కొత్త చట్టంలు ఉన్నవని అన్నారు. గతంలో ఈ పోలీస్ కస్టడీకి నేరం అభియోగము పడిన వ్యక్తిని 15 రోజుల లోపల ఇచ్చే వారిని కానీ దానిని 40 నుంచి 60 రోజులకు పెంచారని దీనివలన పోలీసులు అతన్ని హింసించే అవకాశాలు ఉంటాయని అభిప్రాయపడ్డారు .ప్రజలు వారి సమస్యలపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు, కానీ నిరసనలు గాని ప్రదర్శన గాని చేస్తే పోలీసులు వారిపై క్రిమినల్ కేసులు పెట్టి ప్రజలకు బేడీలతో తీసుకెళ్లే అధికారాన్ని కొత్త చట్టం కల్పిస్తుందని అన్నారు పోలీస్ వారు పోలీస్ స్టేషన్కు రమ్మని ఎవరినైనా పిలిచిన ఆ వ్యక్తి రానిపక్షంలో అతనిపై పోలీసు వారు క్రిమినల్ కేసు రిజిస్టర్ చేసి అరెస్టు చేసి తీసుకెళ్లి అధికారులు కొత్త చట్టం కల్పిస్తుందన్నారు. ఈ చట్టాలు కేవలము రాజకీయ నాయకులకు అనుగుణంగా ఎగ్జిక్యూటివ్ అధికారులు పనులు చేయుటకుఅమలు చేసిన చట్టాలుగా ఉన్నదని న్యాయవాదులు తెలిపారు. ఈ చట్టాలను కరోనా సమయంలో పార్లమెంట్లో ప్రతిపక్ష ఎంపీలను 140 మందిని బయటకు నెట్టుబడి అధికార పార్టీ చీకటిలో ఆమోదించిన చీకటి చట్టాలని అన్నారు .కొత్తగా వచ్చిన చట్టాలను జూలై 1వ తేదీ నుంచి అమలు జరుగు వాటిని ఇండియన్ పీనల్ కోడ్ ను భారతీయ న్యాయ సంహితగా ను,క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ను భారతీయ నాగరిక సురక్ష సంయుక్త గాను, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ను భారతీయ సాక్ష్యం ఆదినీయం గా మార్పు చేశారని న్యాయవాదులు తెలిపారు. వీటిని వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఏ .బాలరాజు, కౌరు వెంకటేశ్వర్లు ,ఈ. అశోక్ కుమార్, బండి వెంకటేశ్వర్లు, ఏ ,దుర్గా ప్రశాంతి, కామన మునిస్వామి ,చింతపల్లి నాగేశ్వరరావు, నీలం హరీష్ నాయుడు జి .అంబేద్కర్ ఎన్ .సోమేశ్వరరావు, ఎస్.కె బాజీ , పి .ప్రతాప్ కుమార్ ,ఎన్ సాంసంన్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను కలెక్టర్ కి వాట్సప్ చేయవచ్చు

కలెక్టరేట్... ఏలూరు, ప్రభాతవార్త :ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ ఫోన్ నెంబర్ 9491041188 కు వాట్సాప్ ద్వారా తెలియజేయవచ్చు ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులను వాట్సాప్ ద్వారా జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకురావచ్చు. ప్రజలు తమ పరిసరాలలో తాము ఎదుర్కొంటున్న సమస్యలు లేదా తమ దృష్టికి వచ్చిన సామజిక సమస్యలు లేదా ప్రభుత్వం నుండి అందే పెన్షన్, రేషన్ పంపిణీ, తదితర సేవలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదు చేయదలిస్తే జిల్లా కలెక్టర్ ఫోన్ నెంబర్ 9491041188 కు నేరుగా వాట్సాప్ ద్వారా తెలియజేయవచ్చు.

# కళ్యాణ మండపం కట్టి ఇచ్చే బాధ్యత నాది.

## మంత్రివర్యులు కొలుసు పార్థసారథి.



ఆగిరిపల్లి జూన్ 28 ప్రభాతవార్త. : మండల పరిధిలో తోటపల్లి గ్రామంలో వెంచివున్న శ్రీ శ్రీ దుగ్గిరాల బాలరావమ్మ అమ్మవారిని శుక్రవారం రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి దర్శించుకున్నారు.ముందుగా వేదపండితులు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికి వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు చేసి ఘనంగా దుశ్శాలువతో సత్కరించారు తదనంతరం మంత్రివర్యులు 108 కొబ్బరికాయలు కొట్టి అమ్మవారికి మొక్కు తీర్చుకున్న మంత్రివర్యులు మంత్రివర్యులు మాట్లాడుతూ అమ్మవారి దయతో నేను నూజివీడు నియోజకవర్గంనుండి విజయం సాధించడమే కాకుండా మంత్రి పదవి కూడా ప్రసాదించిన అమ్మవారికి జీవితాంతం రుణపడి పడిఉంటానని అన్నారు నా విజయానికి సహకరించిన తెలుగుదేశం జనసేన బీ, జే, పి,కార్యకర్తలకు నాయకులకు నా యొక్క సహాయ సహకారాలు అందించి వారియొక్క రుణం తీర్చుకుంటానని తెలిపారు కూటమి కార్యకర్తలు అందరూ కలిసి రాత్రనక పగలనక ఎంతో కష్టపడి నా విజయానికి అలాగే ప్రభుత్వ ఏర్పాటుకు శ్రమించిన మీకందరికీ నా వంతు సహాయ సహకారం అందిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు కార్యకర్తలందరు కలిసి కట్టుకొని అన్నదమ్ముళ్ల ఉండి అభివృద్ధికి సహకరించాలని కోరారు అమ్మవారి దేవస్థానానికి కళ్యాణ మండపం కట్టిఇచ్చే బాధ్యత నాది అని హామి ఇచ్చారు నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి నూజివీడు నియోజకవర్గం ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడంలో మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు మంత్రి వెంట గ్రామ సర్పంచ్ ఎ, శ్రీనివాసరావు, వి, సుబ్బారావు, ఎమ్, శివరామకృష్ణ,దేవస్థాన కార్యదర్శి సురేష్ బాబు తదితరులు ఉన్నారు,

# రైల్వే సమస్యలపై ఎమ్మెల్యే రఘురామకు వినతిపత్రం



భీమవరం జూన్ 28 ప్రభాతవార్త : ప్రజా ప్రతినిదిగా ప్రజా సమస్యలను పరిష్కరించడం నైతిక బాధ్యత అని, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ రాష్ట్ర అభివృద్ధికి కంకణం కట్టుకున్నారని ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. రైల్వే సమస్యలపై శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజుకు వినతిపత్రాన్ని అందించారు. జిల్లా నుంచి ఎంతోమంది ప్రయాణికులు నిత్యం రైల్వే వ్యవస్థ పైనే ఆధారపడి ఉన్నారని, ప్రస్తుతం రైళ్ల రద్దుతో ఇబ్బందులు పడుతున్నారని, వీటిపై రైల్వే అధికారులకు ఫ్యాక్స్ ద్వారా వినతిపత్రాన్ని అందజేశామని, వీటిపై రైల్వే అధికారులతో మాట్లాడి ప్రత్యామ్నాయ మార్గాలను చూపాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు అధికారులతో మాట్లాడతానని అన్నారు.

# విద్యుదాఘాత బాధితులను ఆదుకుంటాం

## - మంత్రి కొలుసు పార్థసారథి





ఆగిరపల్లి, ప్రభాతవార్త ఆగిరపల్లి మండలం ఈదర గ్రామంలో గురువారం ఉదయం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురయి మరణించిన దొండపాటి రామదాసు కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలా కుటుంబాన్ని ఆదుకుంటానని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ,సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. గురువారం విద్యుత్ షాక్ కు గురయిన రామదాసు తల్లి నాగరత్నం (60) రక్షించే ప్రయత్నంలో కొడుకు దొండపాటి రామదాసు 40 మృత్యువాత పడ్డాడు తల్లి కొడుకు ఇద్దరు ఒకే సారి మరణించడంతో రామదాసు కుటుంబం శోక సముద్రంలో ఉండి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న వారి కుటుంబాన్ని ఓదార్చడం ఎవరి తరం కావడం లేదు రామదాసు గతంలో డ్రైవర్ గా పని చేస్తూ పక్షవాతం వచ్చి 5 సంవత్సరాల నుండి ఇంటి దగ్గరే ఉండి వైద్యం చేయించుకుంటున్నడని ఏదోలా కూలీ నాలి చేసుకొని తన భర్తను ఇద్దరు పిల్లలను పోషించుకుంటున్న తరుణంలో ఇలా అన్యాయం జరిగింది అని తన భార్య సుభాషిణి విలపించింది తనకు ఇద్దరు కుమారులని ఇద్దరు పదవతరగతి పాస్ అయిన నవదీప్ (18), సందీప్(17) ఇరువురికి ఏదో ఒక ఉపాధి చూపించి ఆదుకోవాలని మంత్రివర్యులను కోరారు, మంత్రి కొలుసు పార్థసారథి ఆ కుటుంబాన్ని పరామర్శించిన వెంటనే విద్యుత్ ఎస్, ఈ, మరియు డ్వాక్రా సంబంధించిన డి, ఆర్, డి, ఎ, పి, డి, అధికారులుతో మాట్లాడి డిపార్ట్మెంట్ పరంగా వచ్చే ఇన్సూరెన్సులు తక్షణమే వచ్చేలా చూడాలని అధికారులను మంత్రి పార్థ సారథి ఆదేశించారు వారికుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకునే బాధ్యత మా ప్రభుత్వానిదేనని మంత్రివర్యులు భరోసా ఇచ్చి కుటుంబాన్ని ఓదార్చారు. మంత్రివర్యులు వెంట తహసీల్దార్ ,గ్రామ సర్పంచ్, పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు ఉన్నారు.




తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా కార్యకర్తల సమక్షంలో అమరావతి ఎన్టీఆర్ భవన్ లో పదవీ బాధ్యతలు చేపట్టిన పల్లా శ్రీనివాసరావు ని నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభాతవార్త నరసాపురం

# మెట్రో బస్సును చాట్రాయి వరకు పొడిగించండి



చాట్రాయి, జూన్ 28, ప్రభాతవార్త : విజయవాడ నుండి విస్సన్నపేట వరకు వచ్చే మెట్రో బస్సులో చాట్రాయి వరకు పొడిగించాలని చాట్రాయి మండలం జనసేన, భారతీయ జనతా పార్టీ, తెదేపా కార్యకర్తలు చాట్రాయి ఎండిఓ మంగా కుమారికి వినతిపత్రం అందజేశారు. విజయవాడకు చాట్రాయి నుండి నేరుగా బస్సు సర్వీసు లేదని మెట్రో బస్సు మండల కేంద్రమైన చాట్రాయి వరకు పొడిగిస్తే ప్రజలకు మేలు జరుగుతుందని జనసేన మండల పార్టీ ఉపాధ్యక్షులు తుమ్మల జగన్ విజ్ఞప్తి చేశారు. రోజు మొత్తంలో కనీసం నాలుగు బస్సులు నైనా చాట్రాయికి పంపితే ప్రయాణికులకు మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ విషయమై విజయవాడ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ స్పందించి తక్షణమే బస్సు సర్వీసు ఏర్పాటు చేయాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు కనుమతిరెడ్డి మతారెడ్డి, ఆదిమూలం నాగమోహన శర్మ, దుర్గా ప్రసాద్, శ్రీమన్నారాయణ, మల్లేశ్వరరావు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ కృషితో నరసాపురానికి కొత్త కళ



ప్రభాతవార్త నరసాపురం : శుక్రవారం చిన్న మామిడిపల్లి వంతెన పాలకొల్లు రోడ్ లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాగతం శుభ వందనం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆర్డీవో అచ్యుత్ అంబరీష్ నర్సాపురం బిజెపి కన్వీనర్ మేకల సతీష్ విగ్రహావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ తను ఎమ్మెల్యే అయిన తరువాత మొదటిగా చేపట్టిన ఓపెనింగ్ కార్యక్రమం సుస్వాగతంతో మొదలెట్టడం చాలా సంతోషకరంగా ఉందని చెప్పి వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు. నరసాపురం ముఖద్వారంలో నరసాపురానికి విచ్చేసిన వారికి సుస్వాగతం తెలిపే విధంగా ఉన్న విగ్రహాన్ని పెట్టించిన రోటరీ క్లబ్ ఆఫ్ నరసాపురం సభ్యుల్ని అభినందించారు రోటరీ క్లబ్ ఆఫ్ నరసాపురం ప్రెసిడెంట్ గన్నాబత్తుల సత్యవతి ని అభినందిస్తూ నరసాపురం నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని వారిని అభినందించారు, ఆర్డీవో అచ్యుతంబరిష్ గారు మాట్లాడుతూ రోటరీ ఎవరికి ఏ సహాయం కావలసి వచ్చినా ముందుండి అన్ని విధాలుగా సహాయం చేస్తున్నారని రోటరీ క్లబ్ నరసాపురాన్ని రోటరీ ప్రెసిడెంట్ గన్నబత్తుల సత్యవతి ప్రశంసించారు, నర్సాపురం బిజెపి కన్వీనర్ మేకల సతీష్ మాట్లాడుతూ ప్రెసిడెంట్ సత్యవతి మంచి ఆలోచనతో నరసాపురం ముఖద్వారంలో ఈ స్వాగతం శుభ వందనం విగ్రహావిష్కరణ ఏర్పాటు చేసినందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు కోట్ల రామ్ కుమార్, ఘంటసాల బ్రహ్మాజీ, రెడ్డప్ప దవేజి, అనిశెట్టి రామకృష్ణ, కనకం వరప్రసాద్, ఆరేటి వేణు, ఆకుల రవికుమార్, అందే వెంకటకృష్ణ, బాలు, తోట శ్రీనివాస్ బాబు,తదితరులు రోటరీ క్లబ్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# విజయ చాముండేశ్వరి ఆలయంలో దుండుగులు దుశ్చర్య.



అత్తిలి – జూన్28:( ప్రభాత వార్త ): అత్తిలి కాలువ గట్టున ఉన్న విజయ చాముండేశ్వరి అమ్మవారి ఆలయం కు గల ఉపాలయం లోని గణపతి , సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి అమ్మవారు విగ్రహాల చేతులను గుర్తుతెలియని వ్యక్తులు విరగొట్టినట్లు ఆలయ ధర్మ కర్త కందుల సత్యనారాయణ అత్తిలి పోలీసులకు ఫిర్యాదు చేసారు. అమ్మవారి ఆలయానికి అనుబంధంగా గత ఏప్రిల్ నెలలో శివలింగం , వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి , వినాయకుని విగ్రహాలను ప్రతిష్టించినట్లు తెలిపారు. ఆలయ అర్చకునిగా కలగ కృష్ణ వంశీ పనిచేస్తున్నట్లు తెలిపారు. గురువారం సాయంతం ఒక భక్తుడు ఉపాలయంలో గల అమ్మవారు , వినాయకుడు విగ్రహాల చేతులు విరిగినట్లు గుర్తించి అర్చకుడు కృష్ణ కు తెలియజేయడంతో అర్చకుడు తనకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఆలయానికి సిసి కెమెరాలు ఉన్నప్పటికీ సాయంత్రం 4.14 నుండి 4. 19 వరకు పనిచేయనట్లు గుర్తించినట్లు ఫిర్యాదుచేశారు. ఈ చర్య మతపరంగా ఎవరో కావాలని చేసినట్లుగా భావిస్తున్నామని తెలిపారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ వి. రాంబాబు తెలిపారు. చాముండేశ్వరి ఆలయం వద్ద పోలీస్ భద్రతా చర్యలు తీసుకున్నారు.

# జిల్లా సైన్స్ అధికారి కావలెను

ప్రభాతవార్త, ఏలూరు సిటీ : జిల్లా సైన్స్ అధికారి పోస్టు భర్తీకి అర్హులైన సైన్స్ ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో ఎస్.అబ్రహాం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సైన్స్ అధికారిగా ఇప్పటి వరకుపనిఏసిన సీహెచ్ఆర్ఎం.చౌదరి పదవీ విరమణతో ఈ పోస్టు ఖాళీ ఏర్పడిందన్నారు. ఈ పోస్టుకు ఎంపికయ్యే వారు శాస్త్రీయ కార్యక్రమాలను సమన్వయం చేయడం, సైన్స్ పాఠ్యాంశాలను మెరుగపర్చడానికి పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థలతో సహరించడం వంటి కార్యక్రమాలు చేయాల్సి ఉంటుందన్నారు. వీటితో పాటు శాస్త్రీయ కార్యకలాపాల్లో సమాజాన్ని నిమగ్నం చేయడానికి వర్క్ షాపులు, సెమినార్లు, ఇతర ఈవెంట్‌లను నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ పురోగతిని పర్యవేక్షించి నివేదించడం, ఇన్‌స్పైర్, సైన్స్ ఫెయిర్ వంటి స్టెమ్‌ల్యాబ్‌లు సైన్స్ సంబంధిత ఈవెంట్‌లు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థులు సైన్స్ సబ్జెక్టులలో కనీసం 10 ఏళ్ళు స్కూలు అసిస్టెంట్‌గా పనిచేసి ఉండాలని, నాయకత్వ లక్షణాలు, సంస్థాగత నైపుణ్యాలు కలిగి ఉండాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును పాఠశాల హెచ్ఎం కౌంటర్ గుర్తుతో కూడిన వివరణాత్మక రెజ్యూమ్, వారి అర్హతలు, అనుభవాన్ని వివరించే కవర్ లెటర్‌తో సహా సమగ్ర శిక్ష కార్యాలయం, ఏలూరులో జులై 5న సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాలన్నారు. మరింత సమాచారం కోసం సమగ్ర శిక్ష ఏఎంవోను 9248669171 సెల్‌నెంబర్‌లో సంప్రదించాలని డీఈవో అబ్రహాం కోరారు.

# నేడు కోర్టులో లోక్ అదాలత్

ఏలూరుసిటీ. ప్రభాతవార్త ఏలూరు జిల్లా కోర్ట్ ఆవరణలోని న్యాయ సేవా సదన్ సమావేశపు హాలులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఈనెల 29వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని కోర్ట్ లలోను జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఈనెల 29వ తేదీ ఉదయం 10 గంటల నుండి జరుగుతుందని రత్న ప్రసాద్ తెలిపారు.

# వినియోగదారుల హక్కులను సంఘం కాపాడుతుంది.



అత్తిలి – జూన్ 28 ( ప్రభాత వార్త ): వస్తు సేవలను వినియోగించుకునే వారి హక్కులను వినియోగదారుల చట్టం కాపాడుతుందని జిల్లా వినియోగదారుల సంఘం చైర్మన్ జి ఎన్ ఆర్ శంకర్ అన్నారు. పైడిపర్రు ఉన్నత పాఠశాలలో వినియోగదారుల హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన వినియోగదారుల క్లబ్ వస్తు సేవలు వినియోగంపై చైతన్యం తీసుకురావాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు ఏడుకొండలు, ఉపాద్యాయుడు మూర్తి , గైడు ఉపాద్యాయుడు ఏ స్వరూపరాణి , యేసుకృప , రామకృష్ణ , విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఐటీ అడ్మిషన్లు ప్రారంభం

## జులై 1 నుంచి సర్టిఫికెట్ల పరిశీలన

నూజివీడు, జూన్28 ప్రభాతవార్త: త్రిబుల్ ఐటీ అడ్మిషన్లకు వచ్చే నెల 1 వ తేదీ నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రారంభం కానుంది. 2024-25 సంవత్సరానికి సంబంధించి ఆర్జీయూకేటీ నూజివీడు, శ్రీకాకుళం, ఇడుపులపాయ, ఒంగోలు క్యాంపస్లలో 6 సంవత్సరాల సమీకృత బి.టెక్ ఇంజనీరింగ్ కోర్సులో ప్రవేశాలకు సంబంధించిన వివరాలను ఆర్జీయూకేటీ అడ్మిషన్స్, కన్వీనర్ ఆచార్య ఎస్. అమరేంద్ర కుమార్ శుక్రవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25 తో సాయంత్రం 5 గంటలకు అప్లికేషన్స్ దరఖాస్తు ఆఖరు గడువు ముగిసిందని, మొత్తం దరఖాస్తుల సంఖ్య 53,863, కాగా అందులో ప్రభుత్వ పాఠశాలల నుండి 34,154 మంది ప్రైవేటు పాఠశాలల నుండి 19,671 మంది, పక్క రాష్ట్రాల నుండి 38 మంది దరఖాస్తు చేసుకున్నారనీ పేర్కొన్నారు . (బాలికలు 30,857 మంది, బాలురు 23,006 మంది) ప్రత్యేక కేటగిరీలో సైనిక సంతతి విభాగంలో 2,582 మంది, ఎన్సిసి విభాగంలో 1,830 మంది, స్పోర్ట్స్ విభాగంలో 1,162 మంది, దివ్యాంగులు విభాగంలో 332 మంది, భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగంలో 270 మంది దరఖాస్తులు చేసుకోగా వారికి నూజివీడు క్యాంపస్ నందు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందని అన్నారు.ప్రత్యేక కేటగిరీ అభ్యర్థుల దరఖాస్తుల పరిశీలన సైనిక సంతతి : 1-7-2024 నుంచి 3-7-2024 వరకు ఎన్సిసి : 3-7-2024 నుంచి 5-7-2024 వరకు దివ్యాంగులు : 3-7-2024 క్రీడా : 3-7-2024 నుంచి 5-7-2024 వరకు భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ : 2-7-2024 నుంచి 3-7-2024 తారీకు వరకు క్యాంపస్ ల వారీగా ఎంపిక కాబడిన విద్యార్థుల తుది జాబితా 11-7-2024న విడుదల చేయబడుతుంది. ఎంపికైన విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన నూజివీడు ప్రాంగణం : జూలై 22, 23 తేదీల్లో ఆర్కే వ్యాలీ (ఇడుపులపాయ) : జూలై 22, 23 తేదీల్లో ఒంగోలు ప్రాంగణం : జూలై 24, 25 తేదీల్లో (ఇడుపులపాయ ప్రాంగణం) శ్రీకాకుళం ప్రాంగణం : జూలై 26, 27 తేదీల్లో. దరఖాస్తు చేసుకునేటప్పుడు ఏదైనా కారణం చేత ప్రత్యేక కేటగిరి సర్టిఫికేట్ పెట్టడం మర్చిపోయిన ఎడల వారి సంబంధిత సర్టిఫికెట్ తీసుకొని పైన పేర్కొన్న తేదీలలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొరకు ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్ కు రావచ్చు. అభ్యర్థి యొక్క మెరిట్, కేటగిరి ప్రకారం ఆన్లైన్ అప్లికేషన్ లో ఇచ్చిన ప్రాధాన్యత ఆధారంగా క్యాంపస్ కేటాయించబడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్మిషన్ ప్రక్రియ పూర్తయి తర్వాత క్యాంపస్ ల మధ్య అభ్యర్థుల అంతర్గత బదిలీ అనుమతించబడదు అని తెలిపారు.

# పేద విద్యార్థులకు దాతలందిస్తున్న సహకారం అద్వితీయం

## - పేద విద్యార్థికి నోట్ పుస్తకాలు, సైకిల్ అందజేత



భీమవరం జూన్ 28 ప్రభాతవార్త :ప్రతిభ కలిగి పేదరికంతో ఉన్నత విద్యకు వెళ్ళలేని వారికి దాతలు స్వచ్ఛంద సంస్థలు చేయూతనందివ్వడం గొప్ప విశేషమని భీమవరం వన్ వన్ ఎస్సై వెంకటేశ్వరరావు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో వెంకట్రామ థియేటర్ వద్ద పేద విద్యార్థికి దాతల సహకారంతో నూతన సైకిల్, నోట్ పుస్తకాలు విద్యా సామాగ్రి అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ విధంగా దాతల సహకారంతో చదివిన విద్యార్థులెందరో ఉన్నత స్థాయిలో ఉన్నారని, ఇటువంటి వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్న దాతలు సేవలు అద్వితీయమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భీమవరం ఏఆర్ కేఆర్ మున్సిపల్ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న సిహెచ్ నరేంద్రకుమార్ కు పట్టణానికి చెందిన వంగలపూడి రాధకుమారి సహకారంతో నూతన సైకిల్, నోట్ పుస్తకాలు, విద్యా సామాగ్రి అందించామని అన్నారు. అనంతరం రాధకుమారి పుట్టినరోజు సందర్భంగా ప్రేమాలయం లోని వృద్దులకు భోజనాలు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాత వంగలపూడి రాధకుమారి, లయన్స్ క్లబ్ పట్టణ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, అరసవల్లి సుబ్రమణ్యం, షేహనాజ్, పులపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ కేవైసీ పేరుతో గ్యాస్ ఏజెన్సీల దోపిడి



చాట్రాయి,జూన్ 28, ప్రభాతవార్త : గ్యాస్ వినియోగదారులు అందరూ తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని గ్యాస్ ఏజెన్సీ దారులు నిబంధన పెట్టి వినియోగదారులను దోచుకు తింటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ కేవైసీ ఉచితంగా చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ వినియోగదారులకు పైపును అంటగట్టి 250 రూపాయలు వసూలు చేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిత్యం వందల మంది వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీలు దగ్గర పడిగాపులు పడి మరీ పీకే వేసి చేయించుకుని డబ్బులు వదిలించుకుంటున్నారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరికి మూడు గ్యాస్ బండలు ఏడాదికి ఉచితంగా ఇస్తామని ప్రకటన చేయటంతో ఈకేవైసీ తప్పనిసరి అని గ్యాస్ కంపెనీలో ప్రచారం చేస్తుండడంతో వినియోగదారుల బలహీనతను గ్యాస్ కంపెనీలు సొమ్ము చేసుకుంటున్నాయి. గ్యాస్ కనెక్షన్ తీసుకుని మృతి చెందిన వారి పేరున కూడా గ్యాస్ బండల వినియోగం జరుగుతుందని దానిని అరికట్టేందుకే ఈకే వేసి చేస్తున్నట్లు గ్యాస్ కంపెనీలు చెబుతున్నప్పటికీ దోపిడీ మాత్రం ఆగటం లేదు. చాట్రాయి మండలంలో మూడు గ్యాస్ ఏజెన్సీలు ఉండగా ఒకటి చాట్రాయిలో, రెండు సోమవరం, మూడోది కోటపాడు గ్రామాలలో ఉన్నాయి. అన్ని గ్యాస్ ఏజెన్సీలలో ఈ విధంగా దోపిడీ జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు గానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. గ్యాస్ వినియోగదారులు ఫిర్యాదు చేసుకునేందుకు వీలుగా టోల్ ఫ్రీ నెంబర్ పెట్టాల్సిన ఏజెన్సీలో గోపిక ఉంచడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ కంపెనీల దోపిడీపై ఇప్పటికే ప్రజా సంఘాలు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేస్తున్నట్లు తెలియజేశారు. మార్కెట్లో పైపు విలువ కేవలం వంద రూపాయలు లోపు ఉండగా బలవంతంగా పైపు అండగట్టి వినియోగదారులపై భారం మోపుతున్నారనిపలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీనిపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని కంపెనీల దోపిడీపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# దాతల సహకారంతో 10వ రోజుకు చేరిన అన్నా క్యాంటీన్


కైకలూరు జూన్ 28 (ప్రభాతవార్త): నియోజకవర్గ కేంద్రమైన కైకలూరు పట్టణంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ పదో రోజుకు చేరుకుంది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి కైకలూరు శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాలు మేరకు డొక్కా సీతమ్మ స్ఫూర్తితో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ 10వ రోజుకు చేరింది. ముత్యాల శ్రీనివాస్ కుమారుడు జనసేన యువ నాయకుడు ముత్యాల తరుణ్ సాయి ఆర్థిక సహాయంతో సుమారు 400 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కైకలూరు నియోజకవర్గం జనసేన కొల్లి వరప్రసాద్ (బాబీ) మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో ఆయన ఉప ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి కైకలూరు శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారి ఆదేశాలు మేరకు దాతల సహాయంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ పదవ రోజుకు చేరుకోవడం చాలా ఆనందంగా ఉందని దాతలు మరొక్కసారి అభినందిస్తున్నామన్నారు. ప్రభుత్వం అన్నా క్యాంటీన్ ను అధికారం గా ప్రారంభించేంతవరకు కొనసాగిస్తామని తెలిపారు. అన్నదాత ముత్యాల తరుణ్ కు ఎన్డీఏ కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు. కైకలూరు నియోజకవర్గం వీర మహిళ తోట లక్ష్మి, కైకలూరు ఎంపీటీసీ మంగినేని రామకృష్ణ , తులసి పూర్ణ, తోట కార్తికేయ తదితరులు పాల్గొన్నారు

# మద్దిలో శ్రీస్వామివారి కళ్యాణ క్రతువు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెంలో శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి ఆలయం వద్ద శుక్రవారం శ్రీస్వామివారి జన్మనక్షత్రమైన పూర్వాభాద్ర నక్షత్రం సందర్భంగా ఆలయ మండపంపై ప్రత్యేక పూలతో అలంకరించిన వేదికపై శ్రీస్వామివారిని, అమ్మవార్లను ఆశీనులను చేసి, అర్చక స్వాములు శ్రీస్వామివారి శాస్త్రోక్తంగా కళ్యాణ క్రతువున ఇర్వహించారు. ఈ కళ్యాణంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ సిబ్బంది భక్తులకు ప్రసాదాలు అందజేశారు. భక్తులు సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం వద్ద పలువురు భక్తులు దాహార్తిని తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావులు పర్యవేక్షణలో తగిన ఏర్పాట్లు చేశామని ఈవో కొండలరావు తెలిపారు.

# పెన్షన్ పంపిణి పై ఎంపిడిఓ సమావేశం.



అత్తిలి – జూన్28 ( ప్రభాత వార్త ): ఇరగవరం మండలంలో జులై 1 న పెన్షన్ పంపిణీపై ఎంపిడిఓ కె. పద్మ జ్యోతి సమావేశం నిర్వహించారు. 29 న బ్యాంకుల నుండి నగదు డ్రా చేసి పంపిణి సిబ్బందికి అందచేయాలని కోరారు. బయోమెట్రిక్, ఫేసియల్ యాప్ ద్వారా పెన్షన్ పంపిణి చేసి వారినుండి రసీదు పొందాలని కోరారు. పెన్షనరులు ఇంట వద్ద అందుబాటులో ఉండాలని కోరారు. మండల కార్యాలయ సిబ్బంది , వెల్ఫేర్ అసిస్టెంట్స్, డిజిటల్ అసిస్టెంట్ లు, పంచాయతీ కార్యదర్శులు సమావేశంలో పాల్గొన్నారు.

# పెన్షన్‌దారులందరూ జులై 1న అందుబాటులో ఉండాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని జంగారెడ్డిగూడెం మండలంలోని పెన్షన్‌దారులందరూ అందుబాటులో ఉండి విజయవంతం చేయాలని ఎంపీడీవో కేవీ.ప్రసాద్ శుక్రవారం మీడియాకు తెలిపారు. జులై 1వ తేది ఉదయం 6 గంటల నుంచే పెన్షన్ పంపిణీ ప్రారంభించడం జరుగుతుందన్నారు. అదే రోజు సాయంత్రం వరకు సచివాలయాల ప్రభుత్వ ఉద్యోగులు పెన్షన్‌దారులందరికీ అంజఎదేస్తారన్నారు. దూర ప్రాంతాలకు వెళ్ళిన వారు ఆ రోజున ఇంటి వద్దనే ఉండాలన్నారు. ఎవరూ సచివాలయానికి వెళ్ళినవసరం లేదని, ప్రభుత్వ ఉద్యోగులే వారి ఇళ్ళ వద్దకు స్వయంగా వచ్చి పెన్షన్ అందజేస్తారన్నారు. ప్రతీ గ్రామానికి 11మంది సచివాలయాల ఉద్యోగులను పెన్షన్ పంపిణీ కోసం నియమించామన్నారు. కేతవరం, లక్కవరం, టెక్కినవారిగూడెం పంచాయతీలలో సచివాలయాల ఉద్యోగుల కొరతుండటంతో ఇతర శాఖల నుంచి ఆయా గ్రామాల్లో పింఛన్లు పంపిణీకి నియమించినట్లు ఎంపీడీవో కేవీ.ప్రసాద్ తెలిపారు. ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.

# విద్యుత్ షాక్ తో గేదె మృతి


పెనుమంట్ర, జూన్-28, ప్రభాతవార్త: విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని మార్టేరులో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వెలగల మురళి రెడ్డి తన గేదెను కాలువ రేవుకి తోలుకుని వెళ్లారు. ఈ క్రమంలో రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్ఫర్ దగ్గర విద్యుత్ తీగలు గేదెకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. పాడి గేదెను కోల్పోయిన రైతు తనకు నష్టపరిహారం అందజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలంలో రక్షిత మంచినీరు, వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలను అధికారులు, సిబ్బంది తీసుకోవాలని ఎంపీడీవో కేవీ.ప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రక్షిత మంచినీరు, వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాల గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈవోపీఆర్‌డీ ఎం.నాగిరెడ్డి, సీడీపీవో పి.బ్యూలా, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వై.శ్యామ్‌సుందర్, వైద్యాధికారులు డాక్టర్ సౌజన్య, డాక్టర్ ఉదయ, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, అంగన్‌వాడీ సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# సుమోటో క్యాస్ట్ సర్టిఫికెట్లపై పునః రాలోచించాలి



పెనుమంట్ర జోన్ 28 ప్రభాతవార్త :సుమోటో క్యాస్ట్ సర్టిఫికెట్లపై ఉన్నతాధికారులు పునరాలోచించాలని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు తెలిపారు. శుక్రవారం ఆయన పెనుమంట్రలో ఒక ప్రకటనలో మాట్లాడుతూ వీఆర్వో లాగిన్సులోకి సరైన డేటా పంపకుండా కేవలం పేర్లు మాత్రమే ఉండడం, చనిపోయిన వారు, ఇతర గ్రామాల వారు ఈ డేటాలో రావడం జరుగుతుందన్నారు. ఈ సుమోటో క్యాస్ట్ వల్ల ఎవరికి ఉపయోగం అని ప్రశ్నించారు. ఈ విధానాన్ని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. జీవో ప్రకారం ఇప్పుడు అవసరం లేని వారికి క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇమ్మని కింద స్థాయి అధికారులను, ఒత్తిడి చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఈ క్యాస్ట్ సర్టిఫికెట్ వల్ల అటు ప్రభుత్వానికి గాని, లబ్ధిదారుకు గాని ఏమైనా ఉపయోగం ఉందా అని తెలిపారు. సుమోటో గా క్యాస్ట్ సర్టిఫికెట్ ఇవ్వడం అంటే దానిలో లోపాలకు ఎవరు బాధ్యత వహిస్తారని అన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం. డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# ఖరీఫ్ సాగు తుఫాన్ల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



భీమవరం జూన్ 28 ప్రభాతవార్త :జిల్లాలో ఖరీఫ్ సాగుకు త్వరితగతిన వరి నాట్లు పూర్తిచేసే, నవంబరు నెలలో తుఫాన్లు బారిన పడకుండా జాగ్రత్త వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.వి.ప్రవీణ్ ఆదిత్య రైతులను కోరారు శుక్రవారం స్థానిక వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ సి.వి.ప్రవీణ్ ఆదిత్య ఖరీఫ్ సాగు సన్నదతపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్, డిసెంబర్ నెలలో వాయుగుండాలు కారణంగా తుఫాన్లు ఏర్పడే అవకాశం ఉందని, ఆ సమయంలో పంట నష్టపోకుండా త్వరితగతిన ఊడుపులను పూర్తిచేసి, సకాలంలో పంట కోతలను పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు ఈ విషయమై రైతులలో పూర్తి అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలోని 20 మండలాల్లో 96,925 సాగుభూమి ఉండగా, ఖరీఫ్ లో 86,831 హెక్టార్లు వరి పంట సాగుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. అత్యధికంగా తాడేపల్లిగూడెం మండలంలో 10,224 హెక్టార్లు, అత్యల్పంగా మొగల్తూరు మండలంలో 333 హెక్టార్ ల్లో వరి సాగు జరుగుతుందన్నారు. సున్నా వడ్డీ పంట రుణాలు, ఉచిత పంటల భీమా, ఇన్పుట్ సబ్సిడీ %ంౕ% వ్యవసాయం మరియు అనుబంధ శాఖల ఇతర పథకాలు, మార్కెటింగ్ ఏజెన్సీల ద్వారా మద్దతు ధరపై వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ వంటి అన్ని రైతు సంక్షేమ కార్యక్రమాలకు ఈ పంట నమోదు తప్పనిసరి అన్నారు. జిల్లాకు 15,032 మట్టి నమూనాలు సేకరణ లక్ష్యం కాగా, 2023 ఖరీఫ్ కు పదివేల మట్టి నమూనా సేకరణకు మండలాల వారి లక్ష్యాలను నిర్ణయించడం జరిగిందన్నారు. ఇందుకు భిన్నంగా 10,316 మట్టి నమూనాలను సేకరించి ఆర్బికేల ద్వారా తాడేపల్లిగూడెం ల్యాబ్ కు పరీక్షల నిమిత్తం పంపడం జరిగిందన్నారు. మిగిలిన 4,716 మట్టి నమూనాలను సేకరించాలని మండల వారి లక్ష్యాలను మే 31, 2024 గడువుగా నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం 2024-25 సంవత్సరానికి గాను 16,000 మట్టి నమూనాలు సేకరణ లక్ష్యంగా జిల్లాకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. జిల్లాకు 48,463 క్వింటాళ్ల వరి విత్తనాలు అవసరం కాగా 85 క్వింటాళ్ల విత్తనాలను కేజీ ఐదు రూపాయలు చొప్పున సబ్సిడీపై అందజేయడం జరిగిందన్నారు. అలాగే సీడ్ విలేజ్ కార్యక్రమం ద్వారా 50 శాతం సబ్సిడీపై 195.5 క్వింటాళ్ల విత్తనాలను అందజేయడం జరిగిందన్నారు. 43,585 క్వింటాళ్ల విత్తనాలను రైతులు స్వయంగా సమకూర్చుకోవడం జరిగిందన్నారు. 4,598 క్వింటాళ్ల విత్తనాలను ప్రైవేటు డీలర్స్ ద్వారా సరఫరా జరిగినట్లు తెలిపారు. ఎం టి యు-1318, 7029, 1061, 1064, స్పందన స్వర్ణ, పిఆర్ 126 వెరైటీ విత్తనాలను జిల్లాలో ఎక్కువగా వినియోగిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 20 మండలాలకు 58,905 మెట్రిక్ టన్నుల ఎరువుల అవసరం కాగా వీటిలో 21,272 మెట్రిక్ టన్నుల యూరియా, 23,464 కాంప్లెక్స్, 2,391 డీఏపీ, 6,391 ఎస్ ఎస్ పి, 5,387 మెట్రిక్ టన్నుల ఎం ఓ పి అవసరం ఉందన్నారు. జిల్లాలో నేటి వరకు 46,144 మెట్రిక్ టన్నులు ఎరువులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్ కు రూ.4,179 కోట్లు పంట రుణాలు, రూ.3,116 కోట్లు టర్మ్ లోన్స్ అందజేయుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. 2023-24 సంవత్సరానికి 84,185 సీసీఆర్ సి కార్డులు అందజేయడం లక్ష్యం గాక, 90,053 సిసిఆర్సి కార్డులను అందజేయడం జరిగింది అన్నారు. సాగునీటికి ఇబ్బంది లేని విధంగా అవసరమైన డ్రైన్లు పూడికతీత, కిక్కిస తొలగింపుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు జిల్లా జాయింటు కలెక్టరు సి.వి.ప్రవీణ్ ఆదిత్య సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, డ్రైన్ ఈ.ఈ ఎం.వి.వి కిషోర్, కెనాల్స్ ఈ ఈ ఎం.దక్షిణామూర్తి, వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మూతపడిన పాఠశాల పునః ప్రారంభం



చాట్రాయి, జూన్ 28, ప్రభాతవార్త : చాట్రాయి మండలం, కొత్తగూడెం శివారు యర్రవారిగూడెం గ్రామంలో మూతపడిన ప్రైమరీ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి వి బ్రహ్మాచారి శుక్రవారం పునః ప్రారంభించారు. గత ఏడాది విద్యార్థులు లేకపోవడంతో మూటబడిన పాఠశాల ఎట్టకేలకు తెచ్చుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని లేనిపక్షంలో పాఠశాల మూతపడే పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు యూనిఫాం,పుస్తకాలు, బూట్లు తో పాటు సకల సౌకర్యాలు అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. విద్యార్థులులేకుండా పాఠశాలను నడపడం కష్ట సాధ్యమవుతుందని గ్రామంలో పెద్దలు ఈ విషయంపై ప్రజల్లో అవగాహన తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మాజీ సర్పంచ్ చల్లగుల్ల రాజారత్నం,మాజీ ఉప సర్పంచ్ మంతెన శ్రీనివాసరావుతదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** మండలంలోని నాగులగూడెం గ్రామానికి చెందిన లాగు బాలయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. బాలయ్య ఇద్దరు అమ్మాయిల చదువుకు ఆటంకం కలగకుండా పార్టీ బాధ్యత తీసుకొని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ దృష్టికి తీసుకొచ్చి, సమస్యను వివరించారు. దీనిపై ఎమ్మెల్యే రోషన్‌కుమార్ స్పందించి లాగు బాలయ్య కుమార్తెలైన లాగు శిరీష, అనూషలకు చదువు నిమిత్తం రూ.20వేలు ఆర్థిక సాయం శుక్రవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితుల్లో చదువు ఆగకూడదని, విద్య వల్లనే మంచి భవిష్యత్ ఉందని, ఎలాంటి ఇబ్బంది ఉన్నా తాను అండగా ఉంటానని హామీనిచ్చారు. ఎమ్మెల్యే రోషన్‌కుమార్ దాతృత్వాన్ని చూసి అక్కడ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన వారందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి పెట్టుబడి సాయం అందించాలి..
### - కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జమలయ్య డిమాండ్.



ఉండి. జూన్28. ప్రభాత వార్త.: కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేసి,పంట రుణాలు పెట్టుబడి సాయమందించి కౌలు రైతులను ఆదుకోవాలని ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం ఉండి అగ్రికల్చరల్ మార్కెట్ యార్డులో జరిగిన పశ్చిమ గోదావరి జిల్లా కౌలు రైతు సంఘం జిల్లా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.సదస్సుకు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గంజి రాజు అధ్యక్షత వహించారు.జమలయ్య మాట్లాడుతూ కౌలు రైతుల గుర్తింపు కార్డుల జారీకి పంట సాగు దారులు హక్కుల చట్టాన్ని సవరించి గ్రామ సభల్లో కౌలు రైతులను గుర్తించి కౌలు రైతుల స్వీయ ధృవీకరణ (సెల్ఫ్ డెక్లరేషన్) పత్రాలను పరిగణనలోకి తీసుకుని గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు.పచ్చిరొట్ట విత్తనాలు, అన్ని రకాల పంట విత్తనాలు, సూక్ష్మ పోషకాలు, ఎరువులు, పురుగుమందులు 90 శాతం సబ్సిడీపై సరఫరా చేయాలని కోరారు.ఎకరాకు 15 వేలు రూపాయలు భూమి లేని కౌలు రైతులకు పెట్టుబడి సాగు సాయం అందించాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమానికి చిత్తశుద్ధితో పని చేయడం లేదన్నారు.స్వామినాధన్ కమీషన్ సిఫారసులు అమలు జరిపి రైతుల ఆత్మహత్యల నివారిస్తామని చెప్పి కేంద్రంలో అధికారం చేపట్టిన నరేంద్ర మోడీ ప్రభుత్వం పదేళ్ళు గడుస్తున్నా నేటికీ అమలుకు పూనుకోక పో వడం శోచనీయమన్నారు.రైతులు సంఘటిత పోరాటాల ద్వారానే రైతాంగ సమస్యలు పరిష్కారానికి పూనుకోవాలన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైపీ ఆనంద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కళింగ లక్ష్మణరావు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.సీతారాం ప్రసాద్, పార్టీ జిల్లా సమితి సభ్యులు సనపల శ్రీనివాస్,కర్రి సూరిబాబు,కోన గొల్లయ్య,రైతు సంఘం నాయకులు నామాన వెంకటేశ్వరరావు,ఎం.లక్ష్మీపతి,తమరాని శ్రీనివాస్,పతివాడ గణపతి,పీతల రవి తదితరులు పాల్గొన్నారు.

**కౌలు రైతు సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక...**
పశ్చిమ గోదావరి జిల్లా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షునిగా తాటిపాముల రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా బద్దా రమేష్, ఉపాధ్యక్షునిగా ఉండి వీరభద్రం, సహాయ కార్యదర్శిగా కుడిపూడి వెంకటరెడ్డి లతో పాటు మరో పదిమంది కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## మండలంలోని సమస్యలు పరిష్కరించాలి



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** మండలంలోని సమస్యలు పరిష్కరించడానికి, అభివృద్ధికి అధికారులందరూ సహకరించాలని ఎంపీపీ కారం శాంతి అన్నారు. బుట్టాయగూడెం మండల పరిషత్ సర్వసభ్యస మావేశం శుక్రవారం ఎంపీపీ కారం శాంతి అధ్యక్షతన జరిగింది. ఎంపీడీవో జి.సుధా ప్రవీణ్ సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు తమ శాఖల ద్వారా చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఎంపీడీవో సుధా ప్రవీణ్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం సీజన్‌లో అంటు వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తహసీల్దార్ సీ.వెంకటేశ్వర్లు ప్రసంగించారు. సమావేశానికి ముందు ఎమ్పీటీసీలు హాజరు కాకపోవడంతో ఎంపీపీ కారం శాంతి, ఎంపీడీవో సుధాప్రవీణ్‌లు వెళ్ళి ఆహ్వానించడంతో వారు సమావేశానికి హాజరు కావడం విశేషం. పలువురు ఎమ్పీటీసీలు, సర్పంచ్‌లు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యల్ని వివరించారు. కొన్ని శాఖల అధికారులు హాజరు కాలేదు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు సర్వేయింగ్ పరికరాలు బహూకరణ



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు శుక్రవారం శ్రీబాదం సుందరరావు, సుందర అసోసియేట్స్, కాకినాడ వారు సర్వేఇంగ్ పరికరాలను బహూకరించారని ప్రిన్సిపల్ పి.సుబ్రహ్మణ్యం తెలిపారు. వారు సుమారు రూ.50వేలు విలువ గల పరికరాలను అందజేశారన్నారు. వెర్నియర్ ధయేరలెట్స్-2, అల్యూమినియం పోల్డింగ్ ట్యాప్, స్టాప్-2, అల్యూమనియం ట్రే పాడ్-2 పరికరాలను సివిల్ ఇంజనీరింగ్ లెక్చరర్ వెంకటేశ్వరరావు విజ్ఞప్తి మేరకు బాదం సుందరరావు బహూకరించారని తెలిపారు. ఈ పరికరాలు సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రాక్టికల్స్‌కు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం, సివిల్ శాఖాధిపతి ఆర్.రమేష్‌బాబు, అధ్యాపకులు దాత బాదం సుందరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా ఆసుపత్రి ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఆరిమిల్లి



.అత్తిలి- జూన్ 28(ప్రభాత వార్త) : :తణుకు జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తణుకు నియోజవర్గ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ఆస్పత్రి ద్వారా ప్రజలందరికీ అందుతున్న సేవలను, ఆస్పత్రి పరంగా ఉన్న ఇబ్బందులు , వివిధ కార్యక్రమాలను సూపరిండెంట్ ని అడిగి తెలుసు కున్నట్లు చెప్పారు. తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రజా ఆరోగ్యానికి ప్రాముఖ్యత ఇస్తుందని,గతంలో 2019లో చంద్రబాబు నాయుడు ఈ ఆసుపత్రిని ఏరియా ఆసుపత్రి నుంచి జిల్లా ఆసుపత్రి స్థాయికి పెంచడం జరిగిందని అన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు సౌకర్యాలు కానీ, భవనాలు కానీ గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలలో ఎటువంటివి అభివృద్ధి జరగలేదని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ హాస్పిటల్ ని జిల్లా స్థాయికి అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తణుకు పట్టణ ప్రజలకే కాకుండా జిల్లా ప్రజలందరికీ కూడా అన్ని సౌకర్యాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామనితెలిపారు. . హార్ట్ సమస్య ఉంటే ఎప్పుడైనా ఎవరికైనా గుండెపోటు వస్తే గంటలో ప్రాణాలు కాపాడడానికి ఇక్కడ అన్ని సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. ఈసీజీ చేసి దానికి సంబంధించినటువంటి ఇంజక్షన్ చేస్తే వారి ప్రాణాలు కాపాడడం జరుగుతుందని తెలిపారు. ఈ సౌకర్యం ఇక్కడ ఉందని దాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. క్యాన్సర్ పేషెంట్లకు సంబంధించి క్యాన్సర్ కీమో తెరపి చెంచుకొనే విధంగా సౌకర్యాలు ఉన్నాయన్నారు. మొదటి కీమోతెరపి వైద్యం చేయించుకుంటున్నవారు తర్వాత ఫాలో అప్ కీమా తెరపి కూడా ఉచితంగా ఈ ఆసుపత్రిలో ఉచితంగా చేయడం జరుగుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో జిల్లా ఆసుపత్రి స్థాయికి అనుగుణంగా ఇక్కడ సేవలు అన్ని అభివృద్ధి చేసే విధంగా అన్ని చర్యలు తీసుకుని దీనికి ఒక అభివృద్ధి కమిటీని కూడా ఏర్పరిచి సమన్వయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ నాయకులు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారులు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలి



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** పార్లమెంట్‌లో కేంద్రమంత్రి నితిన్ గడ్కరిని శుక్రవారం ఏలూరు ఎం.పీ పుట్టా మహేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రి కార్యాలయంలో వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎం.పీ మహేష్ కుమార్ కేంద్ర మంత్రి గడ్కరిని ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో గడిచిన ఐదేళ్ళల్లో రోడ్లు అధ్వాన పరిస్థితిని వివరించారు. వాటి మరమ్మతుల నిమిత్తం నిధులు మంజూరుకు తగు చర్యలు చేపట్టాలని కోరారు.దీనిపై కేంద్ర మంత్రి గడ్కరి సానుకూలంగా స్పందించారు.

# పట్టణం సమస్యలపై ఎమ్మెల్యే సమీక్ష



భీమవరం జూన్ 28 ప్రభతవార్త :ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు పశ్చిమ గోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు మున్సిపాలిటీలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో వివిధ పట్టనాభివృద్ధి కి సంబందించిన అంశాలు, త్రాగునీటి సమస్యలు, టిడ్కో ఇళ్ళ కేటాయింపు తదితర అంశాలపై సంబందిత శాఖాదిపతులతో సమీక్ష చేయడం జరిగింది. అదే విదంగా పట్టణానికి సంబందించి సానిటేషన్ క్రమబద్ధీకరించడానికి తగిన చర్యలు తీసుకోవలసినది గా, డ్రైనేజీ సిల్ట్ లను తొలగించవలసినదిగా అసిస్టెంట్ కమీషనర్ని ఆదేశించారు. అదేవిదంగా పట్టనాభివృద్ధికి సంబందించి రోడ్లను విస్తరింప చేయడం, రోడ్డు ఆక్రమణలను తొలగించడం తదితర ప్లానింగ్ విషయములను చర్చించడం జరిగినది. హౌసింగ్ లేఔట్ సంబందించి లబ్దిదారులకు సంబందించిన ప్లాట్లను వెంటనే లబ్దిదారులకు అందించేలా చర్యలు చేపట్టాలని హౌసింగ్ డిపార్టుమెంటును ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశం లో మునిసిపల్ కమీషనర్ ఎం.శ్యామల, ఎస్ ఈ, టిడ్కో, పీడీ హౌసింగ్ పిచ్చియ్య , అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ ఎ. శ్రీ విద్య, మునిసిపల్ ఇంజనీర్ పి.త్రినాధ రావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ పి.గౌరు, మునిసిపల్ రెవిన్యూ అధికారి పి.వి.రంగా రావు, టిడ్కో డిపార్టుమెంటు వారు, హౌసింగ్ డిపార్టుమెంటు వారు మరియు మునిసిపల్ అధికారులు హాజరయ్యారు.

## ఆధ్యాత్మికతతో పాటు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం: పాస్టర్ సామ్యూల్ జాన్సన్



పోడూరు, జూన్-28, ప్రభాతవార్త: ఆధ్యాత్మికతతో పాటు, అనారోగ్యంతో ఉన్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించడమే మా ధ్యేయమని గెడ్డం శామ్యూల్ జాన్సన్ అన్నారు. మండలంలోని పండితవిల్లూరు, ఇండియన్ పెంతుకోస్తు చర్చి ఐపీసీ చర్చి ఆవరణములో న్యూ-లైఫ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఏలూరు ఆశ్రమ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు మెడికల్ కాలేజీ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు శామ్యూల్ జాన్సన్ మాట్లాడుతూ పండిత విల్లూరు కేంద్రంగా చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలకు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు,గత ముప్పై సంవత్సరాలుగా సామాజికపరమైన సేవలు,ముఖ్యంగా కరోనా సమయంలో బాధితులకు నిత్యవసరాలు పంపిణీ, ప్రతి సంవత్సరం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ వారిచే ప్రత్యేక మెగా వైద్య శిబిరాలు, అనాధ పిల్లలకు ఆశ్రయం, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. చవ్వాకుల భరత్ మాట్లాడుతూ రెవ. శామ్యూల్ జాన్సన్ ఐపీసీ చర్చి ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీ యమన్నారు. గుత్తుల సాల్మన్ దొర మాట్లాడుతూ ఆధ్యాత్మిక జీవపు దాత దేవుడని, దేవుని తర్వాత భౌతికంగా ప్రాణదాతలు డాక్టర్లు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐపిసి పాస్టర్ జి.శామ్యూల్ మోర్స్, పాస్టర్ సదమళ్ళ మేరీ శాంతి, రవికుమార్, స్థానిక టిడిపి నాయకులు నెక్కంటి సుబ్బారాయుడు, నామాల ఫణీంద్ర, ఐపీసీ యూత్, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీర్ భరోసా పెన్షన్ విధిగా జులై 1 ఉదయం 6గంటలకు పంపిణీ




భీమవరం జూన్ 28 ప్రభాతవార్త :ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ జూలై 1 ఉదయం 6.00 గంటలకు ఎట్టి పరిస్థితుల్లో ప్రారంభం కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారులి .శుక్రవారం స్థానిక వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జూలై 1న పెన్షన్ల పంపిణీ ఏర్పాట్లుపై ఆర్డీవోలు, తాహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల తో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు 30వ తేదీనే బ్యాంకుల నుండి నగదును విత్ డ్రా చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పెన్షన్ల పంపిణీపై సిబ్బందికి శిక్షణ అందించాలని ఆదేశించారు. నగదును భద్రపరచడంలో ఏటువంటి నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. లబ్ధిదారులకు పింఛన్ అందించిన సమయంలో రసీదు తో ఫోటో, కరపత్రాన్ని కూడా అందజేయవలసి ఉంటుందన్నారు. అధికారుల సమన్వయంతో పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, జిల్లా అభివృద్ధి అధికారి కె.సి.హెచ్. అప్పారావు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ప్రసాద్, డిఆర్డిఏ పిడి యం.యస్.యస్.వేణు గోపాల్, డియల్డివో ఏ.వి.అప్పారావు, ఏపీవో టి.మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టాలి




వేలేరుపాడు:జూన్ 28 లిప్రభాత వార్త : సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథ) వేలేరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయిలో రైతు సమస్యలపై వెలేరుపాడు మండలం తాసిల్దార్ గారికి మరియు వేలేరుపాడు మండల ఎంపీడీవో గారికి వినతి పత్రాలను అందించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ జిల్లా నాయకులు గడ్డాల ముత్యాలరావు పార్టీ మండల కార్యదర్శి సోయం చంద్రరావు పార్టీ డివిజన్ నాయకులు కట్ట ముత్యాలరావు మాట్లాడుతూ వ్యాపారస్తులు అమ్ముతున్న నకిలీ విత్తనాలను అరికట్టాలని పోలవరం ప్రాజెక్టు ముంపుతో సంబంధం లేకుండా ప్రభుత్వమే రైతులందరికీ పూర్తి సబ్సిడీలతో ఉచితంగా విత్తనాలను అందించాలని రైతులు పండించిన పంటలకు గిట్టు బాటు ధరలు కల్పించాలని పోలవరం ప్రాజెక్టు ముంపులో లేని రామవరం మేడేపల్లి గ్రామ పంచాయతీల రైతులకు బ్యాంకులలో కొత్త వ్యవసాయ రుణాలు మంజూరీ చేయాలని వేలేరుపాడు మండల స్థాయిలో వ్యవసాయ మార్కెట్ ను మార్కెట్ను ఏర్పాటు చేయాలని దళారుల భారీ నుంచి రైతులను ఆదుకోవాలని 2014 .2015సం. ఆనాటి ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారు దపాల వారిగా రైతులు వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తానని హామీ ఇచ్చారు ఇప్పటివరకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతు రుణమాఫీలను మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రచనలు సమాజ చైతన్యానికి దివిటీలు



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** రచనలు సమాజ చైతన్యానికి దివిటీలని చింతలపూడి ఎమ్మెల్యే రోషన్‌కుమార్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేశారు. స్కూలు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మెట్టా నాగేశ్వరరావు రచించిన నేను కొన్ని సూఫీ సమయాలు ఒక ముసాఫీర్ ఆత్మగీతం అనే కవిత్వ సంపుటలను ఎమ్మెల్యే రోషన్‌కుమార్ ఆవిష్కరించారు. కవి నాగేశ్వరరావును ఎమ్మెల్యే రోషన్‌కుమార్ అభినందించారు.

## చిరు వ్యాపారాలతో యువత అభివృద్ధి చెందాలి



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** చదువుకున్న యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా చిరు వ్యాపారాలతో కుటుంబానికి తోడుగా ఉండాలని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అన్నారు. చింతలపూడి మండలం యర్రగుంటపల్లి గ్రామంలో శుక్రవారం ఫ్రెండ్లీ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను ఎమ్మెల్యే రోషన్‌కుమార్ ప్రారంభించారు. కరోనా కష్టకాలంలో చిరు వ్యాపారులు ఎంతో మందికి మిషన్ హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఆర్థిక సాయం అందించామని గుర్తు చేశారు. పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వంటిల్లు అందంగా, సౌకర్యంగా..



ఇంటి అలంకరణ అంటే.. హాలు, వరండా, పడకగది బాల్కనీ మాత్రమే కాదు.. వంటగది కూడా. ఎందుకంటే ఆడవాళ్లు ఎక్కువ సేపు గడిపేది అక్కడే. కాస్త ఆలోచిస్తే అందంగానే కాదు, సౌకర్యంగానూ మార్చుకోవచ్చు. అప్పుడే వంట శుచిగా, శుభ్రంగానే కాదు.. మనమూ ఆరోగ్యంగా ఉండొచ్చు.

వంటగదిలో గోడల రంగుల గురించి పెద్దగా పట్టించుకోం. కానీ, గ్రాస్‌గ్రీన్, పసుపు, గ్రే, బ్రీజీ బ్లూ, సాఫ్ట్‌గ్రే వంటివి ఎంచుకుంటే.. మనసుకి ఉత్తేజాన్ని కలిగిస్తాయి. గది చిన్నగా ఉన్నా విశాలంగా అనిపిస్తుంది. ఇక్కడ వాల్ ఆర్ట్ అంతగా నప్పదు. వంట సామాన్లు ఎన్ని ఉన్నా.. అవసరానికి ఏదో వెలితిగానే అనిపిస్తుంది. అలాగని ఇల్లంతా వస్తువులతో నింపేయకండి. ఎప్పుడో ఒకసారి వాడే పాత్రల్ని అక్కడి నుంచి తరలించి మరో చోట సర్దండి. పారదర్శకంగా ఉండే కంటైనర్లలో పోస్తే ఏ పప్పు ఎక్కడుందో ఇట్టే తీసుకోవచ్చు. అలానే మీరు వినియోగించే పదార్థాల పరిమాణాన్ని బట్టి వాటికి అవసరమైన డబ్బాలను ఎంచుకుంటే స్థలం సరిపోవడం లేదనే సమస్య ఉండదు.

ఇక, ఇప్పుడు పనిని సులువు చేసే మార్గాలెన్నో ఉన్నాయి. ఇందుకోసం గ్యాసు వెనక గోడపై జిడ్డు చేరకుండా లింట్ ఫ్రీ షీట్స్ దొరుకుతున్నాయి. వాటిని వేసుకుంటే త్వరగా శుభ్రం చేసేయొచ్చు. అలానే షెల్ఫ్ ర్యాకుల్లో వేసుకునేందుకు, ఆయిల్, వాటర్ ఫ్రీ, పేపర్స్‌ని ఎంచుకోండి. ఇవి అందంగా కనిపించడమే కాదు.. తరచూ మార్చాల్సిన అవసరమూ ఉండదు. టీ, కాఫీ పొడులూ, పంచదార వంటివాటితో పాటు పచ్చళ్లు, మసాలాలు వంటివాటిని వేడివేడిగా పెట్టే బదులు ఆర్గనైజింగ్ ట్రేల్లో పెట్టేస్తే సరి. అవసరమైనప్పుడు అన్నీ ఒకే చోట దొరికేస్తాయి. ఒద్దికగానూ ఉంటాయి. వంట గదికి అనుకుని బాల్కనీ ఉంటే. అక్కడ చిన్న చిన్న కుండీల్లో మనకు కావాల్సిన కొత్తిమీర, పాలకూర, పుదీనా వంటి మొక్కల్నీ పెంచుకోవచ్చు. ఇవి వేగంగా పెరుగు తాయి. తాజా ఆకులు వంటకాలకు రుచినీ పెంచుతాయి. □

**చెలి చిట్కా**

ధర్మోడైనమిల్ చికిత్స జారిపోయిన చర్మాన్ని బిగుతుగా చేస్తుంది. ఈ విధానంలో విశేషమైన మూలికలను తయారుచేస్తారు. ఎండిపోయిన తర్వాత ముఖాకృతిలో ఊడివస్తుంది. ఈ చికిత్సవల్ల వయస్సును పదినుండి 5 సంవత్సరములకు తగ్గినట్టు చేయవచ్చును. □

# సైక్లింగ్ సరి కొత్త విప్లవం..



**'మగరాయుడిలా ఆ సైకిల్ సంగతి నీకెందుకు' అప్పట్లో సైకిల్ అంటే సరదాపడే అమ్మాయిలకు ఇంట్లో ఇదే అనుభవం ఎదురయ్యేది. మగపిల్లలకు మాత్రమే సైకిల్ అని భావించేవారు. దీంతో తండ్రి, సోదరుడు లేదా భర్త నడిపితేనే సైకిల్‌పై కూర్చొని తన కలను ఆడపిల్ల తీర్చుకోవాల్సి వచ్చేది. అయితే సైకిల్ మహిళలూ నడపొచ్చు.** ఇది ఆమె హక్కు కూడా అనే పిలుపు మూడున్నర దశాబ్దాల క్రితం మొదలైంది. దీనికి తమిళనాడు పుదుక్కోటై జిల్లా వేదికైంది. చరిత్రలోనే ఇదొక సామాజిక ఉద్యమంగా నిలిచింది. ఈ ఘనత 'అరివోలి ఇయక్కం' ప్రాజెక్టును ప్రవేశపెట్టిన అప్పటి జిల్లా కలెక్టర్ షీలారాణి ఛుంకత్‌ది. సైకిల్ నేర్చుకొని ఆర్థిక పురోగతిని సాధించాలంటూ మహిళలందరిలో చైతన్యాన్ని నింపారీమె. 1980ల్లో ఆసక్తి ఉంటే అన్నయ్య లేదా తమ్ముడివద్ద ఆడపిల్లలు సైకిల్ నేర్చుకోవడం రహస్యంగానే జరిగేది.

ఆ తర్వాత నడపాలన్నా కూడా నిర్మానుష్యమైన ప్రాంతాలనే ఎంచుకోవాల్సి వచ్చేది. ఈ సంప్రదాయాన్ని మార్చాలనుకున్నారు షీలారాణి. అలా పుదుక్కోటై జిల్లాలో ప్రారంభమైంది. 'అరివోలి ఇయక్కం' ప్రాజెక్టు గ్రామీణ ప్రాంతాల మహిళలకు సైకిల్ శిక్షణనివ్వడానికి శిబిరాల ఏర్పాటుతోపాటు కో ఆర్డినేటర్స్‌ను నియమించారు. సైకిల్ తొక్కడం ద్వారా పొందే ప్రయోజనాలను మహిళలకు అవగాహన కలిగించడంలో జిల్లా యంత్రాంగం ఉత్సాహంగా పనిచేసింది. విద్య, ఉద్యోగం ఉపాధి వంటివి ఎలా సాధించొచ్చో పాటల రూపంలో కో ఆర్డినేటర్స్ అవగాహన కలిగించేవారు. స్వీయసామర్థ్యాలను పెంపొందించుకోవడంలో సైకిల్ శిక్షణ ఎలా ఉపయోగపడుతుందో చెప్పేవారు. సైకిల్ మహిళల హక్కు అనే పిలుపు అందరినీ మేల్కొనేలా చేసింది. దీంతో జిల్లా వ్యాప్తంగా నేర్చుకొని రహదారుల్లో ధైర్యంగా, స్వేచ్ఛగా సైకిల్ తొక్కుతూ తమ హక్కును ప్రదర్శించేవారు. ఒకరిద్దరితో మొదలైన ఈ ఉద్యమం ఏడాది తిరకుండానే లక్షమందికిపైగా చేరింది. ఉపాధ్యాయులు, నర్సులు, మహిళారైతులు, కూలీలు, విద్యార్థులు, గృహిణులు.. ఇలా అన్ని స్థాయులవాళ్లూ తాము సైతం అంటూ సైకిల్‌పై ప్రయాణించి సాధికారతను సాధించారు. ఈ 'సైక్లింగ్ మూవ్‌మెంట్' మహిళలందరిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించింది. అంతేకాదు. వీరందరికీ సొంతంగా సైకిల్ కొనుగోలుకు బ్యాంకు రుణాలు వచ్చేలా చేశారు షీలారాణి.

**మరవలేను...** సైక్లింగ్‌ను ఓ విప్లవంగా మార్చగలిగా.



లక్షలమంది శిక్షణపొంది జీవితంలో చక్రాన్ని తిప్పారు. విద్యార్థులు కాలేజీలకు, ఉద్యోగులు సొంతంగా సైకిల్‌పై ఆఫీసులకు వెళ్లడం మొదలైంది. రహదారుల్లో ఎక్కడ చూసినా మహిళలు సైకిళ్లపై కనిపించేవారు. గృహిణులు కూడా నిత్యావసర వస్తువులు తేవడానికీ దీన్నే ఉపయోగించేవారు. మొత్తంమీద మహిళలకు సైకిల్ సాధికారతను సాధించేలా చేయగలిగింది. 1992 మహిళాదినోత్సవానికి తమ సైకిల్ బాక్స్‌లో జాతీయపతాకాన్ని ఉంచి, బెల్ కొడుతూ వేలమంది మహిళలు చేసి ర్యాలీ మరవలేనిది. అదే ఏడాది 'అరివోలి' నేతృత్వంలో నిర్వహించిన ఎగ్జిబిట్ అయాన్-కం-కాంటెస్ట్‌లో వారమంతా 70వేల మందికి పైగా మహిళలు సైక్లింగ్‌లో తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఇది తమ హక్కు అన్నట్లుగా మహిళల కళ్లల్లో అప్పుడు తొణికిన ఆత్మవిశ్వాసం నాకింకా గుర్తుందంటారు షీలారాణి. □

# డిజైనర్ లాంగ్ ఫ్రాక్ నైటీస్



వంటింట్లో ఫలానా వస్తువు అయిపోయింది. అర్జెంటుగా కావాలి, కొద్దిగా తెచ్చిపెట్టండి. పిల్లలను కాస్త వ్యాను వరకూ ఎక్కించి రావొచ్చుగా. ఇలా ఏం అడిగినా కొన్నిసార్లు అవతలి నుంచి నువ్వేం చేస్తున్నావ్? నువ్వే వెళ్లొచ్చుగా' అనే సమాధానం వచ్చేస్తుంది. నేను నైటీలో ఉన్నా. దుస్తులు మార్చుకోవడానికి సమయం పడుతుంది అన్నామంటే చాలు..ఎప్పుడు చూడా ఆ నైటీనే! నైటీలో మడ్డిగా ఉండక.. చక్కగా రెడీ అవ్వొచ్చుగా.. అనేస్తుంటారు. అనడానికేం సులువుగా మాట అనేసానతరు.ఉదయాన్నే లేచి అందంగా ముస్తాబవుతూ కూర్చుంటే పనులెలా సాగుతాయి? ఎంత చకచకా కదిలినా ఆఖరి నిమిషం వరకూ ఊపిరి సలపనంత పని చేసుకోవడం సులువు..పనులు చేసుకోవడానికీ అనువుగా ఉంటుందని మనమేమో నైటీలు వేసుకుంటాం. వాటిని చూసి ఇదిగో రోజూ ఇలా ఏదో ఒక మాట అనిపించుకోవాలి. ఇంట్లో అనువేగానీ.. కొన్నిసార్లు బయటికి వెళ్లాల్సి సే మనకీ కష్టమే. అకస్మాత్తుగా ఎవరైనా ఇంటికి వచ్చినా ఆ దుస్తుల్లో కాస్త ఇబ్బందిగానే తోస్తుంది. అందుకే అప్పటికప్పుడు హడావుడిగా దుస్తులు మార్చుకుంటాం. ఈ ఇబ్బందులకు చెక్ పెడుతూ.. అన్ని అనుకూలంగా ఉండే నైట్‌వేర్ ఉంటే ఎంత బాగుంటుందో కదా! అయితే ఈ ' నైటీకమ్‌లాంగ్ ఫ్రాక్'లను ఓసారి చూసేయండి. నైటీలేకానీ డిజైనర్ లాంగ్ ఫ్రాకుల్లా కనిపిస్తాయం. ఫంక్షన్లకైతే వెళ్లలేం కానీ.. చక్కా అర్జెంటు పనులు చక్కబెట్టేసుకోవచ్చు. డ్రెస్ మార్చుకోవాలన్న బెడద ఉండదు. పని చేసుకోవడానికీ సౌకర్యం. భలేగున్నాయి కదూ! కాటన్, రేయాన్, సిల్క్.. కాలానికి తగ్గట్టుగా క్లాత్‌ను ఎంచుకుంటే చాలు. సౌకర్యంగా గడిపేయొచ్చు మీకూ నచ్చాయా? ఇంకేం ఓ నాలుగు తెచ్చేసుకుంటే సరి.











# సగ్గుబియ్యం హల్వా

దహీ.. కేసర్..కోవాతోపాటు పొటాటో తోనూ కలసిపోతుంది. ఈవెనింగ్ స్నాక్ అవుతుంది. లంచ్‌లో మెయిన్ కోర్స్ అవుతుంది. భోజనం తర్వాత డెజర్ట్‌గానూ సర్దుకుపోతుంది. అలాంటి సగ్గుబియ్యంతో సాబుదానా హల్వా చేద్దామిలా ! తయారీకి కావాల్సిన

**పదార్థాలు :** సగ్గు బియ్యం- కప్పు, చక్కెర- కప్పు, నెయ్యి- 3 టేబుల్ స్పూన్‌లుఫుడ్ కలర్-చటికెడు, ఏలకుల పొడి-అర టీస్పూన్, జీడిపప్పు-2 టేబుల్ స్పూన్, పాలకొవా-టేబుల్ స్పూన్‌లు లేదా చిక్కటిపాలు కప్పు, నీరు-2 కప్పులు.



**తయారీ విధానం :** సగ్గు బియ్యాన్ని కడిగి నీరు పోసి ప్రెషర్ కుక్కర్‌లో రెండు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. బాణలిలో నెయ్యి వేడి చేసి జీడిపప్పు, కిస్‌మిస్‌లను వేయించాలి. వేగిన జీడిపప్పు, కిస్‌మిస్‌ను తీసి పక్కన పెట్టి అదే బాణలిలో ఉడికిన సగ్గుబియ్యం, చక్కెర, ఫుడ్ కలర్ వేసి, కలుపుతూ ఉడికించాలి. మిశ్రమం దగ్గరయ్యేటప్పుడు పాల కోవా వేసి కలపాలి.లేకపోతే పాలు పోసి, ఏలకుల పొడి వేసి దగ్గరయ్యే వరకు కలుపుతూ ఉడికించాలి. చివరగా వేయించిన జీడిపప్పు, కిస్‌మిస్‌లను వేసి కలిపితే సాబుదానా హల్వారెడీ. □

**ఆరోగ్య భాగ్యం**



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**వ్యాధి లక్షణాలు :** దీనివల్ల వ్యాధి లక్షణాలు వ్యాధి తీవ్రతను బట్టి మారుతూ ఉంటాయి. ఆయాసం, పడుకున్న ఛాతీలో బరువుగా ఉండడం, ఛాతీనొప్పి, వళ్ళునొప్పులు, జ్వరం ఆగి ఆగి రావడం, వికారం, వాంతులు, త్రేన్పులు, రోగి సన్నబడి కుష్కించిపోవడం, ఎక్కిళ్ళు, పై భాగం కడుపు దగ్గర బరువుగా ఉండడం, గుండె జబ్బులు, దగ్గు, ఆహారం మ్రింగలేక పోవడం, బ్రాంభియల్ బ్రీతింగ్ ఉంటుంది. మెడ నరాలు ఉబ్బి ఉంటాయి. ఫ్లూరాలో కూడా సీరస్ ద్రవం చేరి ఫ్లూరల్ ఎఫ్యూజన్ ఉంటుంది. అసైటిస్, లివర్‌వాపు, పల్స్‌లో ప్రెషర్‌లో తేడా, బ్రాంభియల్ బ్రీతింగ్, ఛాతీలో సరసరలు, పెరికారినడయల్ గబలంగ్, కొలాప్స్, మాయోకారినడయల్ ఇన్‌ఫ్రాక్చన్ ఉంటుంది. కార్డియో మెగాలీ ఉంటుంది. గుండె దడ, గుండె కొట్టుకోవడంలో లోపాలుంటాయి. వ్యాధి లక్షణాలు వెల్లగా ఏర్పడతాయి.

ధొరాక్స్, ఫ్లూరసీ, న్యూమో ధొరాక్స్, సయానోసిస్, వెంట్రిక్యులార్ హైపర్‌ట్రోఫీ, కార్డియస్ అరెస్ట్ వంటి అనేక కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**మూడవ రకం కన్‌స్ట్రిక్టివ్ పెరికార్డైటిస్ :** ఫైనరబోసిస్ వల్ల కేసియేటింగ్ గ్రాన్యులోమాటస్

## కార్డియో వాస్క్యులార్ ట్యూబిర్క్యులోసిస్-2

వ్యాధి నయమయ్యేటప్పుడు ఇది వస్తుంది. 2/3 మందిలో రెండు సంవత్సరాలకు కాని ఇది ఏర్పడదు. పెరికార్డియం రెండు పొరలు మందమెక్కి ఒక దానితో ఒకటి కలిసి అతుక్కొని వుంటాయి. దీనివల్ల పెరికారినడయల్ కవటీ సన్నబడుతుంది. దీనివల్ల గుండె, పెద్ద దమనుపై కన్‌స్ట్రక్టివ్ స్కార్ ఏర్పడుతుంది. దీనివల్ల దయాస్టలిటిక్ రిలాక్సేషన్‌లో మార్పు ఉంటుంది. వెంట్రికిల్స్ వ్యాకోచిస్తాయి. దీనివల్ల బి.పి (బ్లడ్‌ప్రెషర్) పెరుగుతుంది. మెడ నరాల ఉబ్బి ఉంటాయి. ఇవి ముసలి వారిలో ఎక్కువగా కన్పిస్తుంది. ముఖ్యంగా 5-75 సంవత్సరాల మధ్యవారిలో వస్తుంది. 11-30 సంవత్సరాల వారిలో కూడ వచ్చే అవకాశం ఉంది. మగవారిలో కన్నా ఆడవారిలో 3:1 ఎక్కువ. వీనస్ ప్రెషర్ ఎక్కువవడం వల్ల లివర్స్, స్లీపన్‌అబ్డామిన్‌లోని నరాలు ఉబ్బుతాయి. జలోదరం వస్తుంది సర్వైకల్ వెయిన్స ఊపిరి తీసునప్పుడు ఉబ్బుతాయి. దీన్నే కుష్‌మల్స్ సైన్ అంటారు.

**వ్యాధి లక్షణాలు :** నిదానంగా వ్యాధి లక్షణాలేర్పడతాయి. జలోదరం, (అసైటిస్). ఫ్లూరల్ ఎఫ్యూజన్, ఆయాసం, లివర్ వాపు, బిపి గుండెల్లో తేడా, ముఖం, పాదాలు వాపు, పొట్ట ఉబ్బరించి ఉంటాయి. కుడి ప్రక్క డొక్కలో కడుపునొప్పి, ఫ్లూవల్ ఎఫ్యూజన్, ఛాతీ నొప్పి, గుండె కొట్టుకునే విధానంలో లోపం, పల్స్‌లో తేడా, ఛాతీలో సరసరలుంటాయి.

**వ్యాధి నిర్ధారణ పరీక్షలు:** ఇసిజి, ఎక్స్‌రే (లంగ్ ఇన్ఫెక్షన్, పెరికారినడయల్ కాల్సిఫికేషన్), ఎలక్ట్రో కార్డియో గ్రామ్, ఎకో కార్డియోగ్రామ్. కార్డియాక్ కాధటరైజేషన్, ట్యూబర్క్యులిన్ టెస్ట్, ఎండో మయోకారినడయల్ బయాప్సీ, సిటి.ఎమ్.ఆర్ఐ స్కానింగ్ రక్త పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ చేయాలి.

**కాంప్లికేషన్స్:** కార్డియోమయోపతీ, కంజెస్టివ్ హార్ట్ ఫెయిల్యూర్, ఎపిడిడైమిస్, లారింజైటిస్, కిడ్నీ, బ్లాడర్ ఇన్ఫెక్షన్స్, టిబి ఎంటరైటిస్, టాక్సేమియా, మయోకార్డైటిస్, మయోకార్డియల్ డిజనరేషన్, న్యూమో

**వ్యాధి చికిత్స:** వైద్య పర్యవేక్షణలో జరగాల్సి ఉంటుంది. ఇన్ఫెక్షన్ ఎక్కువగా లేనప్పుడు ఎక్కువ కేసుల్లో చికిత్స 9-12 నెలలు తీసుకోవాల్సి ఉంటుంది. ఆక్టివ్ డిసీ.జ్ ఉండి సెకండరీ ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు వైద్య చికిత్సకు టైమ్ పడుతుంది. జీవితాంతం మందులు (ఆంటి ట్యూబర్క్యులర్) వాడాల్సి ఉంటుంది.

**సైడ్ ఎఫెక్ట్స్:..** 1. లివర్ ప్రాబ్లమ్స్ (వికారం, దురదలు, జ్వరం, చర్మం పసుపు వర్ణంలో ఉండడం) 2. కంటి సమస్యలు- చూపులో తేడా, ఆంధ్యత్వం 3. న్యూరో సమస్యలు-తిమ్మర్లు, చచ్చుగా ఉండడం, న్యూరోపల్ తరచూ స్కానింగ్

# నవ్వుతూ మాట్లాడితే అంత అలుసా?

నాయకత్వ స్థానాల్లో ఉన్న చాలామంది మహిళలు ఈ లైకబిలిటీ అనే ఉచ్చులో పడుతుంటారు. అందరిలో మంచివాళ్లగా పేరొందాలనుకునే తాపత్రయమే ఇది. అయితే, నాయకత్వం అంటే అదొక్కటే కాదు కదా! అవసరమైనప్పుడు కచ్చితత్వంతోనూ, డిమాండింగ్‌గానూ ఉండాలి.



కచ్చితత్వంతో ఉండడానికీ, అందరూ ఇష్టపడేలా ఉండడానికీ మధ్య సన్నని వనయత్యాసం ఉంటుడి. కచ్చితత్వంతో ఉండడానికీ, అందరూ ఇష్టపడేలా ఉండడానికీ మధ్య సన్నని వ్యత్యాసం ఉంటుంది. మహిళా నాయకురాలిగా ఈ రెండింటినీ సమన్వయం చేసుకోవడం సవాలే.

ఎందుకంటే ఎక్కడ మన గురించి చెడుగా అనుకుంటారో అనే భయం. దాంతో బృంద సభ్యులే ఇలా ఇబ్బందికర కామెంట్లు చేస్తున్నా ఏమీ అనలేకపోతారు. ముందు మీరు ఎలాంటి సంశయాలు లేకుండా వాళ్లతో నేరుగా మాట్లాడండి.టీమ్ సభ్యులు ఎలా ప్రవర్తించాలనే విషయాన్ని వాళ్లకు అర్థమయ్యేలా చెప్పండి. మీ మధ్య ఆరోగ్యకరమైన హద్దులూ పెట్టుకోండి. వాటిని వాళ్లు దాటకుండా చూడండి. అప్పుడే మీరు పనిచేయగలుగుతారు. వాళ్లతోనూ పనిచేయించ గలుగుతారు. ఎన్ని చెప్పినా వాటిని పాటించని వాళ్లూ ఉంటారు. అటువంటి వాళ్లను ఎలా డీల్ చేయాలన్నది ముందే ఆలోచించు కోవాలి. దానివల్ల ఇలాంటివి మరెప్పుడైనా ఎదురైతే తేలిగ్గా ఎదుర్కో గలుగుతారు. దాన్ని చూసైనా మిగతా వారు జాగ్రత్తగా, హుందాగా మసలుకుంటారు. □

**ఆధ్యాత్మికం**

# మహాభారతము


**వృషపర్వుడు రాక్షసరాజు.** ఆయన వద్ద పురోహితుడు శుక్రాచార్యుడు. రాకుమార్తె శర్మిష్ఠ, శుక్రాచార్యుని కుమార్తె దేవయాని. ఒక రోజు కొందరు చెలికత్తెలతో కలిసి శర్మిష్ఠ, దేవయాని వనవిహారానికి వెళ్లి ఒక కొలనులో స్నానం చేస్తుండగా పెద్ద సుడిగాలి వచ్చి వారి వస్త్రాలన్నీ చిందర వందరగా ఎగిసి పడ్డాయి. వారంతా నీళ్ళలో నుండి త్వరత్వరగా బయటికి వచ్చి ఎవరికి ఏ వస్త్రం దొరికితే దాన్ని ధరించారు. రాజకుమారి శర్మిష్ఠ దేవయాని దుస్తుల్ని ధరించింది. రాకుమారి శర్మిష్ఠ వస్త్రాలే. వాటిని ధరించటానికి ఇష్టపడని దేవయాని శర్మిష్ఠతో 'నేను బ్రాహ్మణ కన్యను, నీకు పూజ్యురాలను. నీవు కట్టిన మలిన వస్త్రాన్ని నేను కట్టుకోను అనింది. శర్మిష్ఠ కోపంతో, నా తండ్రి రాజు, నీ తండ్రి నా తండ్రిని ఆశ్రయించి బ్రతుకుతున్నాడు, అని అంటూ దేవయానిని ప్రక్కన ఉన్న పాడుబడిన బావిలోకి తీసి వెళ్లింది. వేటకై వచ్చిన యయాతి దేవయానిని బావిలో నుంచి తీసి రక్షించి వెళ్లిపోయాడు. దేవయాని పట్టణంలోకి పోవటానికి ఇష్టపడక అక్కడే కూర్చొన్నది. విషయాన్నంతా తెలుసుకొని శుక్రాచార్యుడు వచ్చి, గొప్ప యజ్ఞాలు చేసిన వారికన్నా కోపం లేనివాడే ఉత్తముడు శర్మిష్ఠపై కోప్పడక ఇంటికి వెళదాం రా' అన్నాడు. వృషపర్వుడు వచ్చి దేవయానితో, ' నీ కోరికేమో చెప్పు, నెర వేరుస్తాను, అన్నాడు దేవయానితో శర్మిష్ఠతో కలిసి వేయి మంది దాసీలు కావాలని దేవయాని కోరింది. శర్మిష్ఠ ఆమెకు దాసి అయింది. (పుటలు 40-43-ఆదిపర్వము) శ్రీ మదాంధ్ర మహాభారతం రామకృష్ణ మఠం. వ్యాస భగవానుడు ఏ గొప్ప సత్యాన్ని, నీతిని నేర్పుతున్నాడో గమనించారా? కులాన్ని గూర్చి అహంకరించరాదు, హోదాను బట్టి విర్ర వీగరాదు, యజ్ఞ యాగాదులను చేయుటకన్నా కోపాల్ని వదలటం శ్రేష్ఠం. ఏ కులస్తులైనా, ఎంత అధికారమున్న వారైన కర్మఫలితాన్ని అనుభవించక తప్పదు. పిల్లలు తప్పువారిని సమర్థించక వృషపర్వుని వలె, శుక్రాచార్యుని వలె వారికి తగిన విధంగా బుద్ధి చెప్పి సరిదిద్దాలి. ఇలాంటి వందల కథలను మనకు అందిస్తుంది మహాభారతం.

- రాచమడుగు శ్రీనివాసులు

# నలుపు పోయేదెలా..

చెమట. జననేంద్రియాలు, బాహుమూలల్లో ఈ సమస్య మరీ ఎక్కువ. సరిగా శుభ్రం చేయకపోతే దుర్వాసననే కాదు ఇన్‌ఫెక్షన్లూ తోడై ఆ భాగం నల్లగా మారుతుంది. సమస్య తీరాలా.. చిట్కాలివిగో..

చెంచా బేకింగ్ సోడాకు తగినన్ని నీళ్ల పేస్టులా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్న చోట స్క్రబ్ చేసి ఆరాక చల్లటి నీటితో కడిగితే సరి. లేదా నిమ్మచెక్కపై వంటసోడా వేసి నల్లగా ఉన్నచోట రుద్దితే సహజ బ్లీచ్‌గా పనిచేసి, చెడువాసననూ దూరం చేస్తుంద.



✦ రెండు చెంచాల యాపిల్ సెడార్ వినెగర్‌కు అరచెంచా బేకింగ్ సోడా కలపాలి. ఈ మిశ్రమాన్ని నల్లగా ఉన్న ప్రాంతాల్లో రాయాలి. ఐదునిమిషాలాగి శుభ్రం చేయాలి. ఇది సహజ క్లెన్సర్‌గా పనిచేసి మృతకణాలను తగ్గిస్తుంది.

✦ప్రతి బ్యూటీ ఉత్పత్తుల్లో ఆలివ్ ఆయిల్‌ను విరివిగా వాడుతుంటారు కదా! అయితే రెండుచెంచాల బ్రౌన్‌షుగర్‌కి చెంచా ఆలివ్‌నూనెను కలిపి నలుపున్నచోట ఐదునిమిషాలు స్క్రబ్ చేయాలి. ఆరాక చల్లటి నీటితో శుభ్రం చేస్తే సరి.

# నేడే విశ్వ సమరం




## టి-20 ప్రపంచ విజేత ఎవరు?

### భారత్, దక్షిణాఫ్రికా మధ్య భీకర పోరు

### తుది అంకానికి వరల్డ్ కప్ 9వ ఎడిషన్

**న్యూఢిల్లీ:** క్రికెట్ సామ్రాజ్యంలో విశ్వ విజేతకై భీకర పోరు జరగనుంది. నేడు భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య వరల్డ్ కప్ ఫైనల్ పోరుకు సిద్ధమైంది. దీంతో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9 టోర్నీ తుది అంకానికి చేరుకోనుంది. బార్బడోస్ వేదికగా 29వ తేదీ రాత్రి 8 గంటలకు ఫైనల్లో మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇందులో అమీతుమీ తేల్చుకునేందుకు టీమిండియా, దక్షిణాఫ్రికా సంసిద్ధులయ్యాయి. వీరిలో ఎవరు ప్రపంచ ఛాంపియన్ ఎవరనేది ఉత్కంఠత నెలకొంది. కాగా ఐసిసి టి-20 వరల్డ్ కప్ టోర్నీలు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకూ 8 ఎడిషన్లు పూర్తయ్యాయి. ప్రస్తుతం 9వ ఎడిషన్ కొనసాగుతోంది. పూర్తయిన 8 ఎడిషన్లలో భారత్ ఒక్కసారి మాత్రమే ఛాంపియన్‌గా నిలిచింది. రెండోసారి వరల్డ్ కప్‌ను మళ్లీ సాధించుకోలేకపోయింది. టి-20 వరల్డ్ కప్ టోర్నీలు ప్రారంభమైనప్పటి నుండీ 8 ఎడిషన్లలో టీమిండియా తన మొదటి మ్యాచ్‌ల్లో ఓటమి కంటే అత్యధిక పర్యాయాలు విజయాలతోనే ప్రారంభమయ్యాయి. టీమిండియా ప్రపంచ కప్ గెలిచి 13 ఏళ్లు అవుతుంది. 2011లో భారత్ చివరిసారిగా ప్రపంచ కప్ సాధించింది. గత ఏడాది వన్డే వరల్డ్ కప్‌లో ఫైనల్స్‌కు చేరినా ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలై రన్నరప్‌గా నిలిచింది. టి 20 వరల్డ్ కప్ విషయానికి వస్తే పొట్టి ప్రపంచ కప్‌ను టీమిండియా 2007 ఆరంగేట్రం ఎడిషనల్‌లో సాధించింది. ఆ తర్వాత 2014 సంవత్సరంలో జరిగిన ప్రపంచ కప్ టోర్నీలో ఫైనల్‌కు చేరినా శ్రీలంక చేతిలో ఓటమిపాలై అప్పుడు కూడా రన్నరప్‌తో సరిపెట్టుకుంది. మళ్లీ ఇన్నాళ్లకు భారత్‌కు విశ్వ కప్‌ను గెలిచే అవకాశం వచ్చింది. ప్రస్తుత టి 20లో భారత్‌ను విశ్వ విజేతగా నిలపాలని రోహిత్ నాయకత్వంలోని భారత్ టీమ్ గట్టి పట్టుదలతో ఉంది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను చిత్తు చేసి 13 ఏళ్ల విశ్వ విజేతగా నిలవాలని టీమిండియా గట్టి పట్టుదలతో ఉంది. భారత్ జట్టు ఈ టోర్నీలో ఇప్పటి వరకూ అజేయ జట్టుగా కొనసాగుతోంది. అయితే సూపర్-8లో భారత్ కెనడాతో ఆడాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. తదుపరి రెండో సెమీస్‌లో ఇంగ్లండ్‌ను 68 పరుగుల తేడాతో చిత్తు చేసి టీమిండియా ఫైనల్‌కు చేరింది. ఇక దక్షిణాఫ్రికా విషయానికి వస్తే ఈ జట్టు వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరడం ఇదే మొదటిసారి. 1992లో తొలి వన్డే కప్ ఆడిన సఫారీలు ఆ తర్వాత 8 వన్డే ప్రపంచకప్‌లు, 9 టీ 2 ప్రపంచ కప్‌లు ఆడితే తొలిసారి 2024, 9వ ఎడిషన్‌లో ఫైనల్‌కు అర్హత సాధించింది. 33 ఏళ్ల తమ పరిమిత ఓవర్ల క్రికెట్ చరిత్రలో లభించిన తొలి అవకాశాన్ని సఫారీలు అందిపుచ్చు కోవాలని తహతహలాడుతున్నారు. వరల్డ్ గెలవడం దక్షిణాఫ్రికన్ల చిరకాల కోరికగా మిగిలిపోయింది. ఇదిలా ఉంటే మార్క్రమ్ నేతృత్వంలోని దక్షిణాఫ్రికా తొలి సెమీ ఫైనల్లో పలు సంచలనా లకు కారణమైన ఆఫ్గనిస్థాన్‌పై ఘన విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. ఈ టోర్నీలో ఇప్పటి వకూ ఆడిన 8 మ్యాచ్‌లోల్లోన వరుస విజయాలు సాధించిన దక్షిణాఫ్రికా అజేయ జట్టుగా కొనసాగుతోంది.




## ఒక్క రోజే 525 పరుగులతో

# వరల్డ్ రికార్డ్ బ్రేక్

### డాషింగ్ స్టార్ షఫాలీ వర్మ 205తో విధ్వంసం

### చరిత్రను తిరగరాసిన భారత్ అమ్మాయిలు

**న్యూఢిల్లీ:** టీమిండియా మహిళల జట్టు యంగ్ బ్యాటర్ షఫాలీ వర్మ విధ్వంసంతో వరల్డ్ రికార్డ్ క్రియేట్ చేసింది. మహిళల టెస్ట్ మ్యాచ్‌లో ఒక్క రోజులో 4 వికెట్ల నష్టానికి అత్యధికంగా 525 పరుగులతో భారత్ అమ్మాయిలు చరిత్రను తిరగరాశారు. 2002లో బాంగ్లాదేశ్‌పై శ్రీలంక 9 వికెట్ల నష్టానికి 509 పరుగులు స్కోర్ చేయడంతో రికార్డు బద్దలైంది. దీన్ని అధిగమించి భారత్ తొలి రోజే 525 పరుగులు చేసింది. చెన్నై వేదికగా చెపాక్ స్టేడియంలో దక్షిణాఫ్రికాతో శుక్రవారం ప్రారంభమైన ఏకైక టెస్టు మ్యాచ్‌లో మహిళల క్రికెట్‌లోనే డాషింగ్ ఓపెనర్ షఫాలీ అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీ సాధించింది. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా బౌలర్లను ఉతికి ఆరేస్తూ ఆమె 197 బంతుల్లో 205 పరుగులు, 23 ఫోర్లు, 8 సిక్స్‌లతో చెలరేగిపోయింది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా బ్యాటర్ అనటెల్ 248 బంతుల రికార్డ్‌ను షఫాలీ బ్రేక్ చేసింది. కాగా టీమిండియా నుండి టెస్టుల్లో డబుల్ సెంచరీ సాధించిన రెండో బ్యాటర్‌గా నిలిచింది. 2002లో అప్పటి భారత్ కెప్టెన్ మిథాలీ రాజ్ ఈ మార్క్ అందుకుంది. అంటే దాదాపు 22 ఏళ్ల తర్వాత మహిళల క్రికెట్‌లో టీమ్ ఇండియా బ్యాటర్ డబుల్ సెంచరీ కొట్టింది. ఇక షఫాలీ ఓవరాల్‌గా మహిళా క్రికెట్‌లో టెస్టు డబుల్ సెంచరీ సాధించిన 10వ బ్యాటర్‌గా నిలిచింది. ఇక వన్డే సిరీస్‌లో రెండు సెంచరీలతో మెరిసిన మరో ఓపెనర్ స్మృతి మంధాన శతక గర్జన చేసి రఫ్ఫాడించింది. షఫాలీతో కలిసి స్కోర్ బోర్డును ముందుకు నడిపించింది. ఈ మ్యాచ్‌లో మంధాన 161 బంతుల్లో 149 పరుగులు, 26 ఫోర్లు, 1 సిక్స్‌తో అదరగొట్టింది. అయితే ఒక్క పరుగు తేడాతో కెరీర్‌లో తొలి 150 పరుగులు మిస్ చేసుకుంది. వీరిద్దరూ తొలి వికెట్‌కు 292 పరుగుల భారీ భాగస్వామ్యం నిర్మించారు. ఇది మహిళల టెస్టు క్రికెట్‌లో అత్యధిక తొలి వికెట్ పార్టనర్‌షిప్ కావడం విశేషం. ఇక క్రీజులో హర్మన్ ప్రీత్ సింగ్ 42 పరుగులు, రీచా ఘోష్ 43 పరుగులు, జెమీమా రోడ్రిగ్స్ 55 పరుగులు చేసి జట్టు స్కోరును పెంచడంలో కీలకంగా వ్యవహరించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో దిల్మి టక్కర్ 2 వికెట్లు, క్లర్క్ 1 వికెట్‌ను పడగొట్టారు.

## పోర్చుగల్‌పై జార్జియా విజయం

### ముగిసిన యూరోకప్ లీగ్ దశ మ్యాచ్‌లు



**న్యూఢిల్లీ:** యూరో కప్ ఫుట్‌బాల్ టోర్నీలో పాల్గొంటున్న తొలి సారే జార్జియాజట్టు నాకౌట్ దశకు అర్హత సాధించింది. దీంతో యూరో టోర్నీ లీగ్ దశ మ్యాచ్‌లన్నీ పూర్తయ్యాయి. గ్రూప్ ఎఫ్‌లోభాగంగా జర్మనీలోని గెల్‌సెస్ కిర్చెస్‌లో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో జార్జియా 2-0 గోల్స్ తేడాతో 2016 ఛాంపియ్ పోర్చుగల్ జట్టుపై సంచలన విజయం నమోదు చేసింది. రెండో నిముషంలోనే క్వరాత్‌స్కెలియా గోల్‌తో జార్జియా 1-0తో ఆధిక్యతను సంపాదించింది. ఆ తర్వాత 57వ నిముషంలో లభించిన పెనాల్టీ కిక్‌ను మికడ్జె లక్ష్యాన్ని చేర్చడంతో జార్జియా ఆధిక్యం 2-0కు పెరిగింది. ఆ తర్వాత ఈ ఆధిక్యాన్ని కాపాడుకున్న జార్జియా విజయాన్ని ఖాయం చేసుకుంది. పోర్చుగల్ దిగ్గజ ప్లేయర్, కెవేటన్ క్రిస్టియానో రొనాల్డో 66 నిముషాల పాటు ఆడి ఆ తర్వాత మైదానం వీడాడు. రోనాల్డోను పక్కా ప్రణాళికతో కట్టడి చేయడంలో జార్జియా డిఫెండర్లు సఫలమయ్యారు. జార్జియా చేతిలో ఓడినపపటికీ ఇదే గ్రూప్‌లో ఆడిన తొలి రెండు మ్యాచ్‌ల్లో నెగ్గిన పోర్చుగల్ కూడా ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. గ్రూప్ ఎఫ్‌లోని మరో మ్యాచ్‌లో టర్కీ 2-1తో చెక్ రిపబ్లిక్‌ను ఓడించి నాకౌట్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. కాగా యూరో కప్ ఫుట్‌బాల్ టోర్నీ లీగ్‌దశ మ్యాచ్‌లన్నీ పూర్తికావడతో ఈ నెల 29నుండి ప్రిక్వార్టర్ ఫైనల్స్ జరుగనున్నాయి.

## ప్రపంచకప్‌లో రోహిత్ సూపర్ రికార్డ్

**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ప్రపంచ కప్‌లో సూపర్ రికార్డు సాధించాడు. ఐసిసి టి20 వరల్డ్ కప్ చరిత్రలోనే నాకౌట్ మ్యాచ్‌లో అర్ధ శతకం బాదిన తొలి భారత కెప్టెన్‌గా అరుదైన ఘనతను అందుకున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ కప్, 9వ ఎడిషన్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన రెండో సెమీ ఫైనల్ మ్యాచ్‌లో 68 పరుగుల తేడాతో టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ పోరులో రోహిత్ శర్మ 39 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌ల సాయంతో 57 పరుగులతో హాఫ్ సెంచరీ బాదాడు. దీంతో టి20 వరల్డ్ కప్ నాకౌట్ మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ నమోదు చేసిన మొట్ట మొదటి టీమిండియా సారధిగా నిలిచాడు. 2007 టి20 ప్రపంచకప్ సెమీ ఫైనల్‌లో అప్పటి టీమిండియా కెప్టెన్ ధోనీ 21 బంతుల్లో 36 పరుగులు చేశాడు. ఇప్పటి వరకూ నాకౌట్ మ్యాచ్‌ల్లో భారత్ కెప్టెన్ చేసిన అత్యధిక స్కోర్ ఇదే. ఇప్పుడు రోహిత్ శర్మ ఆ రికార్డును బ్రేక్‌చేశాడు. అలాగే అంతర్జాతీయ టి 20ల్లో అత్యధిక విజయాలు మోదు చేసిన కెప్టెన్‌గాను రోహిత్ శర్మ రికార్డు సృష్టించి తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలోనే అతడు బాబర్ అజామ్ రికార్డును అధిగమించాడు. ఇప్పటి వరకూ 61 మ్యాచ్‌లకు కెప్టెన్సీ వహించిన రోహిత్ శర్మ 49 మ్యాచ్‌ల్లో జట్టును గెలిపించాడు. బాబర్ అజామ్ 85 మ్యాచ్‌ల్లో 48 విజయాలు అందుకున్నాడు. ఇక టి20 వరల్డ్ కప్ చరిత్రలో అత్యధిక సిక్స్‌లు కొట్టిన తొలి టీమిండియా బ్యాటర్‌గా కూడా రోహిత్ శర్మ నిలిచాడు. టి 20 ప్రపంచ కప్‌లో ఇప్పటి వరకూ ఈ హిట్ మ్యాన్ 50 సిక్స్‌లు బాదాడు. కాగా టీమిండియా కెప్టెన్‌గా రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌లో 5 వేలపరుగుల మార్క్‌ను టచ్‌చేశాడు. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ 12,883 పరుగులతో అగ్రస్థానంలో నిలిచాడు. ధోనీ 11,307 పరుగులు, మహ్మద్ అజారుద్దీన్ 8,095 పరుగులు, గంగూలీ 7,643 పరుగులతో రోహిత కన్నా ముందున్నారు.

## పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ యువ అథ్లెట్ కిరణ్




**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ యువ అథ్లెట్ కిరణ్ పహల్ అర్హత సాధించింది. జాతీయ ఇంటర్ స్టేట్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా పంచకులలో జరిగిన మహిళల 400 మీటర్ల రేసును 50.92 సెకన్లలో ముగించడం ద్వారా విశ్వ క్రీడల బెర్తు దక్కించుకుంది. ఇదే పోటీలో పాల్గొన్న దేవి అనిబ 53.44 సెకన్లలోను, స్నేహ 53.51 సెకన్లలోను వరుసగా తర్వాతి స్థానాల్లో నిలిచారు. 400 మీటర్ల విభాగంలో అర్హత మార్క్‌ను 50.95 సెకన్లగా నిర్ణయించగా, కిరన్ తన వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన కనపరిచింది.


# అత్యంత విలువైన బ్రాండ్‌గా టాటా..

**ముంబై, జూన్ 28:** దేశంలోనే అత్యంత విలువైన బ్రాండ్‌గా టాటా అగ్రస్థానంలో నిలిచింది. బ్రాండ్ ఫైనాన్స్ ఇండియా నుంచి వెలువడిన 2024 నివేదిక ప్రకారం గతేడాదితో పోలిస్తే 9శాతం వృద్ధితో 28.6 బిలియన్ డాలర్ల బ్రాండ్ విలువతో టాటా గ్రూప్ మొదటి స్థానం దక్కించుకుంది. ఐపిఎల్ స్పాన్సర్‌షిప్ ద్వారా టాటా గ్రూప్ చాలా లాభపడింది. ఐపిఎల్‌లో టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించడం ద్వారా టాటా బ్రాండ్ విలువ గతంతో పోలిస్తే పెరిగిందని అంచనా వేస్తున్నారు. వివిధ బ్రాండ్‌ల విలువపై పరిశోధన, సలహా సేవలను అందించే బ్రాండ్ ఫైనాన్స్ కంపెనీ నివేదిక విడుదల చేసింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ని స్పాన్సర్ చేయడం ద్వారా టాటా బ్రాండ్ విలువ 9 శాతం పెరిగిందని అంచనా వేసింది. ఒక భారతీయ బ్రాండ్ విలువ దాదాపు 30 బిలియన్ డాలర్లకు చేరుకోవడం ఇదే తొలిసారి. ఇండియన్ మార్కెట్లో టాటా తర్వాత అత్యంత విలువైన బ్రాండ్ ఇన్ఫోసిస్ నిలిచింది. గత యేడాది ఐటి రంగం మందగించినప్పటికీ, ఇన్ఫోసిస్ బ్రాండ్ విలువ 9శాతం పెరిగి 14.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. బలమైన భారత ఆర్థిక వ్యవస్థ ఇందుకు కారణంగా భావిస్తున్నారు. రెండవ అత్యంత విలువైన బ్రాండ్ ఇన్ఫోసిస్ యొక్క 14.2 బిలియన్ డాలర్ల విలువతో పోలిస్తే, నంబర్ వన్ టాటా బ్రాండ్ విలువ 28.6 బిలియన్ డాలర్ల వద్ద 101.41 శాతం ఎక్కువ. అంటే రెట్టింపు కంటే ఎక్కువ. హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ విలీనం తర్వాత, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఇప్పుడు మూడవ అతిపెద్ద బ్రాండ్‌గా మారింది. దీని బ్రాండ్ విలువ 10.4 బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. ఐటి రంగలో బ్రాండ్ విలువ పరంగా టిసిఎస్ బ్రాండ్ 19.2 బిలియన్ డాలర్లతో అగ్రస్థానంలో ఉంది. గత యేడాది హెచ్‌సిఎల్ టెక్ బ్రాండ్ విలువ 16శాతం పెరిగి 7.6 బిలియన్ డాలర్లకు చేరుకుంది. విప్రో విలువ 8 శాతం తగ్గి 5.8 బిలియన్ డాలర్లకు చేరుకోగా, టెక్ మహీంద్రా అండ్ విలువ 10శాతం తగ్గి 3.1 బిలియన్ డాలర్లకు చేరుకుంది. బ్యాంకింగ్ బ్రాండ్లలో ఇండియన్ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంకు, యూనియన్ బ్యాంకులు రెండంకెల వృద్ధిని నమోదు చేశాయి. టెలికం రంగం బ్రాండ్ విలువలో 61శాతం వృద్ధి కనిపించింది. జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా వంటి దిగ్గజాలు రాణించడం ఇందుకు దోహదం చేసింది. ఆతర్వాత రంగాలవారీ వృద్ధివిషయంలో బ్యాంకింగ్, గనులు, ఇనుము, ఉక్కు రంగాలు నిలిచాయి.




## టారిఫ్‌లు పెంచిన ఎయిర్‌టెల్..

**ముంబై, జూన్ 28:** టెలికం కంపెనీలు వినియోగదారులకు షాక్ ఇస్తున్నాయి. ఇప్పటికే జియో టారిఫ్‌లను భారీగా పెంచగా, తాజాగా ఎయిర్‌టెల్ కూడా టారిఫ్లను పెంచింది. భారతీ ఎయిర్‌టెల్ శుక్రవారం మొబైల్ టారిఫ్‌లను జులై 3 నుంచి 11శాతం-21శాతం పెంచనుంది. రిలయన్స్ జియో మొబైల్ టారిఫ్‌లలో 12-27శాతం పెంచిన విషయం విదితమే. దీంతో దేశంలోని ప్రధాన టెలికం సంస్థలు టారిఫ్‌లు పెంచడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. అపరిమిత వాయిస్ ప్లాన్‌లలో ఎయిర్‌టెల్ టారిఫ్‌ను రూ.179 నుంచి రూ.199కి, రూ.455 నుంచి రూ.599కి, రూ.1,799 నుంచి రూ.1,999కి పెంచినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. ఎయిర్‌టెల్ తన మొబైల్ టారిఫ్‌లను కూడా సవరిస్తుంది. సవరించిన టారిఫ్‌లు జులై 3, 2024 నుంచి అమల్లోకి వస్తాయి. ఎంట్రీ లెవల్ ప్లాన్‌లపై చాలా తక్కువ ధర పెరుగుదల ఉండేలా మేము నిర్ధారించాము అని భారతీ ఎయిర్‌టెల్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. భారతీ ఎయిర్‌టెల్ భారతదేశంలోని టెల్కోలకు ఆర్థికంగా ఆరోగ్యకరమైన వ్యాపార నమూనాను ప్రారంభించడానికి మొబైల్ సగటు ఆదాయం ప్రతి వినియోగదారు రూ.300 కంటే ఎక్కువగా ఉండాలని పేర్కొంది. ప్రారంభ ట్రేడింగ్‌లో, భారతీఎయిర్‌టెల్ షేర్లు రూ.18.25 పెరిగి రూ.1,490.05వద్ద ట్రేడయ్యాయి. వొడాఫోన్ ఐడియా కూడా టారిఫ్‌లు పెంచే అవకాశం ఉంది. ఆ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, అక్షయ మూంద్రా కూడా మే 17న ఎర్నింగ్స్ కాల్ సందర్భంగా టారిఫ్ పెంపునకు పిలుపునిచ్చారు. వొడాఫోన్ ఐడియా యొక్క టర్న్ అరౌండ్ వ్యూహం టారిఫ్ పెంపుపై ఆధారపడి ఉంటుంద న్నారు. నెట్‌వర్క్ విస్తరణలో పెట్టుబడి లేకపోవడం వల్ల కంపెనీ నష్టాలను నివేదిస్తోందని పేర్కొన్న విషయం విదితమే.




## రిలయన్స్ టర్నోవర్ రూ.21 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, జూన్ 28:** ముఖేష్‌అంబానీ నేతృత్వంలోని ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ మరోసారి అరుదైన ఘనత సాధించింది. మార్కెట్ విలువపరంగా రూ.21 లక్షల కోట్లతో సరికొత్త మైలురాయిని చేరుకుంది. ఈ ఘనత సాధించిన తొలి భారతీయ కంపెనీగా రిలయన్స్ నిలిచింది. శుక్రవారం మార్కెట్ ప్రారంభంలోనే కంపెనీ షేరు సరికొత్త గరిష్టానికి చేరింది. ఒకానొక సమ యంలో కంపెనీ షేరు విలువ 1.69 శాతం పెరిగి రూ.3,129కి చేరుకోవడంతో మార్కెట్ విలువ పెరిగింది. దీంతో రిలయన్స్ ఈ ఘనత సొంతం చేసుకుంది. ఈ యేడాది ప్రారంభం నుంచి స్టాక్ విలువ ఇప్పటివరకు 20 శాతానికి పైగా పెరిగింది. తన టారిఫ్‌లను పెంచనున్నట్లు టెలికం సంస్థ రిలయన్స్ జియో ప్రకటించింది. ఒక్కో ప్లాన్ మీద కనిష్టంగా 12.5 శాతం నుంచి గరిష్టంగా 25శాతం వరకు పెంచింది. కొత్త రీఛార్జి ప్లాన్లనూ తీసుకొచ్చింది. కొత్త టారిఫ్ అమలు నాటి నుంచి రోజుకు 2జిబి కంటే ఎక్కువ డేటా ఇచ్చే ప్లాన్లలో మాత్రమే అపరిమిత 5జి డేటా సౌకర్యం ఉంటుందని వెల్లడించింది. ఈ కొత్త ధరలు జులై 3 నుంచి అమల్లోకి వస్తాయి. ఈ ప్రకటనతో షేర్లు పుంజుకున్నాయి. అదే సమయంలో బ్రోకరేజ్ సంస్థలు కూడా సానుకూల రేటింగ్‌లు ఇవ్వడం రిలయన్స్‌కు కలిసొచ్చింది.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

వాణిజ్యం

**ముంబై, జూన్ 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 210 పాయింట్లు నష్టపోయి 79,032 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 33పాయింట్లు నష్టపోయి 24,010 పాయింట్ల వద్ద స్థిరపడింది. బిఎస్ఇ 30 ఇండెక్స్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్, ఏసియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, టైటాన్ కంపెనీ, ఎస్‌పిఐఎన్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్‌టిపిసి, సన్‌ఫార్మా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐటిసి, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్, ఎల్‌అండ్‌టి, అల్ట్రాటెక్ సిమెంట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టిసిఎస్, బజాజ్ ఫిన్ సర్వ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మారుతి సుజుకి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నిఫ్టీలో ఓఎన్‌జిసి, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, టాటా మోటార్స్ అత్యధికంగా లాభపడగా, ఇండస్ ఇండ్ బ్యాంకున భారతీఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐఇసై బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెక్టోరల్‌లో హెల్త్‌కేర్, మెటల్, పిఎస్‌యు బ్యాంకు, ఆయిల్ అండ్ గ్యాస్, రియాల్టీ 0.5-1శాతం పెరగ్గా, బ్యాంకు ఇండెక్స్ ఒకశాతం, కేపిటల్ గూడ్స్ ఇండెక్స్ 0.4శాతం క్షీణించాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.5శాతం చొప్పున పెరిగాయి. సానుకూల దేశీయ మార్కెట్లు, ఎఫ్ఐఐ ఇన్‌ఫ్లోల కారణంగా భారత్ రూపాయి స్వల్పంగా 0.02శాతం లాభపడింది. జెపి మోర్గాన్ ఎమర్జింగ్ మార్కెట్స్ బాండ్ ఇండెక్స్‌లో భారతీయ బాండ్లను చేర్చడం వల్ల రూపాయి ముందు రోజు 83.3750కి పెరిగింది. అయితే సానుకూల యుఎస్ డాలర్, ముడి చమురు ధరల పెరుగుదల భారీ లాభాలను పరిమితం చేసింది.




## బ్రెజిల్‌లో 'బజాజ్ ఆటో' కొత్త యూనిట్

**బ్రసిలియా, జూన్ 28:** ప్రముఖ టూ వీలర్ తయారీ సంస్థ 'బజాజ్ ఆటో' బ్రెజిల్‌లో కొత్తప్లాంట్ ప్రారంభించింది. ఈ కొత్త సదుపాయంతో కంపెనీ సంవత్సరానికి 20వేల యూనిట్ల వాహనాలను ఉత్పత్తిచేస్తుంది. ఇప్పటికే వంద దేశాల్లో కంపెనీ తన వాహనాలను విక్రయిస్తోంది. ఈ కొత్త ప్లాంట్‌లో ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. కాబట్టి మరిన్ని దేశాలకు బజాజ్ వాహనాలు ఎగుమతి అయ్యే అవకాశం ఉంది. కంపెనీ ఈ కొత్త ప్లాంట్‌లో తన ఉత్పత్తి సామర్థ్యాన్ని 50వేల యూనిట్లకు విస్తరించనున్నట్లు తెలిసిందే. ఇందులో కేవలం వాహనాలు మాత్రమే కాకఉండా వాహనాలకు కావలసిన విడి భాగాలను కూడా ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. ప్రారంభంలో కంపెనీ బజాజ్ డామినర్ బైకులను మాత్రమే ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. బ్రెజిల్ దేశంలో ఉత్పత్తి చేసిన డామినార్ బైకులు లాటిన్ అమెరికన్ మార్కెట్‌లో విక్రయించనున్నారు. కంపెనీ సొంత ప్లాంట్ ఏర్పాటు చేయడంతో ఉత్పత్తి పెరుగుతుంది. తద్వారా కస్టమర్లకు త్వరితగతిన వాహనాలను డెలివరీ చేయవచ్చని బజాజ్ ఆటో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాకేష్ శర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ యేడాది మొదటి ఐదు నెలల్లో బ్రెజిల్‌లో మోటార్ సైకిల్ అమ్మకాలు 20శాతం కంటే ఎక్కువ పెరిగాయి. డేటా ప్రకారం 2024లో దక్షిణ అమెరికా మోటార్ సైకిల్ మార్కెట్ భారీగా పుంజుకుంది. భారతదేశంలో కూడా బజాజ్ ఆటో అమ్మకాలు ఆశాజనకంగానే ఉన్నట్లు సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ వెల్లడించింది.



## హెచ్‌సిఎల్ టెక్‌లో బ్లాక్ డీల్..

**ముంబై, జూన్ 28:** హెచ్‌సిఎల్ టెక్నాలజీస్‌కు చెందిన 1.24 కోట్ల ఈక్విటీ షేర్లు జూన్ 28, శుక్రవారం విక్రయించారు. మొత్తం రూ.1,788.3 కోట్ల విలువైన బ్లాక్ డీల్ జరిగింది. విక్రయదారులు లేదా కొనుగోలుదారుల వివరాలు వెంటనే తెలియరాలేదు. బ్లాక్ డీల్‌లో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్‌లో 0.45శాతం ఈక్విటీ వాటా ఒక్కో షేరుకు రూ.1,440.5గామారినట్లు తెలిసింది. ఇదిక్రితం ముగింపుతో పోలిస్తే దాదాపు ఒకశాతం తగ్గింపుతో ఉంది. యుఎస్‌లో బలహీనమైన క్లయింట్ వ్యయంతో ఐటి సంస్థలు కష్టపడుతున్నందున, హెచ్‌సిఎల్ టెక్ స్టాక్ ఈ సంవత్సరం ఇప్పటి వరకు దాదాపు 2 శాతం క్షీణించింది. ఇదే కాలంలో బెంచ్‌మార్క్ నిఫ్టీ50 పది శాతానికి పైగా లాభపడింది. అయితే గత నెలలో ఈ స్టాక్ నిఫ్టీ50ని అధిగమించింది. ఈ వారం మాక్వేరీ హెచ్‌సిఎల్ టెక్ స్టాక్‌పై తన రేటింగ్‌ను 'అవుట్ పెర్ఫార్మ్'కి అప్‌గ్రేడ్‌చేసింది. అయితే టార్గెట్‌ధరను రూ.1,800కి పెంచింది. ఇది చివరి ముగింపు ధర కంటే దాదాపు 24 శాతం పెరుగుదలను సూచిస్తుంది. హెచ్‌సిఎల్ టెక్, లాభాల మార్జిన్‌లు గత కొన్ని సంవత్సరాలుగా వేగవంతమైన నియామకాలు, వ్యాపార వృద్ధికి మద్దతుగా వర్క్‌ఫోర్స్ విస్తరణ కారణంగా ఒత్తిడిలో ఉన్నాయి. ఇది తాత్కాలికంగా ఖర్చులను పెంచింది. సంస్థ ఇటీవల తక్కువ వేతన స్కేల్స్‌లో ఫ్రెషర్లను ఆన్ బోర్డింగ్ చేయడం ద్వారా నియామక వ్యూహాన్ని మార్చిందని, వర్క్ ఫోర్స్ ఖర్చులను తక్కువగా ఉంచిందని మాక్వేరీ పేర్కొంది. 2025లో హెచ్‌సిఎల్‌టెక్నాలజీస్ మార్జిన్‌లుఇప్పటికీ మ్యూట్‌గా ఉండవచ్చని భావిస్తున్న ప్పటికీ, కంపెనీ కొత్త వర్క్‌ఫోర్స్, పెరిగిన వినియోగం 2026, 2027లో మార్జిన్ విస్తరణకు సహాయపడుతుందని పేర్కొంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.